



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



05 నిఘా నీడలో ఎర్రకోట

సంపుటి 28, సంచిక: 56 | శుక్రవారం | 15-08-2025 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | వెల రూ. 5.00

## అలాస్కావైపే ప్రపంచం చూపు

నేడే ట్రంప్ – పుతిన్ కీలక భేటీ

రష్యా – ఉక్రేన్ యుద్ధ విరమణపై చర్చ



**జీనో (అలాస్కా):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య అలాస్కాలోని సైనిక స్థావరంలో జరగనున్న కీలక భేటీపై ప్రపంచ దేశాల దృష్టి కేంద్రీకృతమైంది. రష్యా–ఉక్రేన్ యుద్ధం నుంచి సుంకాల పెంపు ద్వారా అమెరికా ప్రకటించిన వాణిజ్య యుద్ధం వరకూ అనేకానేక అంశాలపై ఒక స్పష్టత కోసం యావత్ ప్రపంచం ఎదురుచూస్తున్నది. సమకాలిక అంతర్జాతీయ రాజకీయాల్లో అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్న ఈ భేటీలో ఉక్రేన్‌పై యుద్ధాన్ని తక్షణం నిలిపివేయాల్సిందిగా పుతిన్‌ను ట్రంప్ కోరే అవకాశాలు ఉన్నాయి. అయితే, ఒకవేళ పుతిన్ సానుకూలంగా స్పందించకపోతే, తీవ్ర పరిణామాలు తప్పవని ట్రంప్ ఇప్పటికే హెచ్చరించడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. శాంతి చర్చలకు ముందు రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరైనవికావన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. మొత్తం మీద ట్రంప్ – పుతిన్ భేటీ ప్రధాన లక్ష్యం యుద్ధాన్ని విరమింప చేయడమే. ఇలావుంటే, అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం ఉక్రేన్ ఆధీనంలో ఉన్న కొంత వివాదాస్పద భూభాగాన్ని రష్యాకు తరువాయి 2లో

## బిహార్‌లో ఓటర్ల తొలగింపు
## ఆ 65 లక్షల పేర్లను ప్రచురించండి



- భారత ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ఆదేశం
- ఈనెల 22నాటికి నివేదికను సమర్పించాలని సూచన

**న్యూఢిల్లీ :** బిహార్ ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితాప్రత్యేక సమగ్ర సవరణలో తొలగించబడిన 65లక్షల పేర్ల వివరాలను చేర్చకపోవడానికి గల కారణాలను పారదర్శకతతో తెలియజేస్తూ ప్రచురించాలని సుప్రీం కోర్టు గురువారం భారత ఎన్నికల సంఘాన్ని (ఇసిఐ) ఆదేశించింది. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహించాలని జూన్ 24న ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్‌చేస్తూ దాఖలు చేసిన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ ముసాయిదా జాబితా నుంచి తొలగించబడిన 65లక్షల మంది ఓటర్ల జాబితాను ఆగస్టు 1న ప్రచురించాలని ఆదేశించింది. మరణించిన, వలసవెళ్లి ఇతర నియోజకవర్గాలకు వెళ్లిన వారి పేర్లతో కూడిన పంచాయతీ తరువాయి 2లో

## ప్రాణహాని దరఖాస్తు ఉపసంహరణ

రాహుల్‌గాంధీ సమ్మతి లేకుండానే దాఖలు చేసిన న్యాయవాది



**ముంబయి:** హిందుత్వ సిద్ధాంతకర్త వినాయక్ దామోదర్ సావర్కర్ అనుచరుల నుంచి ప్రాణహాని ఉందని కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ పేర్కొంటూ పుణే కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను గురువారం ఆయన తరపు న్యాయవాది ఉపసంహరించుకున్నారు. ఈ పిటిషన్ ఉపసంహరణకు కోర్టు అంగీకరించిందని న్యాయవాది మిలింద్ పవార్ తెలిపారు. రాహుల్ గాంధీ సమ్మతి లేకుండానే ప్రాణహాని ఉందనే పిటిషన్‌ను దాఖలు చేశానని, దాన్ని వెనక్కి తీసుకుంటానని న్యాయవాది తెలిపారు.

వీధి కుక్కల బెడదపై సుప్రీం కోర్టు ఆగ్రహం 05

## జమ్ముకశ్మీర్‌లో క్లౌడ్‌బరస్ట్



### మెరుపు వరదలకు 46 మంది మృతి



శిథిలాల కింద మరింత మంది : మృతుల సంఖ్య పెరిగే అవకాశం

ముమ్మరంగా సహాయక చర్యలు

**జమ్ము :** జమ్ముకశ్మీర్‌లోని చోసిటీలో గురువారం చోటుచేసుకున్న భారీ క్లౌడ్ బరస్ట్ పెను విషాదం నింపింది. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 46 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. శిథిలాల కింద మరింత మంది చిక్కుకొని ఉంటారని భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి 167 మందిని కాపాడగా.. వీరిలో 38 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల్లో ఇద్దరు సిఐఎస్ ఎఫ్ సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఘటనా స్థలంలో ఎడిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, పోలీసులు, ఆర్మీ, స్థానిక వాలంటీర్లు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. కిశ్త్‌వాడ్ జిల్లాలోని ప్రఖ్యాత మాచైల్ మాతా (చండీ) మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే. ఇక్కడే యాత్రికులు తమ వాహనాలు ఉంచి.. కాలి నడకన దర్శనానికి వెళ్తుంటారు. కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు చోటుచేసుకొన్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు మొదలయ్యాయి అని సహాయ కమిషనర్ తరువాయి 2లో



## మూసీ ఉగ్రరూపం

- పురానాపుల్, మూసారాంబాగ్ బ్రిడ్జిని ముంచెత్తిన వరద నీరు
- వాహనాల దారి మళ్లింపు
- బేగంబజార్‌లో కుప్పకూలిన ఓ పాత భవనం
- మరో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్




వరుసగా కురుస్తున్న వర్షాలతో హైదరాబాద్‌లో జనజీవనం అతలాకుతలం అవుతోంది. వర్షాల ధాటికి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. జిహెచ్ఎంసి, హైడ్రా, రెవెన్యూ విభాగాలు సహాయక చర్యలు చేపట్టాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ, సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. హిమాయత్ సాగర్ 10 గేట్లు ఎత్తడంతో మూసీ ఉగ్రరూపం దాల్చింది. ఈ మేరకు అధికారులు తరువాయి 2లో

## విశ్వసనీయత కోల్పోయిన ఇసి 03

- హైదరాబాద్ గంగా జమునా తెహ్‌జీబ్ పరిరక్షణలో కమ్యూనిస్టుల కృషి
- హైదరాబాద్ సిపిఐ జిల్లా మహాసభలో అజీజ్ పాషా, కూనంనేని




● భారత కమ్యూనిస్టు పార్టీ పిలుస్తోంది




## భవిష్యత్తును తీర్చిదిద్దేది ఓటు హక్కు

- ఉగ్రదాడులకు వ్యతిరేకంగా సమైక్యతను చాటిన దేశం
- స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ :** స్వాతంత్రం సముపార్జించుకున్న తర్వాత, అందరికీ ఓటు హక్కు గల ప్రజాస్వామ్యంగా మనం ఆవిర్భవించామని భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇతర ప్రజాస్వామ్యాల్లో చాలా మంది ప్రజల ఓటు హక్కుకు అడ్డుగా నిలిచిన లింగ, మత ఇతర వివక్షలు, పరిమితులు లేకుం డా భారత ప్రజలమైన మనం మన భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తిని ప్రతి ఒక్కరి చేతుల్లో ఉంచామని తెలిపారు. భారతదేశ 79వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం తరువాయి 12లో

బాలికపై హత్యాచారం

## నిందితుడికి ఉరి శిక్ష

- పోలీసు, న్యాయ వ్యవస్థపై బాధిత కుటుంబ సభ్యుల హర్షం
- తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు : జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్

ప్రజాపక్షం/నల్లగొండ

మైనర్ బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడుకి పోక్సో చట్టం కింద కోర్టు ఉరి శిక్ష విధించింది. కేసుకు సంబంధించిన వివరాలను ఎస్‌పి శరత్‌చంద్ర పవార్ మీడియాకు వెల్లడించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో 2013 ఏప్రిల్ 28న వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 11 ఏళ్ల మైనర్ బాలికపై మాన్యం చెల్కలోని హైదర్‌ఖాన్ గూడలో అత్యాచారం తరువాయి 12లో





# ప్రపంచం
WORLD NEWS

## స్టార్మర్‌ను కలిసిన జెలెన్‌స్కీ



**లండన్:** బ్రిటిష్ ప్రధాని కెర్ స్టార్మర్‌ను ఆయన నివాసంలో కలిసిన ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కలిసి కొద్దిసేపు చర్చలు జరిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం అలాస్కాలో సమావేశం కానున్న నేపథ్యంలో, ఉక్రేన్‌కు మద్దతు కూడగట్టుకునేందుకు జెలెన్‌స్కీ ప్రయత్నిస్తున్నారు. ఆ క్రమంలోనే స్టార్మర్‌ను కలిశారు. పుతిన్‌తో భేటీ సమయంలో తనను కూడా ఆహ్వానించాలని జెలెన్‌స్కీ చేసిన విజ్ఞప్తిని ట్రంప్ నిరాకరించారు. అదే విధంగా, ట్రంప్ తమ అభిప్రాయాలు తీసుకోకపోవడంపై యూరోపియన్ యూనియన్ నేతలు అసంతృప్తితో ఉన్నారు. ఈ పరిణామాలను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు జెలెన్‌స్కీ పలువురు నేతలను స్వయంగా లేదా వర్చువల్‌గా కలుస్తున్నారు. కాగా, స్టార్మర్‌తో ఆయన ఏఏ అంశాలపై మాట్లాడారనే దానిపై స్పష్టత లేదు.

## నీటిపై పెట్టుబడులు ప్రస్తుత అవసరం




**కేప్‌టౌన్:** ప్రపంచానికి స్వచ్ఛమైన నీటిని అందించడానికి 'నీటి పెట్టుబడులు' ప్రస్తుత అవసరమని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా అన్నారు. 'గ్లోబల్ వాటర్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫామ్'ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, 'ఆఫ్రికా వాటర్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రోగ్రామ్' మరింతగా విస్తరించి నేడు అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందని అన్నారు. ఈఏడాది నవంబర్ 22, 23 తేదీల్లో జరగనున్న జి20 శిఖరాగ్ర సమావేశానికి అధ్యక్షత వహించనున్న దక్షిణాఫ్రికాలో, నీటి పెట్టుబడులపై అంతర్జాతీయ సదస్సు జరగడం ఆనందకరమని రామఫోసా వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్య సమితి నేతృత్వంలో వచ్చే ఏడాది జరిగే కాప్ 30 సదస్సులోనూ నీటి లభ్యత ప్రధానాంశం కానుందని ఆయన గుర్తుచేశారు. మంచి నీటి లభ్యతను 'మానవ హక్కు'గా చూడాలని అన్నారు.

మహిళలు, పిల్లలను సమస్యల్లోకి నెట్టేలా నీటి లభ్యత ఉండకూడదని అన్నారు. అందుకే, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, నీటి పెట్టుబడులకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందని రామఫోసా అన్నారు.

## పాకిస్తాన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కాల్పులు

### ముగ్గురు మృతి
### 60 మందికిపైగా గాయాలు



**కరాచీ:** పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుల సందర్భంగా చోటు చేసుకున్న వేర్వేరు కాల్పుల ఘటనల్లో ఓ చిన్నారి, మరో వృద్ధుడు సహా మొత్తం ముగ్గురు మృతి చెందగా, కనీసం 60మంది గాయపడ్డారు. వేడులను అత్యుత్సాహంతో జరుపుకునే క్రమంలోనే కాల్పులు జరిగాయా లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఈ ఘాతుకానికి ఒడిగట్టారా అన్నది ఇంకా తెలియరాలేదు. పాకిస్తాన్ మీడియా కథనాలను అనుసరించి లియాఖతాబాద్, కోరంగి, లియారి, మహమూదాబాద్, అక్తర్ కాలనీ, జాక్సన్, బాల్దియా, ఓరంగి టౌన్, పపోష నగర్, షరీఫాబాద్, నార్త్ నజీమాబాద్, సుర్జాని టౌన్, జమాన్ టౌన్ తదితర ప్రాంతాల్లో కాల్పుల ఘటనలు చోటు చేసుకున్నాయి. అజీజాబాద్‌లో జరిగిన కాల్పుల్లో ఓ యువతి మృతి చెందింది. కోరంగిలో స్టీఫెన్ అనే వృద్ధుడు ప్రాణాలు కోల్పోయాడు. ప్రాథమిక అంచనాల ప్రకారం 64 మందికి గాయాలయ్యాయి. బాధితుల సంఖ్య మరింత పెరిగే సూచనలున్నాయి. ఈ ఘటనలను పాకిస్తాన్‌లోని వివిధ పార్టీల నేతలు, అధికారులు తీవ్రంగా ఖండించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడానికి ఇలాంటి అవాంఛనీయ చర్యలకు పాల్పడడం దుర్మార్గమని విమర్శించారు. ఇలా వుంటే, ఇప్పటి వరకూ 20మంది అనుమానితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నట్టు సమాచారం. వారినుంచి అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నారని తెలుస్తోంది. అయితే, అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

## భారత్‌పై ట్రంప్–పుతిన్ చర్చల ప్రభావం!



**జీనో (అలాస్కా):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శుక్రవారం అలాస్కాలో జరగనున్న సమావేశం పలు కోణాల్లో భారత్‌కు పలు రకాలుగా కీలకంగా మారాయి. ఆర్థిక పరమైన ఆంక్షలు విధిస్తూ, వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించిన ట్రంప్, భారత్ పట్ల కూడా అదే దూకుడును ప్రదర్శిస్తున్నారు. రష్యా నుంచి ముడి చమురును కొనుగోలు చేయవద్దంటూ హుకూం జారీ చేశారు. భారత్ పట్టించుకోకపోవడంతో, టారిఫ్‌ను పెంచడంతోపాటు, కేవలం రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నదనే కారణంగా పెనాల్టీ కూడా విధించారు. మొత్తం మీద భారత్ నుంచి దిగుమతయ్యే పలు వస్తువులపై పన్నులు ఇప్పుడు 50 శాతానికి చేరాయి. ఇప్పుడు ట్రంప్– పుతిన్ భేటీలో తీసుకునే నిర్ణయాలు భారత్‌పైన కూడా ప్రభావం చూపడం ఖాయం. ప్రత్యేకించి వాణిజ్యపరమైన అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనుకుంటున్న భారత్‌కు, అమెరికా విధిస్తున్న అదనపు టారిఫ్‌లు ప్రతిబంధకాలు అవుతాయి. దశాబ్దాలుగా రష్యాతో ఉన్న మైత్రీ సంబంధాలను వదులుకోవడం అనుకున్నంత సులభం కాదు. కాగా, రాజకీయంగా ట్రంప్, పుతిన్ చర్చలు భారత్‌పై ఎటువంటి తక్షణ ప్రభావం చూకపోవచ్చుగానీ, అంతర్జాతీయ సంబంధాల కోణంలో చూస్తే కొన్ని స్పష్టమైన పరోక్ష ప్రభావాలు మాత్రం కనిపిస్తాయి. ట్రంప్, పుతిన్ మధ్య ఏకాభిప్రాయం ఏర్పడితే, భారత్‌కు అమెరికాతో ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్య సమీకరణ లో సర్దుబాట్లు తప్పవు. ఆయుధాల విషయంలో భారత్ ఇప్పటికీ రష్యాపైనే ఎక్కువ గా ఆధారపడి ఉంది. పుతిన్‌తో ట్రంప్ ఒప్పందాలు చేసుకుని రష్యాపై అమెరికా ఆంక్షలను తగ్గించే అవకాశాలు ఉంటాయి. అప్పుడు భారత రక్షణ రంగానికి రష్యా సరఫరాలు సాఫీగా కొనసాగుతాయి. కానీ అది జరగకపోతే, అమెరికా, రష్యా మధ్యలో ఎటువైపు మొగ్గాలన్నది భారత్‌కు కష్టం కావచ్చు. దశాబ్దాలుగా భారత్ 'అలీన విధానం' అనుసరిస్తున్నప్పటికీ, మారుతున్న పరిస్థితుల్లో ఏదో ఆచితూచి అడుగువేయక తప్పదు. కాగా, రష్యా చమురు, గ్యాస్‌పై అమెరికా ఆంక్షలు సడలిస్తే, గ్లోబల్ ఎనర్జీ మార్కెట్ ధరలు పడిపోవచ్చు. ఇది భారత్‌కి దిగుమతి ఖర్చులను తగ్గిస్తుంది. కానీ ఒప్పందం విఫలమైతే, గ్లోబల్ ధరల అస్థిరత కొనసాగుతుంది. ఏదిఏమైనా, ఈ సమావేశం ఫలితాలు పేపర్‌పై గొప్పగా కనిపించినా, అమల్లో ఎంత వరకూ నిలుస్తాయనేది పూర్తిగా ట్రంప్, పుతిన్ వ్యక్తిగత లాభనష్ట లెక్కల మీద ఆధారపడి ఉంటుంది.

## హంటర్‌పై మెలానియా పరువునష్టం దావా!



**వాషింగ్టన్:** అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్‌పై 'ఫస్ట్ లేడీ' మెలానియా ట్రంప్ పరువునష్టం దావా వేసే అవకాశాలు కనిపిస్తున్నయి. అమెరికా మీడియా కథనాల ప్రకారం, సెక్స్ ట్రాఫికింగ్‌లో కీలక వ్యక్తి జెఫ్రీ ఎప్‌స్టెన్‌తో మెలానియాకు సంబంధాలు ఉన్నాయని హంటర్ ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు.

డొనాల్డ్ ట్రంప్‌కు మెలానియాను ఎప్‌స్టెన్ పరిచయం చేశాడని పేర్కొన్నాడు. కాగా, ఈ వ్యాఖ్యలపై మెలానియా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నది. హంటర్‌పై ఆమె ఒక బిలియన్ డాలర్ల పరువు నష్టం దావా వేయనున్నట్టు సమాచారం. ఇప్పటికే ఈమేరకు నోటుసులు కూడా జారీ అయ్యా యని అంటున్నారు. తన వ్యక్తిగత గౌరవం, కుటుంబ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా హంటర్ ఆరోపణలు ఉన్నాయని మెలానియా ఆగ్రహంతో ఉన్నారు.

'చానెల్ 5 విత్ ఆండ్రూ కాలఘన్' అనే యూ ట్యూబ్ షోలో హంటర్ చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుపడుతున్నారు. ఇలాంటి అవమానకరమైన, రెచ్చగొట్టే వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని హంటర్‌ను ఆమె తరపు న్యాయవాది అలెజాండ్రో బ్రిటో డిమాండ్ చేశారు. ఎప్‌స్టెన్ పరిచయం చేయడం వల్లే ట్రంప్‌తో మెలానియాకు సాన్నిహిత్యం పెరిగిందనేది హంటర్ వ్యాఖ్య.

మొత్తం మీద ఈ వివాదం ఇప్పుడు అమెరికాలో హాట్ టాపిక్‌గా మారింది.

## స్వాతంత్ర్య చరిత్రను వక్రీకరిస్తున్న పాలకులు

### వక్తల ఆందోళన



**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రను పాలకులు వక్రీకరిస్తున్నారని పలువురు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. 1857 నుంచి 1947 సంవత్సరం వరకు స్వాతంత్ర్య పోరాటంలో హిందూ, ముస్లింలతోపాటు అన్ని మతాలు ముందు వరుసలో నిలిచాయని, హైదరాబాద్ ప్రాంతానికి చెందిన వారి (తెలంగాణ రాష్ట్రం) పాత్ర ఎంతో ముఖ్యమని, కానీ దేశంలోని ప్రస్తుత పాలకులు చరిత్రను వక్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. వాస్తవాల పునాదులపైన చరిత్రను తిరగరాయాల్సిన అవసరం ఉన్నదని, స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తెరకెక్కించాలని వారు అభిప్రాయపడ్డారు. 'అన్‌వెస్ట్, అన్‌సంగ్' హోరోస్ ఆఫ్ తెలంగాణ' భారతదేశంలో స్వతంత్ర సమరయోధులు అనే అంశంపై తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హిస్టరికల్ రీసర్చ్ (టిజిహెచ్ఆర్) ఆధ్వర్యంలో బషీర్‌బాగ్, దేశోద్ధారక భవన్‌లోని సురవరం ప్రతాప్‌రెడ్డి ఆడిటోరియంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి, ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపి అసదుద్దీన్ ఒవైసి, టిజిహెచ్ఆర్ ప్రతినిధి వివేక్ సభాధ్యక్షత వహించగా, టిజిహెచ్ఆర్ అధ్యక్షుడు, సెంటర్ ఫర్ స్టడీస్ చైర్మన్ ఎల్.పాండురంగారెడ్డి, ఆల్‌ఇండియా తమీర్ ఈమిల్లత్ అధ్యక్షుడు జియా ఉద్దీన్ నయర్, రహేమాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన తెలంగాణ ప్రాంతం, ముఖ్యంగా హైదరాబాద్‌కు చెందిన యోధులకు గుర్తింపు లేకుండా పోయిందని, అసలు తెలంగాణ చరిత్రను సమైక్య పాలనలో వక్రీకరించారన్నారు. తెలంగాణ వాస్తవ చరిత్రను భావి తరాలకు అందించేందుకు తెలంగాణ చరిత్రలో సమూల మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. 90ఏళ్ల దేశ స్వాతంత్ర పోరాటంలో కేవలం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే పాల్గొన్నట్లు, తెలంగాణ ప్రాంత యోధులు లేనేలేనట్లు చరిత్ర ఉన్నదని, ఇది సరైంది కాదన్నారు. స్వాతంత్ర పోరాటంలో హైదరాబాద్‌లోని ఆంగ్లేయుల రెసిడెన్సీపై దాడి చేసిన హైదరాబాద్ యోధులు మౌల్వి ఆలా ఉద్దీన్, తుర్రే బాజ్ ఖాన్, చిదా ఖాన్ పేర్లు చరిత్రలో కానరావన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింల పాత్ర లేదని చెప్పడానికి బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ప్రయత్నిస్తోందన్నారు.

**ముస్లింలదీ పోరాట చరిత.. బాబర్, నిజాం చరిత్రతో తమకు సంబంధం లేదు**

అసదుద్దీన్ ఒవైసి మాట్లాడుతూ బాబర్, నిజాంల చరిత్రతో తమకు సంబంధం లేదని, వారి పాలనకు వ్యతిరేకంగా, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ముస్లింలు పోరాటం చేశారని, స్వాతంత్ర్య ఉద్యమంలో ముందు భాగాన నిలిచారని అన్నారు. దేశం కోసం అనేక మంది హిందూ, ముస్లింలతో పాటు అన్ని మతాలకు చెందిన త్యాగాల పునాదులపైనే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. దేశంలోని ప్రస్తుత పాలకులు అబద్దాలతో పాలన కొనసాగిస్తున్నారని, మతాలను విశ్వాస, నమ్మక ద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. 1857 సంవత్సరం తిరుగుబాటులో పాల్గొన్న ముల్విఅలావుద్దీన్ జైలు జీవితాన్ని గడిపారని, ఆయన చిత్రపటాన్ని ప్రధాని మోదీ తన కార్యాలయంలో పెట్టుకుంటే దేశానికి మంచి సంకేతం పోతుందని సూచించారు.

యూసుఫ్ మొహర్‌అలీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని తెరపైకి తీసుకొచ్చారని, నేతాజి సుభాష్ చంద్రబోస్ తుది శ్వాస ఉన్నంత వరకు హైదరాబాద్‌కు చెందిన అబిద్ హసన్ సహ్రని పని చేశారని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత ప్రభుత్వం ఆయన సేవలను కూడా వినియోగించుకున్నదని వివరించారు. ముస్లింలు తమ జీవితాలను, సంపదను, భవిష్యత్తును త్యాగం చేసి పోరాడితే, ప్రస్తుత పాలకులు బాబర్ చరిత్రకు ముడి పెడుతున్నారని, దేశంలో ఎవరి చరిత్రలు వారివని, ముస్లింలకు పోరాట చరిత్ర కూడా ఉందన్నారు.

## క్లౌడ్‌బరస్ట్
(మొదటి పేజీ తరువాయి)

పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ చోసిటీలో క్లౌడ్ బరస్ట్‌లో భారీగా ప్రాణనష్టం చోటు చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేయడం.. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు చేస్తున్నారు. నా ఆఫీస్‌కు నిరంతరం అప్‌డేట్లు అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం అని పేర్కొన్నారు.

**ఆ వార్తలు భయంకరమైనవి!**

క్లౌడ్ బరస్ట్ తర్వాత పరిస్థితి గురించి జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వివరించారు. 'జమ్ముకశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్ గురించి అమిత్‌షాతో మాట్లాడాను. క్లౌడ బరస్ట్ దెబ్బతిన్న ప్రాంతం నుంచి వస్తున్న వార్తలు భయంకరమైనవి. ధ్రువీకరించిన సమాచారం నెమ్మదిగా వస్తుంది. రక్షణ కార్యకలాపాలను నిర్వహించడానికి అధికారులు అన్ని వనరులను సమీకరిస్తున్నారు' అని సీఎం తెలిపారు. ప్రభుత్వం వీలైనంత త్వరగా సమాచారాన్ని పంచుకుంటుందని చెప్పారు.

**మాచైల్ యాత్ర నిలిపివేత**

రెండు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసిటీకి తరలి వెళ్లాయి. అదనపు ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నారు. మాచైల్ మాతా మందిరం సముద్ర మట్టానికి సుమారు 2,800 మీటర్ల ఎత్తులో ఉంది. జులై 25న ఈ యాత్ర మొదలైంది. జమ్ము డివిజన్ నుంచి వేల సంఖ్యలో యాత్రికులు ఇక్కడకు వచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. ఈ పెను విషాదం నేపథ్యంలో మాచైల్ యాత్రను నిలిపివేశారు.

**హిమాచల్ ప్రదేశ్‌లో కూడా..**

హిమాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారం క్లౌడ్ బరస్ట్‌లు చోటు చేసుకొన్నాయి. శిమ్లా, లాహోల్ స్పితి ప్రాంతాల్లో చాలా నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దాదాపు జాతీయ రహదారులతో సహా 300 మార్గాలను మూసివేశారు. శిమ్లాలోని విద్యుత్తు సరఫరా కార్యాలయం కూడా దెబ్బతింది. ఇక కుల్లు జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటు చేసుకొందని కలెక్టర్ వెల్లడించారు.

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు..**

కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో ఆకస్మిక వరదలతో జమ్ముకశ్మీర్ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రజలు, యాత్రికులకు సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్, హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసింది. ఐదుగురు అధికారులను కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంచింది. ఈ నంబర్లకు 9858223125, 6006701934, 9797504078, 8492886895, 8493 801 381, 7006463710 కాల్ చేయొచ్చని సూచించారు. అలాగే, కిశ్త్‌వాడ్ జిల్లా కంట్రోల్ నంబర్లు 01995259555, 9484217492, పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 9906154100కు కాల్ చేయొచ్చని సూచించింది.

## మూసీ ఉగ్రరూపం
(మొదటి పేజీ తరువాయి)

మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. దీంతో కుల్సుంపురా ప్రాంతంలోని మూసీ నది రోడ్డును వరదనీరు ముంచెత్తింది. వెంటనే అధికారులు రోడ్డును మూసివేసి వాహనాలను దారి మళ్లించారు. జియాగూడ, పురానా పూల్ రోడ్డు మార్గం పూర్తిగా నీట మునిగింది. జియగూడ బైపాస్ రోడ్డుపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పురానాపూల్ నుంచి లంగర్ హౌజ్ వైపునకు రాకపోకలు నిలిపివేశారు. పురానాపూల్ వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆసిఫ్‌నగర్ మండల రెవెన్యూ అధికారి ఎస్ జ్యోతి పురానాపూల్ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. చాదర్ ఘాట్, శంకర్ నగర్ బస్తీలలో మూసీ వరదనీరు ఇళ్లలోకి చేరింది. వరద ఉధృతితో పాటు పురుగులు, పాములు సైతం రోడ్లపైకి కొట్టుకువస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మూసీ ప్రవాహం పురానాపూల్ వద్ద ఉన్న శివాలయాన్ని ముంచెత్తింది. పురాణపూల్ శ్మశాన వాటికలోకి నీరు వచ్చి చేరింది. ఫలితంగా అక్కడ జరగాల్సిన అంత్యక్రియలకు విఘాతం కలిగింది. శవాలను కాల్చేందుకు ఉపయోగించే కట్టెలు నీటిలో కొట్టుకుపోయి తేలియాడుతున్నాయి. వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉండటంతో మూసీ పరిసర ప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులు భావిస్తున్నారు. అంబర్‌పేట్‌లోని మూసారంబాగ్ బ్రిడ్జికి ఆనుకొని గత మూడు రోజులుగా మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు, అంబర్‌పేట్ తహసీల్దార్ సిబ్బంది ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. వరద ప్రభావం తగ్గడంతో బుధవారం రాత్రి మలక్‌పేట్ నుంచి అంబర్‌పేట్ మూసారంబాగ్ బ్రిడ్జి మీద నుంచి వాహనాల రాకపోకలకు అనుమతించారు. అయితే తాజాగా వరద ప్రభావం పెరగడంతో మళ్లీ రాకపోకలు నిలిపివేశారు. మూసారంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద తగ్గించడానికి మూసీలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, బురద మట్టిని పొక్లెన్‌తో హైడ్రా ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. గత రెండు రోజుల నుంచి ఈ ప్రక్రియ కొనసాగుతోంది. అంబర్‌పేట్ తదితర ప్రాంతాల నుంచి మూసారంబాగ్ బ్రిడ్జిపై నుంచి వాహనాల రాకపోకలు గత కొంతకాలంగా పోలీసులు నిలిపివేశారు. మలక్‌పేట్ నుంచి బ్రిడ్జిపై మీదుగా అంబర్‌పేట్ వైపు వాహనాల రాకపోకలకు అనుమతి ఉన్నప్పటికీ వరద ప్రవాహం పెరగడంతో వాహనాల దారి మళ్లించారు. దీంతో గోల్నాక కొత్త బ్రిడ్జిపై ట్రాఫిక్ మరింత పెరిగింది. రిజర్వాయర్ మొత్తం సామర్థ్యం 3.9 టిఎంసిలు కాగా ప్రస్తుతం 2.919 టిఎంసిలు. పూర్తి స్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా, ప్రస్తుతం 1785.50 అడుగులు ఉంది. జలాశయాల గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసినందున ఎం.డి అశోక్ రెడ్డి సంబంధిత జలమండలి అధికారులతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిపాలనా యంత్రాంగాలు, హైడ్రా, జిహెచ్ఎంసి, పోలీసు అధికారులతో సమన్వయంతో వ్యవహరించాలని జల మండలి అధికారులను ఆదేశించారు.

**తప్పిన పెను ప్రమాదం -బేగంబజార్‌లో కుప్పకూలిన పాత భవనం**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వరుణుడి ప్రతాపానికి హైదరాబాద్ బేగంబజార్‌లో ఓ పాత కుప్పకూలింది. బేగంబజార్ ఫీల్ఖానా మార్కెట్‌లోని సంతోషి మాత దేవాలయం సమీపంలో ఉన్న 100 సంవత్సరాల పురాతన భవనం గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇవాళ ఒక్కసారిగా కూలిపోయింది. ఈ పురాతన భవనంలో గత 20 సంవత్సరాలుగా ఎవరూ నివాసం ఉండడం లేదు. ప్రస్తుతం ఖాళీగానే ఉంది. అయితే ప్రమాదం జరిగినప్పుడు పరిసర ప్రాంతాల్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న జిహెచ్ఎంసి అధికారులు భవన శిథిలాలను తొలగించారు. భవనం శిథిలావస్థకు చేరుకుందని కూల్చేయాలని గతంలో జిహెచ్ఎంసి అధికారులు నోటీసులు ఇచ్చిన భవన యజమాని పట్టించుకోలేదు. గోషామాల్ నియోజవర్గంలో పురాతన భవనాల్లో వ్యాపారాలు చేస్తున్న వారిని వెంటనే దుకాణాలను ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా అధికారులు విజ్ఞప్తి చేశారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో కూలిపోయే స్థితిలో ఉన్న భవనాలను కూల్చేయాలని స్థానికులు కోరుతున్నారు.




**మరో ఐదు రోజులు భారీ వర్షాలు**

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. మూడు రోజులు పలుజిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, కరీంనగర్, మహబూబాబాద్, మంచి ర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లిలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. మిగిలిన జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

## ఆ 65 లక్షల పేర్లను ప్రచురించండి
(మొదటి పేజీ తరువాయి)

లెవల్ కార్యాలయం, జిల్లా లెవల్ రిటర్న్ అధికారుల కార్యాలయంలో కారణాలతో పాటు ప్రదర్శించాలని ఆదేశించారు. జాబితా ఎక్కడ అందుబాటులో ఉంటుందనే వివరాలను ప్రజలకు తెలియజేయడానికి టెలివిజన్ కార్యాలయాలు, ఆంగ్ల దిన పత్రికలు సహా వివిధ భాషలకు చెందిన వార్తా పత్రికలు, రేడియో ద్వారా తెలియజేయాలని ధర్మాసనం నొక్కిచెప్పింది. తమ పేర్ల తొలగింపు వల్ల బాధపడేవారు తమ ఆధార్‌కార్డుతో పాటు ఎన్నికల అధికారులను సంప్రదించడానికి సుప్రీం కోర్టు అనుమతించింది. ఈ విచారణను ఆగస్టు 22నాటికి వాయిదా వేసిన ధర్మాసనం తమ ఆదేశాలకు అనుగుణంగా ఈనెల 22నాటికి సంబంధిత నివేదికను ధర్మాసనం ముందు ఉంచాలని సూచించింది. గతంలో నమోదైన ఓటర్లను డ్రాఫ్ట్ జాబితాలో చేర్చకపోవడానికి ఎన్నికల సంఘం పేర్కొన కారణాలలో మరణం (22.34లక్షలు), శాశ్వతంగా బదిలీ చేయబడిన / గైర్హాజరు (36.28లక్షలు), ఇప్పటికే నమోదుచేయబడిన (ఒకటి కంటే ఎక్కువ చోట్ల) (7.01లక్షలు) ఉన్నాయి. ఎన్నికల సంఘం తరపు హాజరైన సీనియర్ అడ్వకేట్ రాకేశ్ ద్వివేదీ మాట్లాడుతూ కొన్ని నిర్ణయాలు తీసుకునేంత అధికారాల నిల్వ తమ వద్ద ఉందన్నారు. కానీ, రాజకీయంగా శత్రుత్వంతో కూడిన వాతావరణంలో భారత ఎన్నికల సంఘం పనిచేయడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దాని నిర్ణయాలలో ఎక్కువ భాగం పోటీపడ్డాయని రాకేష్ ద్వివేదీ వెల్లడించారు. ఓడిపోయినప్పుడు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం)లను 'చెడు' అని, గెలిచినప్పుడు ఈవిఎం మిషన్‌లను 'మంచి'అని పిలిచే రాజకీయ నాయకుల పోరాటంలో ఎన్నికల సంఘం ప్రస్తుతం చిక్కుకుపోయిందని రాకేష్ ద్వివేదీ విచారం వ్యక్తంచేశారు. అంతకు ముందు విచారణ సందర్భంగా, 2003లో బిహార్‌లో జరిగిన ప్రత్యేక ఇంటెన్సివ్ ఓటర్ జాబితా సవరణ సమయంలో పరిగణింపబడిన పత్రాలను సుప్రీంకోర్టు తెలుసుకోవాలని కోరింది.

## అలాస్కావైపే ప్రపంచం చూపు
(మొదటి పేజీ తరువాయి)

అప్పగించేందుకు ట్రంప్ సానుకూలంగా స్పందిం చే అవకాశాలు ఉన్నాయి. అయితే, ఈ ఆలోచనను ఉక్రేన్ వ్యతిరేకిస్తున్నది. ఒక్క అడుగు భూమినైనా విడిచిపెట్టే అధికారం తనకు లేదని ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేసిన ప్రకటనను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. అంతేగాక, ట్రంప్ – పుతిన్ భేటీకి తనను కూడా ఆహ్వానించాలని, తమ ప్రమేయం లేకుండా ఉక్రేన్‌పై నిర్ణయాలు ఎలా తీసుకుంటారని జెలెన్‌స్కీ ప్రశ్నిస్తున్నారు. యూరోపియన్ యూనియన్‌కు చెందిన పలువురు నేతలు కూడా తమ అభిప్రాయాలను వెల్లడించే అవకాశం లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అమెరికా, రష్యా దేశాలు స్పష్టమైన వ్యూహాలతోనే ఉన్నాయని అంతర్జాతీయ రాజకీయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ సమ్మిట్ ద్వారా తన దేశాన్ని అంతర్జాతీయ రంగంలో మళ్ళీ ప్రముఖంగా నిలిపేందుకు, అమెరికాతో ఆసక్తికర ఒప్పందాలు సాధించేందుకు పుతిన్ ప్రయత్నిస్తున్నారు. అలాస్కాలో సమావేశం జరగడమే పుతిన్ సాధించిన తొలి విజయంగా పేర్కోవచ్చు. మరోవైపు, ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల నుంచి వ్యక్తమవుతున్న వ్యతిరేకత నుంచి బయటపడేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తున్నది. రష్యా–ఉక్రేన్ యుద్ధాన్ని ఆపించిన ఘనతను సొంతం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతున్నది. ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలన్న డిమాండ్‌ను సాకారం చేసుకోవడానికి వైట్‌హౌస్ వ్యూహరచన చేస్తున్నది. ఈ ట్రంప్– పుతిన్ భేటీ యూరోపియన్ నాయకులకూ, ఉక్రెయిన్ ప్రభుత్వానికీ ఉత్కంఠ కలిగిస్తున్నప్పటికీ, రష్యా–ఉక్రేన్ యుద్ధ పరిణామాల్లో వివిధ మార్పులకు దారితీసే అవకాశాలు లేకపోలేదు. భూ మార్పిడి, భద్రతా హామీలు, వాణిజ్య అంశాలు ఈ చర్చల్లో కీలకంగా ఉన్నాయి. భవిష్యత్తులో ఉక్రేన్‌కు అమెరికా మద్దతు కొనసాగుతుందా? ట్రంప్–పుతిన్ ఒప్పందాలు పరిస్థితులను మళ్లించగలవా? అనే ప్రశ్నపై ప్రపంచం దృష్టి నిలిపింది. ప్రస్తుతానికి ఇరువురు నేతల అభిప్రాయాలు స్పష్టంగానూ, స్థిరంగానూ కనిపిస్తున్నప్పటికీ, రోజురోజుకూ మారుతున్న పరిణామాలు వారిపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ప్రశ్న. ఈ భేటీ సానుకూల వాతావరణంలో జరిగి, కీలక నిర్ణయాలు వెలువడితే, అది ప్రపంచ శాంతికి తొలి అడుగు అవుతుంది.

## 20న రాష్ట్ర మహిళా పోలీసుల సదస్సు : డిజిపి డాక్టర్ జితేందర్




**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర పోలీసు అకాడమీలో ఈ నెల 20 నుంచి 22 వరకు మొట్టమొదటి సారిగా మహిళా పోలీసుల సదస్సు నిర్వహిస్తున్నట్లు డిజిపి డాక్టర్ జితేందర్ వెల్లడించారు. తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్‌తో కలిసి తెలిపారు. రాష్ట్ర పోలీసు మహిళా సదస్సుకు 400500 మంది హాజరవుతారని తెలిపారు. మహిళా పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేయడానికి, వారి సమస్యలను బహిరంగంగా వ్యక్తీకరించడానికి ఈ సమావేశం ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఎక్సైజ్, జైళ్లు, అటవీశాఖ, రవాణా శాఖల వంటి ఇతర యూనిఫాం సేవల అధికారులు, ఇతర రాష్ట్రాలు, కేంద్ర పోలీసు దళాలు అనుబంధ సంస్థల నుండి సీనియర్ అధికారులు, విషయ నిపుణులతో పాటు ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి సహకార అభ్యాసాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమానికి హాజరవుతారని జితేందర్ తెలిపారు. తెలంగాణ పోలీసులలో మహిళల ఏకీకరణ, సాధికారత, శ్రేయస్సును పెంపొందించడానికి వ్యూహాత్మక చట్రంగా ఉపయోగపడే సమగ్ర లింగ విధాన పత్రాన్ని రూపొందించడాన్ని సులభతరం చేయడం ఈ సమావేశం యొక్క ప్రాథమిక లక్ష్యం. 20న ప్రారంభ సదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి దనసరి అనసూచ సీతక్క హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిజిసిఎస్‌బి డైరెక్టర్ శిఖా గోయెల్, అదనపు డిజిపిలు మహేష్ ఎం.భగవత్, చారు సిన్హా, డిఐజిలు అనిల్ కుమార్, ఐజిపి తఫ్సీర్ ఇక్బాల్‌లు పాల్గొన్నారు.

ఫారం - 7

(చట్టం-30/2013 లోని సెక్షన్ 19(1) లోని సబ్ రూల్ (1) రూల్ 25 ప్రకారం)

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ

కలెక్టర్/సంయుక్త కలెక్టర్/ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ)/ ప్రత్యేక ఉప కలెక్టర్(భూసేకరణ)

రూఢీ ప్రకటన

గెజిట్ నెం.51 / 2025/ . తేది: 12.08.2025

జిల్లా కలెక్టర్ యదాద్రి భువనగిరి ఫైల్ నెం.G/2498/2025. తేది: 08.08.2025

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (L.A) యదాద్రి భువనగిరి ఫైల్ నెం. A/33/2025, తేది: 05.08.2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరిచిన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పహిల్వాన్‌పూర్ గ్రామములో విస్తీర్ణం **ఎ.14-02 1/2 గుంటల** భూమి ప్రజా ప్రయోజనార్ధం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమై యున్నదని నిర్ణయించినారు.
కావున యాదాద్రి భువనగిరి జిల్లాలో వలిగొండ మండలం పహిల్వాన్ పూర్ గ్రామములో విస్తీర్ణం **ఎ.14-02 1/2 గుంటల** భూమి ప్రజా ప్రయోజనార్ధం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైనందున ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం (డిక్లరేషన్) జారీచేయనైనది.

**జిల్లా: యదాద్రి భువనగిరి మండలం: వలిగొండ గ్రామం: పహిల్వాన్‌పూర్**

| సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | చెట్లు / కట్టడములు |
|---|---|---|---|---|
| 303 ఖుష్కీ / పట్టా 1.15 | ఎలిమినేటి మల్లారెడ్డి తండ్రి ఎల్లా రెడ్డి | ఎలిమినేటి మల్లారెడ్డి తండ్రి ఎల్లా రెడ్డి | 0.20 | బోరు బావి |
| | పాశం రాంరెడ్డి తండ్రి యాది రెడ్డి | పాశం రాంరెడ్డి తండ్రి యాది రెడ్డి | 0.35 | బోరు బావి |
| 304 ఖుష్కీ / పట్టా 0.39 | పాతం వరమ్మ భర్త భూపాల్ రెడ్డి | పాశం వరమ్మ భర్త భూపాల్ రెడ్డి | 0.0250 | -- |
| | | బాట | 0.0150 | -- |
| | పాశం అలివేల భర్త మైసి రెడ్డి | పాశం అలివేల భర్త మైసి రెడ్డి | 0.08 | -- |
| | పాశం నరసింహా రెడ్డి తండ్రి అబ్బిరెడ్డి | పాశం నరసింహా రెడ్డి తండ్రి అబ్బిరెడ్డి | 0.27 | బోరు బావి |
| | పాశం వెంకటమ్మ భర్త లచ్చి రెడ్డి | పాశం వెంకటమ్మ భర్త లచ్చి రెడ్డి | | -- |
| 300 ఖుష్కీ / పట్టా 0.12 | జక్క క్రిష్టా రెడ్డి తండ్రి రాఘవ రెడ్డి | జక్క క్రిష్టా రెడ్డి తండ్రి రాఘవ రెడ్డి | 0.12 | బోరుబావి-2 పైప్‌లైన్ |
| | జక్క పాండు రంగా రెడ్డి తండ్రి క్రిష్టా రెడ్డి | జక్క పాండు రంగా రెడ్డి తండ్రి క్రిష్టా రెడ్డి | | |
| 299 ఖుష్కీ / పట్టా 2.04 1/2 | జక్క క్రిష్టా రెడ్డి తండ్రి రాఘవ రెడ్డి | జక్క క్రిష్టా రెడ్డి తండ్రి రాఘవ రెడ్డి | 0.19 | బోరుబావి, పైప్‌లైన్ |
| | జక్క బుచ్చి రెడ్డి తండ్రి రాఘవ రెడ్డి | | | పశువుల కొట్టం, నీళ్ల తొట్టి, బండలు, బోరుబావి |
| | జక్కపాండు రంగారెడ్డి రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి | | | -- |
| | జక్క రాజశేకర్ రెడ్డి S/o పద్మ రెడ్డి | | | -- |
| | వాకిటి లావణ్య భర్త రంజిత్ రెడ్డి | | | -- |
| | జక్క రంగా రెడ్డి తండ్రి రాఘవ రెడ్డి | జక్క రంగా రెడ్డి తండ్రి రాఘవ రెడ్డి | 0.27 | పైప్ లైన్ |
| | జక్క వెంకట్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | జక్క వెంకట్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | 0.21 | -- |
| | జక్క పద్మమ్మ భర్త నర్సిరెడ్డి | జక్క పద్మమ్మ భర్త నర్సిరెడ్డి | 0.17 1/2 | -- |
| 328 ఖుష్కీ / పట్టా 0.03 1/2 | | బాట | 0.01 | -- |
| | ఏనుగు రజత భర్త శ్రీనివాస్ రెడ్డి | కొలను రాజశేఖర్ రెడ్డి తండ్రి మల్లా రెడ్డి | 0.0250 | -- |
| | జక్క పద్మారెడ్డి తండ్రి లక్ష్మా రెడ్డి | | | -- |
| | జక్క పద్మమ్మ భర్త నర్సీ రెడ్డి | | | -- |
| | జక్క నర్సీ రెడ్డి తండ్రి లక్ష్మా రెడ్డి | | | బోరు బావి |
| | దూపెల్లి యమున భర్త నర్సీ రెడ్డి | కొలను చంద్ర శేఖర్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి | | |
| | జక్క క్రిష్టా రెడ్డి తండ్రి రాఘవ రెడ్డి | | | |
| | జక్క బుచ్చి రెడ్డి తండ్రి రాఘవ రెడ్డి | కొలను బుచ్చి రెడ్డి తండ్రి మల్లా రెడ్డి | | |
| | నవనీత మహేశ్వర్ కాటేపల్లి | | | |
| | జక్క రంగా రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | | | |
| | జక్క దుర్గాప్రసాద్ రెడ్డి తండ్రి రంగారెడ్డి | | | |
| 298 ఖుష్కీ / పట్టా 0.34 | కొలను హర్ష వర్ధన్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | కొలను హర్ష వర్ధన్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | 0.34 | సీతా ఫలం-4 |
| | కొలను రాజశేఖర్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | కొలను రాజశేఖర్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | | సీతా ఫలం-4 |
| | కొలను చంద్ర శేఖర్ రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి | కొలను చంద్ర శేఖర్ రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి | | సీతా ఫలం-4 |
| 329 ఖుష్కీ / పట్టా 0.20 1/2 | కొలను బుచ్చి రెడ్డి తండ్రి మల్లా రెడ్డి | కొలను బుచ్చి రెడ్డి తండ్రి మల్లా రెడ్డి | 0.2050 | సీతా ఫలం-4 |
| | కొలను రాజశేఖర్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | శ్రీ కొలను రాజశేఖర్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | | -- |
| 294 ఖుష్కీ / పట్టా 1.00 | కంది నిర్మల తండ్రి ధర్మా రెడ్డి | కంది నిర్మల తండ్రి ధర్మా రెడ్డి | 1.00 | బోరుబావి సీతా ఫలం-2 |
| 293 ఖుష్కీ / పట్టా 0.10 | కంది ధర్మా రెడ్డి తండ్రి జనార్ధన్ రెడ్డి | కంది ధర్మా రెడ్డి తండ్రి జనార్ధన్ రెడ్డి | 0.10 | బోరుబావి సీతా ఫలం-5 |
| 336 ఖుష్కీ / పట్టా 0.10 | బండారు మైసమ్మ తండ్రి యాదయ్య | బండారు మైసమ్మ తండ్రి యాదయ్య | 0.10 | దరా గూడి చిన్న గూడి నీళ్ల తొట్టి సీతాఫలం-3 |
| 336 ఖుష్కీ / పట్టా 0.07 | తుమ్మల సత్తెమ్మ భర్త సత్తయ్య | తుమ్మల సత్తెమ్మ భర్త సత్తయ్య | 0.07 | |
| 336 ప్రభుత్వ భూమి 0.25 | | ప్రభుత్వ భూమి | 0.25 | -- |
| 338 ఖుష్కీ / పట్టా 1.14 | కేసరి యాది రెడ్డి తండ్రి పెంటా రెడ్డి | కీసరి యాది రెడ్డి తండ్రి పెంటా రెడ్డి | 0.25 | -- |
| | ముదుపు పురుషోత్తం రెడ్డి తండ్రి వెంకటరెడ్డి | ముదుపు పురుషోత్తం రెడ్డి తండ్రి వెంకట రెడ్డి | 0.29 | -- |
| | ముదుపు మల్లా రెడ్డి తండ్రి శివా రెడ్డి | ముదుపు మల్లా రెడ్డి తండ్రి శివా రెడ్డి | | -- |
| | ముదుపు బాల్ రెడ్డి తండ్రి శివా రెడ్డి | ముదుపు బాల్ రెడ్డి తండ్రి శివా రెడ్డి | | ఫెన్సింగ్ పోల్స్ కొబ్బరి-2 |
| 339 ఖుష్కీ / పట్టా 0.16 | తుమ్మల బాల మణి తండ్రి వెంకట రెడ్డి | తుమ్మల బాల మణి తండ్రి వెంకట రెడ్డి | 0.16 | -- |
| 371 ఖుష్కీ / లావుని పట్టా 0.15 | బొండారి చంద్రయ్య తండ్రి రాజయ్య | బొండారి చంద్రయ్య తండ్రి రాజయ్య | 0.15 | -- |
| 371 ప్రభుత్వ భూమి1.25 | | ప్రభుత్వ భూమి | 1.25 | -- |
| 56 ఖుష్కీ / పట్టా 0.17 | వట్టిపల్లి పద్మ భర్త జనార్ధన్ | వట్టిపల్లి పద్మ భర్త జనార్ధన్ | 0.12 | -- |
| | పైళ్ళ పద్మ భర్త మోహన్ రెడ్డి | పైళ్ళ పద్మ భర్త మోహన్ రెడ్డి | 0.05 | -- |
| 57 ఖుష్కీ / పట్టా 0.02 1/2 | గొర్ల అయిలయ్య తండ్రి మల్లయ్య | గొర్ల అయిలయ్య తండ్రి మల్లయ్య | 0.01 | -- |
| | గొర్ల గోపాల్ తండ్రి మల్లయ్య | గొర్ల గోపాల్ తండ్రి మల్లయ్య | 0.01 | పైప్‌లైన్ |
| | గొర్ల ప్రేమలత భర్త శ్రీశైలం | గొర్ల ప్రేమలత భర్త శ్రీశైలం | 0.0050 | పైప్‌లైన్ |
| 62 ఖుష్కీ / పట్టా 0.23 | గొర్ల గోపాల్ తండ్రి మల్లయ్య | గొర్ల గోపాల్ తండ్రి మల్లయ్య | 0.08 | -- |
| | కర్రె యాదగిరి తండ్రి సర్వయ్య | కర్రె యాదగిరి తండ్రి సర్వయ్య | 0.07 | -- |
| | గొర్ల శివ కుమార్ తండ్రి శ్రీశైలం | గొర్ల శివ కుమార్ తండ్రి శ్రీశైలం | 0.08 | -- |
| 61 ఖుష్కీ / పట్టా 0.28 1/2 | ఉంగరాల దేవేంద్రమ్మ భర్త కిష్టయ్య | గొర్ల శ్రీకాంత్ తండ్రి గోపాల్ | 0.0550 | -- |
| | ఉంగరాల దేవేంద్రమ్మ భర్త కిష్టయ్య | గొర్ల పాండు తండ్రి అయిలయ్య | 0.0550 | -- |
| | ఉంగరాల కిష్టయ్య తండ్రి నర్సయ్య | గొర్ల శివ తండ్రి శ్రీశైలం | 0.0550 | -- |
| | ఉంగరాల మధు సూదన్ తండ్రి నర్సయ్య | గొర్ల గణేష్ తండ్రి బాలయ్య | 0.06 | పైప్‌లైన్ |
| | ఉంగరాల కిష్టయ్య తండ్రి నర్సయ్య | గొర్ల మల్లేష్ తండ్రి దానయ్య | 0.03 | సమాధి పైప్‌లైన్ |
| | ఉంగరాల కిష్టయ్య తండ్రి నర్సయ్య | గొర్ల అయిలయ్య తండ్రి మల్లయ్య | 0.03 | -- |
| 63 ఖుష్కీ / పట్టా 0.01 | గొర్ల శివకుమార్ తండ్రి శ్రీశైలం | గొర్ల శివకుమార్ తండ్రి శ్రీశైలం | 0.01 | మామిడి-1 |
| | | మొత్తం : 14.02 1/2 | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునరావాసం కల్పించబడు విస్తీర్ణం శూన్యం.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యాదాద్రి భువనగిరి జిల్లా నందు కార్యాలయపు పనివేళనందు చూసుకొనవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/- అదనపు కలెక్టర్, యాదాద్రి భువనగిరి
సం/- జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి

DIPR RO NO. 482/LA/PP/Advt/Pub/2025-26



# జనరల్
STATE & REGIONAL NEWS

## రామచంద్రరావు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి : తుమ్మల

**ప్రజాపక్షం/ హైదరాబాద్ :** ఏ రాష్ట్రంలోను యూరియా కొరత లేదని, రాష్ట్ర ప్రభుత్వమే కృత్రిమ కొరత సృష్టిస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కె. రామచంద్రరావు చేసిన వ్యాఖ్యలు ఆయన అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రానికి కేంద్రం ఎంత యూరియా కేటాయించింది, ఎంత సరఫరా చేసింది అనే వాస్తవాలను ముందుగా తెలుసుకోవాలని మంత్రి సూచించారు. కేంద్రం రాష్ట్ర అవసరాలకు మించి యూరియాను సరఫరా చేసిందని, కాని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంపిణీ చేయలేకపోయిందన్నడం శోచనీయమన్నారు.

## ఈ ఏడాది రూ.93.62 కోట్ల విలువైన
# చేపపిల్లల పంపిణీ

### 18 నుంచి కొనుగోలు టెండర్లు : మంత్రి వాకిటి శ్రీహరి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** గంగపుత్ర, ముదిరాజ్ సమాజాల అభివృద్ధికిగాను ఈ ఏడాది రూ.93.62 కోట్ల వ్యయంతో 84.62 కోట్ల చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు మత్సశాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. జలాశయాలు, ట్యాంకులు, కాలువలు, నదులు, ఆక్వాకల్చర్ చెరువులు మొత్తం రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని 26,326 నీటి వనరులలో ఈ చేపల ఉత్పత్తిని చేపట్టడంద్వారా మత్సకారుల జీవనోపాధిని కల్పించడంతో పాటు వారి సంక్షేమం, అభివృద్ధికి శాస్త్రీయ, స్థిరమైన సమాజకేంద్రీకృత కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.



రూ.28.60 కోట్ల వ్యయంతో 10కోట్ల రొయ్యపిల్లలను ఎంపిక చేసిన 300 నీటివనరులలో పెంచనున్నట్లు మంత్రి వెల్లడించారు. సచివాలయంలో గురువారం మత్స సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్‌తో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ చేపల ఉత్పత్తి, ఉత్పాదకతను గణనీయంగా పెంచడంలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉందని తెలిపారు. చేప, రొయ్య పిల్లల కొనుగోలుకు సంబంధించి టెండర్ ప్రక్రియ ఈనెల 18న ప్రారంభమై 30వ తేదీతో ముగియనుందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఈ చేప పిల్లలతో 6,152 మత్స్యకార సంఘాలకు చెందిన 4.21లక్షల మత్స్యకారులు ప్రత్యక్ష లబ్దిపొందనుండగా పరోక్షంగా సుమారు 10 లక్షల మందికి ఉపాధి లభించనుందని చెప్పారు. గతంలో చేప పిల్లల సరఫరాలో ఉన్న లోటుపాట్లను పరిగణనలోకి తీసుకుని మధ్యవర్తుల జోక్యం లేకుండా పూర్తి పారదర్శకత, జవాబుదారీ తనంతో ఉండేలా మార్గదర్శకాలను సవరించామని చెప్పారు. ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడమే కాకుండా మార్కెటింగ్ సౌకర్యానికీ కూడ ప్రభుత్వ పెద్ద ఎత్తున చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా చేపల ఎగుమతికి గాను రంగారెడ్డి జిల్లాలోని కోహెడలో రూ.47.03 కోట్ల వ్యయంలో అత్యాధునిక ప్రధాన చేపల మార్కెట్‌ను నిర్మాణంతో పాటు శేరిగూడ (రంగారెడ్డి జిల్లా), అర్వపల్లి(నిజామాబాద్ జిల్లా)లో ఒక్కొక్కటి రూ.2కోట్ల అంచనా ఆధునిక చేపల హోల్ సేల్ మార్కెట్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. అంతేకాకుండా మహిళాశక్తి కార్యక్రమం కింది సెర్ప్ సహకారంతో, గ్రామ సమాఖ్యలు, స్వయ సంఘాలకు చెందిన మహిళలకు 35 మొబైల్ చేపల రిటైల్ అవుట్ లెట్లు అందజేయడమే కాకుండా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్(నితిమ్), ద్వారా వంటకాలలు, మార్కెటింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

# విశ్వసనీయత కోల్పోయిన ఇసి

### సిపిఐ హైదరాబాద్ జిల్లా మహాసభలో అజీజ్ పాషా, కూనంనేని సాంబశివ రావు




**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో పేదల సమస్యలపై ఉధృతమైన పోరాటాలతో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు పిలుపునిచ్చారు. ప్రతి బస్తీలో ఎర్ర జెండాలు రెపరెపలాడే విధంగా కార్యరంగంలోకి దిగాలన్నారు. హైదరాబాద్‌లో మత సమరస్యం కోసం పాటు పడిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని పునరుద్ఘాటించారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా మహాసభలు హిమాయత్‌నగర్ సత్యనారాయణరెడ్డి భవన్‌లో గురువారం జరిగాయి. మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎం.పి. సయ్యద్ అజీజ్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభా పక్ష నాయకులు కూనంనేని సాంబశివ రావు హాజరయ్యారు. ఇంకా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యు లు ఇ.టి.నరసింహా, సీనియర్ నాయకులు పి. ప్రేమ్‌పావని, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు స్టాలిన్, కమతం యాదగిరి పాల్గొన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లు అర్పించిన అజీజ్ పాషా, కూనంనేని సాంబశివరావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాసభను ప్రారంభించి పార్టీ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు.

**మోదీ కారణంగానే 50 శాతం టారిఫ్ : అజీజ్ పాషా**



ప్రతినిధుల సభలో సయ్యద్ అజీజ్ పాషా ప్రసంగిస్తూ భారత ఎన్నికల కమిషన్ (ఇసి) ప్రతిష్ట మసకబారుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం స్వయంప్రతిపత్తి గల ఈసిని దుర్వినియో గం చేస్తూ, తప్పుడు ఓట్లను సృష్టించి ఎన్నికలలో లబ్ది పొందుతోందని ఆయన మండిపడ్డారు. బిహార్ రాష్ట్రంలో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్ఐఆర్) పేరుతో సుమారు 65 లక్షల దళిత, మైనారిటీ ఓట్లను అక్రమంగా తొలగించడం ద్వారా ఇసి తన విశ్వసనీయతను కోల్పోయిందన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన భారత పౌరులకు సానుభూతిని తెలియజేస్తూ, దాడి సమయంలో సరిహద్దులలో ఉండాల్సిన కనీస భద్రత లేకపోవడాన్ని తప్పు పట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానాలు, పాలస్తీనా పట్ల అనుసరిస్తున్న వైఖరిపై ప్రశ్నలు సంధించారు. మోదీ వైఖరి కారణంగానే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై టారిఫ్‌లను 50 శాతం పెంచారని విమర్శించారు. ఇటీవల పహల్గామ్ దాడిలో మరణించిన పౌరులకు సంతాపం తెలిపి, సరిహద్దుల్లో భద్రతా లోపాలను ఎత్తి చూపారు.

**మతసామరస్యాన్ని కాపాడిన సిపిఐ : కూనంనేని సాంబశివ రావు**

కూనంనేని సాంబశివరావు ప్రసంగిస్తూ రాష్ట్రంలో గత పదేళ్ల నియంతృత్వ బిఆర్ఎస్ పాలనకు తగిన బుద్ధి చెప్పామన్నారు. ప్రస్తుతం అధికారం లో ఉన్న కాంగ్రెస్‌తో స్నేహబంధం కేవలం ఎన్నికల వరకేనని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ఎల్లప్పుడూ తమ గళం వినిపిస్తామని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ బలాన్ని చాటాలని, ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

బిజెపి ఫాసిస్ట్ విధానాలు, ఒక వర్గం ప్రజలపై ద్వేషపూరిత ప్రచారాన్ని అడ్డుకోవాలన్నారు. భారతదేశంలోనే హైదరాబాద్‌కు భిన్నమైన సాంస్కృతి ఉంటుందని, గంగ జమున తెహజీబ్ వాతావరణం ఉంటుందని కూనంనేని సాంబశివ రావు అన్నారు. దీనిని పరిరక్షించడంలో కమ్యూనిస్టు పార్టీ ముందు ఉందన్నారు. మతపరమైన ఘర్షణలు జరిగేందుకు ఎన్ని కుట్రలు చేసినప్పటికీ హిందు, ముస్లింలు అన్నదమ్ముల్లా కలిసిమెలసి ఉన్నారని తెలిపారు. నిజాం పాలన తరువాత అన్ని సందర్భాల్లోనూ మత సమరస్యం కోసం కమ్యూనిస్టు పార్టీ పాటుపడిందన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తితోనే రాజ్యాంగం ఏర్పడిందని అన్నారు.ప్రతినిధుల సభలో ఇ.టి.నరసింహా, ప్రేమ్ పావని ప్రసంగించారు.అంతకుముందు సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి గత మహాసభల నుంచి ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలపై నివేదికను సమర్పించారు.

ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహా, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రమోహన్, ఎం. నరసింహా, బి. వెంకటేశం, శంకర్ నాయక్, సలీంఖాన్, శంషుద్దీన్, శ్రీకాంత్, నళిని, కాంపల్లి శ్రీనివాస్, ఎం. వెంకటస్వామి, మహమ్మద్ సలీం, ఉమర్ ఖాన్‌తోపాటు మహాసభ ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా స్టాలిన్

### సహాయ కార్యదర్శిగా కమతం యాదగిరి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా తెలంగాణ ఉద్యమ విద్యార్థి నేత స్టాలిన్, సహాయ కార్యదర్శిగా విద్యుత్ ఉద్యమ నేత కమతం యాదగిరి ఎన్నికయ్యారు. హైదరాబాద్ హిమాయత్ నగర్ సత్యనారాయణరెడ్డి భవన్‌లో గురువారం సిపిఐ హైదరాబాద్ జిల్లా మహాసభలు జరిగాయి. ఈ మహాసభల లో స్టాలిన్, యాదగిరిలతో పాటు మరో 13 మందిని కార్యవర్గ సభ్యులను, 44 కౌన్సిపల్ సభ్యులను మహాసభ ఎన్నుకుంది.



# పోటీ పడగలమన్న ఆలోచన ఉండాలి

### ఎపిహెచ్ఎంఇఎల్ సందర్శనలో కార్మికులకు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు సూచన



**ప్రజాపక్షం/హైదరాబాద్:** సింగరేణి అనుబంధ సంస్థ ఎపిహెచ్ఎంఇఎల్ (ఆంధ్ర ప్రదేశ్ హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్) మరింత ఉన్నతగా తీర్చిదిద్దేందుకు త్వరలోనే ఒక కన్సల్టెన్సీ ని నియమిస్తామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి కన్సల్టెన్సీ ఇచ్చే నివేదిక ఆధారంగా, ఏ తరహాలో ముందుకు పోవాలో ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సంస్థ ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణానికి సమీపంలో ఉన్న ఇబ్రహీంపట్నంలోని సింగరేణి అనుబంధ సంస్థ ఎపి హెచ్ఎంఇఎల్‌ను సింగరేణి సిఎండి బలరాంతో కలిసి డిప్యూటీ సిఎం గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కొత్త పరిశ్రమల విడిభాగాలు తయారీ, పాత విడిభాగాలను మరమ్మతు చేసి సరఫరా చేస్తున్న ఇంజనీరింగ్ సంస్థలకు ఎపిహెచ్ఎంఇఎల్ కన్నా మించి మిషనరీ, మానవ వనరులు లేవని అన్నారు. సంస్థలో పనిచేసే అధికారులు, కార్మికులకు కావాల్సింది ఒక నిబద్ధత, ప్రపంచంతో పోటీ పడగలం అన్న ఆలోచన, ఉన్న వ్యవస్థను సక్రమంగా వాడుకోవడం ఎలా అన్న తపన ఉంటే చాలని సూచించారు. అధికారులు, సిబ్బంది ఎంత బాగా పనిచేస్తే అంత బాగా లాభాలను సాధిస్తామని, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, రాష్ట్రాల ప్రగతికి దోహద పడవచ్చునని భట్టి సూచించారు. సంస్థను, ఉన్న మిషనరీని పరిశుభ్రంగా పెట్టాలని, యంత్రాలకు ఓవరాలింగ్ చేయాలి, రంగులు వేయాలని ఆదేశించారు. పనిచేసే సిబ్బంది తప్పకుండా భద్రతా చర్యలు పాటించాలన్నారు. ఈ పరిశ్రమ సింగరేణి కాలరీస్‌కు అవసరమైన కొత్త యంత్రాలు తయారు చేయడం, పాత యంత్రాల మరమ్మత్తు వరకే పరిమితం కాకుండా రాష్ట్రంలోనే కాదని, దేశానికి అవసరమైన ఆర్డర్స్ తీసుకొని బిహెచ్ఇఎల్ తరహా ఎపిహెచ్ఎంఇఎల్ పని చేస్తుందన్నారు. థర్మల్ పవర్ స్టేషన్స్‌కు అవసరమైన యంత్రాలు, యంత్రాల మరమ్మత్తు చేస్తుందని, ఈ సంస్థను భవిష్యత్తులో ఏ విధంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని భట్టి విక్రమార్క అన్నారు.

# ఆరుగురు దళ సభ్యులు లొంగుబాటు

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టి అమలుచేస్తున్న ఆపరేష్ చేయూతకు ఆకర్షితులై ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు మహిళా సభ్యులతో సహా ఆరుగులు మావోయిస్టు సభ్యులు గురువారం ఎస్‌పి రోహిత్ రాజ్ ముందు లొంగిపోయారు. వివరాల ప్రకారం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న దళ సభ్యులు జన జీవనస్రవంతిలో కలుస్తున్నారు. ఇందులో భాగంగా మడకం లక్మీ, సోడి భీమా, సోడీ రాజీ, మడవి సోను, మడవి భీమా, మడకం భీమయ్య ఉన్నారు. లొంగిపోయిన ఒక్కక్కరికి రూ.25 లక్షల చొప్పున ప్రస్తుతం నగదు అందజేశారు. వారికి ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతాలు వచ్చిన తర్వాత వారివారి క్యాడర్ల ప్రకారం వారి ఖాతాల్లో నగదు జమచేయనున్నారు. ఈ సందర్భం గా ఎస్‌పి మాట్లాడుతూ జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులకు ప్రభుత్వం పునరావాసాన్ని కల్పిస్తుందని చెప్పారు. పాత సిద్ధాంతాలతో ప్రాణాలు పోగొట్టుకోకుండా ప్రతీ ఒక్కరూ లొంగిపోయి కుటుంబ సభ్యులతో హాయిగా ప్రశాంతవంతమైన జీవనాన్ని కొనసాగించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తోందని, కర్రె గుట్టల్లో గల అటవీసంపదను గిరిజనులను, ఆదివాసీలు స్వేచ్ఛగా ఉపయోగించుకునేలా అక్కడ కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పోలీస్ క్యాంపును ఏర్పాటు చేయబోతోందని చెప్పా రు. ఆదివాసీ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవాలంటే అది కేవలం ప్రజాస్వామ్యంలోని ప్రభుత్వాల ద్వారా నే సాధ్యమని తెలిపారు.



# 20 మంది తెలంగాణ పోలీసులకు పతకాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** స్వాతంత్ర్య దినోత్సవం 2025ను పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన 1090 మంది పోలీసు, అగ్నిమాపక, హోం గార్డ్ , సివిల్ డిఫెన్స్, కరెక్షనల్ సర్వీసెస్ సిబ్బందికి రాష్ట్రపతి, శౌర్య, సేవా పతకాలను కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. 233 మంది సిబ్బందికి శౌర్య పతకం (జిఎం), 99 మంది సిబ్బందికి రాష్ట్రపతి విశిష్ట సేవ పతకం (పిఎస్ఎం), 758 మంది సిబ్బందికి మెరిటోరియస్ సర్వీస్ పతకం (ఎంఎస్ఎం) పతకాలు లభించాయి. ఇందులో తెలంగాణ పోలీసులకు 20 పతకాలు లభించాయి. ఇందులో ఫైర్ విభాగానికి నాలుగు, హోంగార్డు విభాగంలో ఇద్దరికి, పోలీసు శాఖలో 16 మందికి పతకాలు లభించాయి. వారి వివరాలు ఇలా ఉన్నాయి. శౌర్యపతకం (జిఎం)కు ఎంపికైన వారిలో కానిస్టేబుల్ కత్రావత్ రాజు నాయక్ ఉన్నారు. రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం (పిఎస్ఎం)కు ఎంపికైన వారిలో అసిస్టెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్ సిద్ధయ్య మాయాతారి, హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్ నిడమానూరి, మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ (ఎంఎస్ఎం) పతకం కు ఎంపికైన వారిలో డిసిపిలు నల్లమల రవి, తొగరు కరుణాకర్, జె. షేక్ షమీర్, కమాండెంట్ పుట్టా దేవిదాస్, ఆర్మ్డ్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌లు మేకల అబ్రహం, షిండే ప్రకాష్, ముదవత్ దశరథ్, రామ్ములర్ సింగ్, ఎఎస్ఐలు మొహమ్మద్ మొయిజుద్దీన్, రాజేషుని శ్రీనివాసులు, రుద్ర కృష్ణ కుమార్‌లు ఉన్నారు. వీరందరికి రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ అభినందనలు తెలియజేశారు.

**అగ్నిమాపక శాఖలో నలుగురికి వరించిన రాష్ట్రపతి పతకాలు**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అగ్నిమాపక శాఖలో విధులు నిర్వహిస్తున్న నలుగురికి రాష్ట్రపతి పతకాలు ప్రకటించింది. పతకాలు సాధించిన వారిలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట ఫైర్ స్టేషన్‌కు చెందిన లీడింగ్ ఫైర్‌మెన్ బి.గోపాల్‌రెడ్డి, జగిత్యాల్ జిల్లా మెట్‌పల్లి ఫైర్ స్టేషన్‌కు చెందిన లీడింగ్ ఫైర్‌మెన్ మహ్మద్ వాహిదుల్లాఖాన్, ములుగు జిల్లా ములుగు ఫైర్ స్టేషన్‌కు చెందిన లీడింగ్ ఫైర్‌మెన్ టి.నగేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన భద్రాచలం ఫైర్ స్టేషన్ లీడింగ్ ఫైర్‌మెన్ ఎండి సాధిఖ్‌లు ఉన్నారు. వీరందరిని ఫైర్ డిజి వై.నాగిరెడ్డి అభినందించారు.


రవి


గోపాల్


వాహిద్


నగేష్


సాదిఖ్


మధుసూదన్‌రావు


రాజగోపాలరెడ్డి

**ఆర్‌పిఎఫ్‌కు రెండు రాష్ట్రపతి పతకాలు**

దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఇద్దరు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పిఎఫ్) అధికారులకు ప్రతిష్టాత్మకమైన రాష్ట్రపతి పోలీసు పతకం లభించింది. రాష్ట్రపతి పోలీసు పతకం దక్కించుకున్న వారిలో గుంటూరు డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ గొల్లమూడి మధుసూదనరావు, రేణిగుంట అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ కె. రాజ గోపాల రెడ్డిలు ఉన్నారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అవార్డు గ్రహీతలను అభినందించారు. జాతీయ స్థాయిలో వారి సేవలకు లభించిన గుర్తింపు పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**

NIT No. 21/GHMC/MPT/EE/2025-26 టెండర్ ప్రకటన

**పని పేరు:** గణేష్ పండుగ పనులు, **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం:** 13.08.2025న మ.3.00గం.ల నుండి 19.08.2025న ఉ.10.30గం.ల వరకు, **అధికారి పేరు & చిరునామా:** శ్రీ ఇ.యు.రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిహెచ్ఎంసి, మూసాపేట్ సర్కిల్-23, సెల్ నెం. 9949994029. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.inలో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిహెచ్ఎంసి, మూసాపేట్ డివిజన్-23.

DIPR R.O. No. : 6527-PP/CL/ADVT/1/2025-26, Date: 14-08-2025

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
మల్కాజిగిరి సర్కిల్-28

టెండర్ ప్రకటన

**క్ర.సం.1, పని పేరు:** జిహెచ్ఎంసి, సికింద్రాబాద్ జోన్, మల్కాజిగిరి సర్కిల్-28 ఆఫీసు, మల్కాజిగిరి సర్కిల్ ఆఫీస్ భవనంలోని 1వ అంతస్తుకు కొత్త కంట్రోలర్, ఆటోమేటిక్ రెస్క్యూ డివైస్ & బ్యాటరీలను అందించడం మరియు ఇప్పటికే ఉన్న కేబుల్స్ & ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టమ్‌ను మార్చడం ద్వారా లిఫ్టుకు మరమ్మతులు & మార్పులు చేయడం. **అంచనా విలువ:** రూ.2.46 లక్షలు, **బిడ్ దాఖలుకు ప్రారంభ తేదీ & సమయం / బిడ్ దాఖలుకు ఆఖరి తేదీ & సమయం :** 14.08.2025న మ.03.30గం.ల నుండి 18.08.2025న మ.03.30గం.ల వరకు, **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఫోన్ నెం. 9154796465, 7331189186.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం.28, జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 6550-PP/CL/ADVT/1/2025-26, Date: 14-08-2025

**పురపాలక సంఘం కొంపల్లి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా.**

No. KM/A1/2968/2025 వేలం ప్రకటన తేది: 14.08.2025

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! కొంపల్లి పురపాలక సంఘంనకు సంబంధించి కొంపల్లి ఎస్‌సి కమ్యూనిటి హాల్ షాప్ నం. 01, 03 మరియు 04 మూడు సంవత్సరాల కాలానికి (01.09.2025 నుండి 31.08.2028 వరకు) గాను ఎస్సి కమ్యూనిటి వారికి పురపాలక సంఘ కార్యాలయము, కొంపల్లి నందు ఈ దిగువ చూపబడిన ప్రకారము బహిరంగ వేలము నిర్వహించబడును.

| క్ర. సం. | వేలము అంశము | నిర్ణయించిన నెలసరి అద్దె | వేలం తేదీ మరియు సమయం | రిజర్వేషన్ |
|---|---|---|---|---|
| 1 | కొంపల్లి, ఎస్‌సి కమ్యూనిటీ హాల్ నందు షాప్ నం.01 | రూ.4,429/- | 26.08.2025, మంగళవారం, ఉదయం 11.00 గంటలకు | SC కమ్యూనిటీ |
| 2 | కొంపల్లి, ఎస్‌సి కమ్యూనిటీ హాల్ నందు షాప్ నం.03 | రూ.4,429/- | | |
| 3 | కొంపల్లి, ఎస్‌సి కమ్యూనిటీ హాల్ నందు షాప్ నం.04 | రూ.4,429/- | | |

తేది:25.08.2025 సోమవారము నాడు సాయంత్రము 5.00 గంటల్లోగా పురపాలక సంఘ కార్యాలయము, కొంపల్లి నందు దరఖాస్తు సమర్పించవలెను. ఖచ్చితంగా ఎస్సి కమ్యూనిటి సర్టిఫికేట్ జత చేయాలి మరియు కార్యాలయమునకు ఎటువంటి పన్నులు అనగా ఇంటి పన్ను, నల్లా పన్ను మరియు లైసెన్స్ ఫీజులు మెదలగునవి బకాయిలు లేనట్లు రసీదులు జతపర్చవలెను. తేది:18-08-2025 నుండి తేది: 25-08-2025 వరకు కార్యాలయ పనివేళలో ధరఖాస్తు రుసుము రూ.1,000/-లు చెల్లించి దరఖాస్తు ఫారమును పొందగలరు.

సం/- కమీషనర్ పురపాలక సంఘం, కొంపల్లి

DIPR R.O. No. : 6518-PP/CL/ADVT/1/2025-26, Date: 14-08-2025



# జనరల్
STATE & REGIONAL NEWS

## రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి రఘునందన్‌రావుకు లేదు : అద్దంకి దయాకర్

**ప్రజాపక్షం/ హైదరాబాద్ :** కాంగ్రెస్ అగ్రనాయకులు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ఎంపి రఘునందన్ రావు తన స్థాయికి మించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎంఎల్‌సి అద్దంకి దయాకర్ అన్నారు. పెద్ద వాళ్ల పైన మాట్లాడితే పెద్ద వాడివి అయిపోతానని రఘునందన్ రావు భ్రమలో ఉన్నట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు అద్దంకి దయాకర్ గురువారం ఓ వీడియో విడుదల చేశారు. మాజీ మంత్రి హరీష్ రావుతో ఒప్పందం చేసుకుని బిఆర్ఎస్ సహకారంతో ఎంపిగా గెలిచిన రఘునందన్‌రావుకు అంత సీన్ లేదన్నారు. ఎన్నికల కమిషన్ ను ప్రశ్నిస్తుంటే మీరేందుకు ఉలిక్కి పడుతున్నారని ప్రశ్నించారు.
తమ బండారం బయటపడుతుందనే భయంతో బిజెపి నాయకులు భయం పట్టుకుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఈసీ నీళ్లు మింగుతోందని ఆయన పేర్కొన్నారు. బిజెపి నేతలకు దమ్ము, ధైర్యం ఉంటే రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని అద్దంకి దయాకర్ డిమాండ్ చేశారు.



79వ స్వాతంత్ర దినోత్సవాలకు సిద్ధమై ముస్తాబైన కాచిగూడ రైల్వే స్టేషన్, రైల్ నిలయం

## ఇవిఎంలపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి
### మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ ఈవీఎంల విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు విమర్శించారు. హైదరాబాద్ నాంపల్లి బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1989లో రాజీవ్ గాంధీనే బ్యాలెట్ పేపర్లను వ్యతిరేకించి, ఈవిఎంలను తీసుకువచ్చారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పుడు ఈవిఎంలు సరైనవేనని, ఓడిపోయినప్పుడు మాత్రం వాటిని తప్పు పడుతున్నారని ఆరోపించారు. కేరళలో ప్రియాంక గాంధీ గెలిచినప్పుడు, కర్ణాటక, తెలంగాణలలో కాంగ్రెస్ గెలిచినప్పుడు ఈవిఎంలు సరిగ్గా పనిచేశాయంట, కానీ, బిహార్, మహారాష్ట్ర, హర్యానాలో ఓడిపోతే మాత్రం ఈవిఎంలు పనిచేయడం లేదంటున్నారన్నారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో ప్రాంతీయ పార్టీలు గెలిచినప్పుడు ఈవిఎంలపై అనుమానాలు లేవని, ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ ఆరోపణలు వస్తున్నాయని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ఇటీవల తాను ఎంపిగా గెలిచినందుకు బాధపడుతున్నానని చెప్పడం సిగ్గుచేటని రఘునందన్ రావు అన్నారు. ఈవిఎంలపై నమ్మకం లేకుంటే, తాను గెలిచిన రాయ్‌బరేలిలో రాజీనామా చేసి, బ్యాలెట్ పేపర్లతో తిరిగి పోటీ చేయాలని సవాల్ విసిరారు.

## ముంపు ప్రాంతాల్లో సహాయ పునరావాస చర్యలు చేపట్టాలి
### రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గత రెండు రోజులుగా తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి స్పందించారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సహాయక చర్యల్లో బిజెపి కార్యకర్తలు కూడా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వారికి ఆహారం, ఇతర సౌకర్యాలు కల్పించాలని కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వరద సహాయక చర్యలను పర్యవేక్షించడానికి సీనియర్ అధికారులను తక్షణం పంపాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. వరద సహాయక చర్యల కోసం కేంద్ర హోంమంత్రి ఆదేశాలతో ఏడు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు తెలంగాణకు చేరుకున్నాయన్నారు. ప్రతి ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందంలో 50 మంది సభ్యులు ఉంటారన్నారు. ఇందులో ఇంజనీర్లు, టెక్నీషియన్లు, ఎలక్ట్రీషియన్లు, పారామెడికల్ సిబ్బందితో పాటు ఇతర నిపుణులు కూడా ఉంటారని కిషన్ రెడ్డి వివరించారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కిషన్ రెడ్డి కోరారు. నదులు, వాగుల దగ్గర ఉన్న గ్రామాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## టెస్కాబ్ మేనేజింగ్ కమిటీ గడువు మరో 6నెలలు పెంపు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో డిసిసిబి, పిఎసిఎస్, టెస్కాబ్ మేనేజింగ్ కమిటీ గడువును రాష్ట్ర ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 904 సహకార సంఘాల , 9 డిసిసిబి చైర్మన్లు తదుపరి ఆదేశాల వచ్చే వరకు పదవి కొనసాగాలని స్పష్టం చేసింది. ఈ మేరకు వ్యవసాయ , కో ఆపరేటీవ్ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్ రావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనం : కెటిఆర్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ రాష్ట్ర ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం 0.44 శాతం ఉండగా, జాతీయ సగటు +2.10 శాతంగా ఉందని వివరించారు. జూన్‌లో రాష్ట్రంలో 0.93 శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా +1.55 శాతంగా ఉన్నదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం తగ్గుదల మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార,వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయని వివరించారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమని అన్నారు. ఆర్థిక నిపుణుల సూచనలను ప్రభుత్వం పట్టించుకోవాలని సూచించారు.

## వాహనాల లైఫ్ ట్యాక్స్ పెంపు పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరవడమే
### మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వాహనాల లైఫ్ ట్యాక్స్ పెంపు పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరవడమేనని బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆదాయం సమకూర్చుకోవడంలో కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని డిప్యూటీ సిఎం భట్టి చెప్పిన మాటలను సిఎం రేవంత్ రెడ్డి ఈ రకంగా నిజం చేసి చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. జిఒ 53, 54లతో కొత్త వాహనాలపై లైఫ్ ట్యాక్స్ పెంచి ప్రజలపై భారం వేశారని, పేద, మధ్య తరగతి ప్రజలను దొంగ దెబ్బ కొట్టారని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లక్ష దాటిన ద్విచక్ర వాహనాలపై లైఫ్ టాక్స్‌ను 12శాతం నుంచి 15శాతానికి పెంచడం దుర్మార్గమన్నారు. లైఫ్ టైమ్ ట్యాక్సులు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం ద్వారా ప్రజల రక్తం పీల్చుతున్నారని ఆరోపించారు.

# ఉస్మానియా విద్యార్థి ఉద్యమం నుంచి..

### సిపిఐ హైదరాబాద్ జిల్లా నూతన కార్యదర్శిగా స్టాలిన్
### సహాయ కార్యదర్శిగా విద్యుత్ ఉద్యమకారుడు కమతం యాదగిరి



సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్



జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సిపిఐ హైదరాబాద్ జిల్లా నూతన కార్యదర్శిగా ఎన్నికైన స్టాలిన్, సహాయ కార్యదర్శిగాఎన్నికైన కమతం యాదగిరి ఇరువురూ ఉద్యమాల నేపథ్యం నుంచి వచ్చినవారే. స్టాలిన్ తెలంగాణ, విద్యార్థి ఉద్యమాలలో, కమతం విద్యుత్ ఉద్యమంలో పాల్గొన్నారు. 2005లో నల్లగొండ టౌన్ ఎఐఎస్ఎఫ్ కార్యదర్శిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 2007లో వర్సిటీ ఎఐఎస్ఎఫ్ కన్వీనర్‌గా పనిచేశారు. అప్పటి నుంచి ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో, రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమకాలంలో ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌తో పాటు నగరంలో పలు పోలీస్ స్టేషన్‌లలో స్టాలిన్‌పై వందలాది కేసులు నమోదయ్యాయి. కేసుల కారణంగా పలు పర్యాయాలు స్టాలిన్‌ను పోలీసులు అరెస్ట్ చేసి, జైలుకు పంపించారు. పోలీసు కేసులకు, జైలు నిర్బంధాలకు నెరవకుండా రాష్ట్రం వచ్చే వరకు స్టాలిన్ తెలంగాణ ఉద్యమంలో ఉధృతంగా పాల్గొన్నారు. 2014లో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు. అనంతరం జాతీయ స్థాయిలో యూనివర్సిటీలకు ఎఐఎస్ఎఫ్ సమన్వయకర్తగా పనిచేశారు. 2022లో సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తాజాగా సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా ఎన్నికైన కమతం యాదగిరి ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్‌లలో సుదీర్ఘకాలంగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఫలక్‌నుమా కళాశాలలో చివరిసారిగా జరిగిన విద్యార్థి ఎన్నికల్లో విజయం సాధించారు. చంద్రబాబు సిఎంగా ఉన్న సమయంలో జరిగిన విద్యుత్ ఉద్యమంలో దాదాపు 70 కేసులు నమోదు అయ్యాయి. విద్యుత్ ఉద్యమ కేసులలో జైలుకు వెళ్లారు. అలాగే ఆర్‌టిసి ఉద్యమంలో సైతం యాదగిరి క్రియాశీలకంగా పనిచేశారు. అనేక ప్రజా ఉద్యమాలలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. వీరితో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులుగా చంద్రమోహన్, ఎం. నరసింహ, బి. వెంకటేశం, శంకర్ నాయక్, సలీం ఖాన్, శంషుద్దీన్, నేర్లకంటి శ్రీకాంత్, నళిని, కాంపల్లి శ్రీనివాస్, ఎం. వెంకటస్వామి, మహ్మద్ సలీం, ఉమర్ ఖాన్‌లు ఎన్నికయ్యారు.



జిల్లా మహాసభలో పాల్గొన్న ప్రతినిధుల దృశ్యం

## పెద్దమ్మ విగ్రహాన్ని భద్రం చేయండి
### హైకోర్టు ఆదేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బంజారాహిల్స్‌లోని పెద్దమ్మ గుడి కూల్చివేత చెందిన వివరాలు అందజేయాలని రాష్ట్రానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని భద్రపరచాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. సమగ్ర వివరాలతో కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రతివాదులైన హైదారబాద్ కలెక్టర్, తహసీల్దార్‌లకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 18కు వాయిదా వేసింది. ఈమేరకు న్యాయమూర్తి జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయాన్ని కూల్చడం, ఆపై విగ్రహాన్ని తొలగించడం ద్వారా భక్తుల మనోభావాల్ని దెబ్బతీశారని, రాజ్యాంగంలోని 14, 21, 25, 26 అధికరణాలను ఉల్లంఘించారంటూ హిమాయత్ నగర్‌కు చెందిన పల్లె వినోద్ కుమార్ రెడ్డి హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. కూల్చివేతకు ముందు ఆలయమున్నట్టుగా అదే స్థలంలో ఆలయాన్ని నిర్మించేలా ఉత్తర్వులు ఇవ్వాలని, దేవాదాయ శాఖ పర్యవేక్షణలో స్థానిక భక్తుల పర్యవేక్షణలో తిరిగి విగ్రహాన్ని ప్రతిష్టించేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ న్యాయవాది వాదించారు. నిర్ణీత కాలపరిమితిని నిర్ణయించి ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేయించాలని కోరారు. విగ్రహ తొలగింపుపై కోర్టు పర్యవేక్షణలో న్యాయ విచారణ జరిపించాలని, కూల్చివేతలకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలని కూడా కోరారు.
గత జూలై 24న అర్ధరాత్రి 3 గంటల సమయంలో అధికారులు వచ్చి గుడిని పూర్తిగా ధ్వంసం చేయడమే కాకుండా పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని సైతం తొలగించారని అన్నారు. చట్టవిరుద్ధంగా వారి చర్యలు ఉన్నందునే అర్ధరాత్రి కూల్చివేతలకు పాల్పడ్డారని అన్నారు. భక్తుల మనోభావాలకు చెందిన అంశమని, దీనిని తీవ్రంగా పరిగణించాలని కోరారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ, అది ప్రభుత్వ భూమి అని, అక్రమణలకు గురికాకుండా ఉండేందుకే ఆ విధమైన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. వాదనల తర్వాత హైకోర్టు, తదుపరి విచారణ వరకు పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని భద్రంగా ఉండాలని అధికారులను ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది. విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది.

## పులివెందుల, ఒంటిమిట్టలో టిడిపి ఘన విజయం
### పులివెందులలో డిపాజిట్ గల్లంతు
### సంబరాల్లో టిడిపి నేతలు
### ఎన్నికల తీరును ఖండించిన వైసిపి

**బ్యూరోఅమరావతి :** వైఎస్ఆర్ కడప జిల్లాలో పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నికలకు ఉత్కంఠ నడుమ తెరపడింది. ఈ రెండు స్థానాల్లోనూ టిడిపి విజయం సాధించింది. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై టిడిపి విజయం సాధించడం చర్చానీయాంశమైంది. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి 6,035 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. లతారెడ్డికి 6,716 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి హేమంత్‌రెడ్డికి 683 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇక్కడ టిడిపికి తిరుగులేని విజయం సాధించకగా..వైసీపీకి డిపాజిట్ దక్కలేదు. 30 ఏళ్ల పులివెందుల జెడ్పీటీసీ టిడిపివశమైంది. పులివెందుల జెడ్పీటీసీకి టిడిపి, వైసీపీ, కాంగ్రెస్‌తోపాటు స్వతంత్ర్య అభ్యర్థులు 11 మంది పోటీపడ్డారు. స్వతంత్ర్య అభ్యర్థులకు 100 లోపు ఓట్లు వచ్చాయి. ఇక్కడ 74 శాతం ఓటింగ్ నమోదైంది. ఒంటిమిట్టలో ఉప ఎన్నికల్లోను టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,513 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కృష్ణారెడ్డికి 12,780 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి ఇంగంరెడ్డి సుబ్బారెడ్డికి 6,513 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ రెండు చోట్లా టిడిపి ఘన విజయంపై సీఎం చంద్రబాబుతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించారు. కడప జిల్లా టిడిపి నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని సీఎం కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని తెలిపారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయి కాబట్టే.. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారన్నారు. ఒంటిమిట్ట గెలుపుపైనా సీఎం హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో కష్టపడి టీడీపీకి ఘన విజయాన్ని సాధించిన ప్రతి టీడీపీ నాయకుడు, కార్యకర్తకు చంద్రబాబు అభినందనలు తెలిపారు.
అటు ఈ ఎన్నికల నిర్వహణలో చంద్రబాబు చేయని కుట్రలు లేని, ఫలితాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా ఉన్నాయని కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, శాసన మండలిలో వైసీపీ ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు.

# ఓట్ల మార్ఫింగ్ తీవ్రమైన నేరం

### మూడోసారి అధికారంలోకి రావడానికి బిజెపి దుశ్చర్య : టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్




**ప్రజాపక్షం/సూర్యాపేట :** దేశవ్యాప్తంగా నేడు జరుగుతున్న చర్చ ఓట్ల దొంగిలింపుపై సాగుతుందని, బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు ఓట్లను మార్ఫింగ్ చేసిందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ మార్ఫింగ్ ప్రక్రియ తీవ్ర నేరమని పేర్కొన్నారు. గురువారం విజయవాడ నుండి హైద్రాబాద్‌కు వెళ్తున్న ఆయన మార్గ మధ్యంలోని సూర్యాపేట జిల్లా కేంద్రంలో కాసేపు ఆగారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పెద్దిరెడ్డి రాజాలతో పాటు పలువురు నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ సానుకూలంగా ఉన్న వ్యక్తులకు నాలుగు రాష్ట్రాలలో ఓట్లు ఉండడం వెలుగు చూసిందన్నారు. సింగిల్ బెడ్ రూమ్ ఇంట్లో 45 ఓట్లు నమోదు చేయడం 3వ సారి తక్కువ మెజార్టీ గెలిచినప్పుడు అధికారంలోకి రావడానికి ప్రధాని మోడీ, అమితాషాలు కలిసి ఈ తీవ్రమైన నేరానికి పాల్పడ్డారని ఆరోపించారు. తమ ప్రియతమనేత రాహుల్‌గాంధీ రుజువులతో సహా మీడియా ముందు పెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దేశ చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా ఓట్లను తమవైపుకు తిప్పుకోవడానికి బిజెపి పాల్పడిందని చెప్పారు.
అధికారమే పరమావధిగా మోడీ, అమిత్‌షాలు దేశవ్యాప్తంగా పౌరుల ప్రజాస్వామ్యాన్ని దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఓట్ల దొంగిలింపుకు నిరసనగా దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలి కాని వారి హక్కులను దోచుకొనే విధంగా ఉండకూడదన్నారు. బిజెపి మూడవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత దేశానికి ఎటువంటి మేలు చేశారో చెప్పలేని స్థితిలో ఉన్నారని అన్నారు. శ్రీరాముని పేరు మీద ఓట్లు అడగడం ఎంత వరకు మంచిదన్నారు. రానున్న తరానికి దేవుళ్ల పేరు మీద, మతాల పేరుమీద విఘాతం కలిగించేందుకే అన్నారు. క్వాలిటి ఉన్న నాయకులను ప్రజాప్రతినిధులుగా ప్రజలు ఎన్నుకోవాలన్నారు. రాష్ట్రములో సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందన్నారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ అనేది ఒక చారిత్రాత్మక కార్యక్రమమని అన్నారు. 10 సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న పేదలకు 45లక్షల కార్డులు ఇవ్వడం జరిగిందని వివరించారు. స్వంత ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అనేది కల లాంటిదన్నారు. సూర్యాపేట ప్రాంతం రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైందని, కాంగ్రెస్‌కు కంచుకోట సూర్యాపేట అని పేర్కొన్నారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు.

## మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి
### మంత్రి పొంగులేటి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువగా, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువగా వర్షపాతం నమోదైందని, వీటిని దృష్టిలో పెట్టుకుని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావుతో కలిసి హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్‌పిలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను ఆయా జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రానున్న 24 గంటల్లో రెడ్ అలెర్ట్ ఉన్న మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవల్సిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యలనిమ్మితం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలను విడుదల చేశామని, అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేసేందుకు సిద్దంగా ఉన్నామని వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.
రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని మంత్రి పొంగులేటి సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీ మీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించాల్సి వస్తుందని, దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు ఆయన సూచించారు. చారు.

## డిగ్రీ లేని పోలీసులకు దిక్సూచిగా బిఆర్ఎఒయు
### పోలీసులు-యూనివర్సిటీ మధ్య ఎంఒయు




**ప్రజాపక్షం / హైదరాబాద్ :** పోలీసు శాఖలో పనిచేస్తు డిగ్రీ లేని పోలీసులకు అంబేదక్కర్ ఒపెన్ యూనివర్సింటీ దిక్సూచిగా మారింది. డిగ్రీ పూర్తి చేయాలనుకుంటున్న కానిస్టేబుళ్లు, ఏఎస్ఐ, ఏఆర్ఎస్ఐలకు అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ గుడ్ న్యూస్ చెప్పింది. వీరంతా దూరవిద్య విధానంలో డిగ్రీ పూర్తి చేసేలా బిఆర్ఎఒయుతెలంగాణ పోలీసు శాఖ మధ్య గురువారం ఒప్పందం (ఎంఒయు) కుదిరింది. ఈ మేరకు డిజిపి డాక్టర్ జితేందర్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ.ఘంటా చక్రపాణి సమక్షంలో ఎంవోయూ పత్రాలను అధికారులు మార్చుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఘంటా చక్రపాణి.. ఇవాళ జరిగిన ఎంవోయూ చారిత్రాత్మకమైనదని అన్నారు. అనేక అంశాల్లో తెలంగాణ పోలీసు వ్యవస్థ అగ్రగామిగా ఉందని, నేరాల అదుపులో, రికవరీలో, శాంతిభద్రతలు కాపాడే విషయంలో మన పోలీసులకు మంచి పేరుందన్నారు. ఇటువంటి పోలీస్ శాఖలోని సిబ్బంది 100 శాతం గ్రాడ్యుయేషన్ సాధిస్తే ఎలా ఉంటుందనే ఆలోచనతో ఈ ముందడుగు పడిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర పోలీస్ శాఖలో 3035 వేల మంది సిబ్బంది ఇంటర్మీడియేట్ లేదా ఆ కింది స్థాయిలోనే చదువులు ఆపేసి ఉద్యోగానికి వచ్చిన వారు ఉన్నారని చెప్పారు. ఇటీవల ఓ సందర్భంలో డిజిపిని కలిసినప్పుడు ఈ విషయం చర్చకు రావడంతో వెంటనే జితేందర్ స్పందించి దీన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు సహకరించారని తెలిపారు. 10+2 పూర్తి చేసిన ప్రతి ఒక్క పోలీసు డిగ్రీ పూర్తి చేసిన పోలీసు అయి ఉండాలనే తమ ఆలోచనకు డిజిపి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

**బెటర్ పోలీసింగ్ కోసం స్పెషల్ సబ్జెక్టులు..**

అంబేద్కర్ యూనివర్సిటీలో సాధారణంగా ఎవరైనా విద్యార్థి ఆరేళ్లలో డిగ్రీ పూర్తి చేయవచ్చని, అయితే ఇప్పుడు చేరే పోలీసులు రాబోయే ఐదేళ్లలో తమ డిగ్రీ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఘంటా చక్రపాణి చెప్పారు. బెటర్ పోలీసింగ్ కోసం అదనంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. అదనపు సమాచారంతో కూడిన సబ్జెక్టులు అందజేస్తామన్నారు. ఉత్తమ పోలీసింగ్కు అవసరమైన మెటీరియల్ను ఆన్లైన్లోనూ అందిస్తామన్నారు. పోలీసులు తమ విధులను నిర్వహించుకుంటూనే డిగ్రీ పూర్తి చేయాల్సి ఉన్న నేపథ్యంలో వారి డ్యూటీలను సర్దుబాటు చేసుకునేలా పోలీస్ ట్రైనింగ్ సెంటర్లను స్టడీ సెంటర్లుగా కన్వర్ట్ చేయనున్నట్లు వెల్లడించారు.

## మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కిషన్‌పై ఇడి కేసు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అటవీ శాఖ మాజీ ఐఎఫ్ఎస్ అధికారి ఆకుల కిషన్‌తో పాటు మరికొందరు ఉద్యోగులపై డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఇడి) గురువారం కేసు నమోదు చేసింది. నిందితులు మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారని వారిపై పిఎంఎల్‌ఎ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఇడి అధికారులు కోర్టుకు తెలిపారు.సిఐడి పోలీసులు గతంలో నమోదు చేసిన కేసు ఆధారంగా ఇడి ఈ కేసును దర్యాప్తు చేస్తుంది. ఆకుల కిషన్ అధికారిక పదవిలో ఉన్నప్పుడు, అటవీ శాఖ కన్జర్వేట్ ఆఫ్ ఫారెస్ట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సమయంలో కిషన్‌పై..ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ (ఎపిడబ్ల్యూసిఎఫ్‌సి) నుండి నిధులను దుర్వినియోగం చేయడానికి ఇతర వ్యక్తులు, ప్రైవేట్ సంస్థలతో కుమ్మక్కైనట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో అధికారిక అధికారాన్ని దుర్వినియోగం చేసి నిధులను దుర్వినియోగం చేశారని రూ.15.39 కోట్లు అంతకంటే ఎక్కువ లావాదేవీలు జరిగాయని ఇడి అధికారులు ఆరోపించారు. ఈ ఘటన ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమయంలో ఏప్రిల్ 2005 నుండి 2008 మధ్య జరిగిందని ఇడి అధికారులు తెలిపారు. అక్రమ నియామకాలు, అనధికార భూ లావాదేవీలు, క్రమరహిత కొనుగోళ్లను సులభతరం చేయడానికి విధానపరమైన ఉల్లంఘనలు చేశారనే ఆరోపనలు ఉన్నాయి. అతను ఎపిడబ్ల్యూసిఎఫ్‌సి భవనాల భాగాలను లీజుకు ఇవ్వడం లేదా అద్దెకు ఇవ్వడం ద్వారా, పెద్ద మొత్తంలో డబ్బును మోసం చేయడం ద్వారా, కార్పొరేషన్ ప్రభుత్వ ఖజానాకు గణనీయమైన ఆర్థిక నష్టాన్ని కలిగించడం ద్వారా ఆస్తులను దుర్వినియోగం చేశాడని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## టోకు ధరల ద్రవ్యోల్బణం ప్రతికూలం

**న్యూఢిల్లీ:** జులైలో టోకు ధరల ద్రవ్యోల్బణం (డబ్ల్యూపీఐ) వరుసగా రెండవ నెలకూడా 0.58 శాతం ప్రతికూలంగానే నమోదైనట్లు ప్రభుత్వ గణాంకాలు గురువారం వెల్లడించాయి. జూన్‌లో డబ్ల్యూపీఐ 0.13 శాతంగా ఉంది. ఆహార వస్తువులు, మినరల్ ఆయిల్స్, ముడి పెట్రోలియం, సహజవాయువు, ప్రాథమిక లోహాల తయారీమొదలైన వాటి ధరలు తగ్గడంతో ద్రవ్యోల్బణం ప్రతికూలంగా నమోదైనట్లు పరిశ్రమల శాఖ ఒక ప్రకటనలోతెలిపింది. డబ్ల్యూపీఐడేటా ప్రకారంజూలైలో ఆహార వస్తువులకు 6.29 శాతం ద్రవ్యోల్బణం నమోదు కాగా, జూన్‌లో 3.75 శాతంగా ఉంది. కూరగాయల ధరలు ఒక్కసారిగాతగ్గాయని పేర్కొంది. జూన్‌లో 22.65 శాతంగా ఉన్న కూరగాయల ద్రవ్యోల్బణం జులైలో 28.96 శాతంగా ఉంది. తయారీ ఉత్పత్తులకు సంబంధించి జులైలో0.25 శాతంగా ఉండగా, జూన్‌లో ఇది 1.97 శాతంగా ఉంది. ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం జులైలో 2.43 శాతం ప్రతికూల ద్రవ్యోల్బణం నమోదైంది. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్న రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ)ఈ నెలప్రారంభంలోవడ్డీ రేట్లను5.5 శాతంగానే నిర్ణయించింది.

# నిఘానీడలో ఎర్రకోట

**భద్రత కోసం 11,000 మందికి పైగా భద్రతా సిబ్బంది, 3,000 మంది ట్రాఫిక్ పోలీసులను మోహరింపజేశారు.**



**న్యూఢిల్లీ:** స్వాతంత్ర్య వేడుకలకు దేశ రాజధానిలోని ఎర్రకోట ముస్తాబైంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. ఎత్తయిన భవనాల వద్ద స్నిపర్లు, నగరం అంతటా కెమెరాల నిఘా పెంచారు. ఎర్రకోట, చుట్టుపక్కల భద్రతకు 11,000 మందికిపైగా భద్రతా సిబ్బంది, 3,000 మంది ట్రాఫిక్ పోలీసులను మోహరింపజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఎర్రకోట ప్రాకారాల నుండి జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. ఢిల్లీ పోలీసులు, ఆర్మీ, పారామిలిటరీ సిబ్బందిని ఎర్రకోట ప్రాంతంలో మోహరించారు. బహుళ అంచెల భద్రతను ఏర్పాటు చేశారు. ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు కఠినమైన సూచనలు జారీ చేశారు, గురువారం (ఆగస్టు 14) రాత్రి 10 గంటల తర్వాత వాణిజ్య వాహనాలు రాజధానిలోకి ప్రవేశించకుండా నిషేధించారు.24 గంటల పర్యవేక్షణ కోసం అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లు, అంతర్‌రాష్ట్ర బస్ టెర్మినళ్లు,విమానాశ్రయాలు, మెట్రో స్టేషన్లలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ప్రయాణికుల స్క్రీనింగ్, సామాను తనిఖీలు, గుర్తింపు ధృవీకరణలను ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు.దేశ రాజధానిలో కీలకమైన సంస్థాపనలను రక్షించడానికి నీటి శుద్ధి కర్మాగారాల వద్ద కూడా భద్రతను పెంచామని, ఢిల్లీలోని ఉత్తర, మధ్య జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించామని వారు తెలిపారు. డ్రోన్ నిరోధక యంత్రాంగాన్ని పర్యవేక్షించడానికి ఢిల్లీ పోలీస్ కమిషనర్ ఎస్‌బీకె సింగ్ డిసిపి ర్యాంక్ అధికారిని నియమించారని, నదిలో స్పీడ్ బోట్లను మోహరించి యమునా నది వెంబడి నిఘాను కూడా ముమ్మరం చేశామని వారు తెలిపారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసిడి) సమన్వయంతో ఢిల్లీ పోలీసులు పక్షుల గుంపులు ఆకర్షించబడకుండా మాంసాహార తినుబండారాలను సరిగ్గా పారవేయాలని కోరినట్లు ఒక సీనియర్ పోలీసు అధికారి తెలిపారు.భౌతికంగా మోహరించడంతో పాటు, సిసిటివి కెమెరాలు, డ్రోన్ డిటెక్షన్ సిస్టమ్‌లు, ముఖ గుర్తింపు కెమెరాలు, (ఎఎన్‌పిఆర్) (ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ గుర్తింపు) కెమెరాల ద్వారా నిఘా వేసి, దాని పరిసర ప్రాంతాలను పర్యవేక్షించడానికి ఉపయోగించబడుతుందని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఎర్రకోటలోని ఐదు పార్కింగ్ ప్రాంతాలలో మొదటిసారిగా, వాహనాల కింద ఉన్న నిఘా వ్యవస్థలు (యువిఐ సిఎస్) మోహరించబడతాయని, దీనిద్వారా వాహనాల అడుగు భాగాన్ని పేలుడు పదార్థాలు, ఆయుధాలు లేదా నిషిద్ధ వస్తువుల కోసం స్కాన్ చేస్తారని అధికారి తెలిపారు. ఈ సాంకేతికత కెమెరాలు, స్కానర్‌లను ఉపయోగించి బెదిరింపులు లేదా క్రమరాహిత్యాలను గుర్తించడం జరుగుతుందని, చెక్‌పాయింట్లు, సున్నితమైన ప్రదేశాలలో భద్రతను బలోపేతం చేస్తుందన్నారు. ఎర్రకోట సమీపంలోని ఎత్తయిన ప్రదేశాలను భద్రపరచడానికి స్నిపర్లు, పైకప్పు నిఘా బృందాలను మోహరిస్తారని, అయితే నిషిద్ధ మండలాల్లో కదలికను యాక్సెస్ కంట్రోల్ మెకానిజమ్స్ ద్వారా కఠినంగా నియంత్రిస్తామని అధికారి తెలిపారు. శాంతికి విఘాతం కలిగించే వివిధ ఆన్‌లైన్ బెదిరింపులు లేదా తప్పుడు సమాచార ప్రచారాలను గుర్తించి తటస్థీకరించడానికి సైబర్ యూనిట్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను కూడా నిశితంగా పర్యవేక్షిస్తున్నాయని అధికారి తెలిపారు. పారామిలిటరీ దళాలు, ప్రత్యేక కమాండోలతో సహా 10,000 మందికి పైగా భద్రతా సిబ్బంది, 3,000 మంది ట్రాఫిక్ పోలీసులను స్వాతంత్ర్య దినోత్సవ వారం కోసం నియమించినట్లు పోలీసులు తెలిపారు. నిఘా సంస్థల సమన్వయంతో విధ్వంసక తనిఖీలు, వాహన బారికేడింగ్, ధృవీకరణ డ్రైవ్‌లను ముమ్మరం చేస్తున్నట్లు అధికారులుతెలిపారు. అన్నిజిల్లా పోలీసు విభాగాలు మార్కెట్లు, మెట్రో స్టేషన్లు, బస్ టెర్మినల్స్, ఇతర ప్రజా సమావేశ ప్రదేశాలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. సీనియర్ అధికారులుమైదానంలో ఉండి భద్రతా ఏర్పాట్లను వ్యక్తిగతంగా సమీక్షించాలని చెప్పారు. ఈ కీలక కాలంలో భద్రతా యంత్రాంగంలో ఎటువంటి లొసుగులు లేకుండా చూసేందుకు ఢిల్లీ పోలీసులు కేంద్ర భద్రతా సంస్థలు, నిఘా విభాగాలతో సన్నిహిత సమన్వయంతో పని చేస్తున్నారని అధికారులు తెలిపారు.

## సరిహద్దుల్లో మూడంచెల రోబోటిక్ భద్రత

**కశ్మీర్:** స్వాతంత్ర్య దినోత్సవం వేళ చొరబాట్లను నివారించేందుకు సైన్యం సరిహద్దుల్లో అత్యాధునిక భద్రతా వ్యవస్థలను మోహరించింది. మూడు అంచెల్లో పనిచేసే రోబోటిక్ గ్రిడ్‌ను రంగంలోకి దించింది. కుప్వారా జిల్లాలోని తాంగ్‌దర్ గ్రామం వద్ద దీనినిఏర్పాటు చేశారు. పాక్ వైపు నుంచి ఒక్కరు కూడా సరిహద్దు దాటకుండా చూడాలని దళాలను ఉన్నతాధికారులు ఆదేశించారు. ఇవి భూమిపై కదలికలను గుర్తించేందుకు నిరంతరం పనిచేస్తుంటాయి. రెండో అంచెలో ప్రత్యేకమైన మందుపాతరలతో కూడిన బ్యారియర్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. దీంతోపాటు ప్రత్యేకమైన ఆప్టికల్ వ్యవస్థను కూడా మోహరించారు.చివరి దశలో బలగాల గస్తీలు వంటివి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల సుందర్‌బనీలో భారత సైన్యం తమ సంసిద్ధతను ఇటీవల మీడియాకు చూపించింది. అత్యాధునిక వ్యవస్థలను అనుసంధానించి సరిహద్దు భద్రతను బలోపేతం చేస్తున్నామని పేర్కొంది. ఇందులో భాగంగా స్మార్ట్ ఫెన్స్ వ్యవస్థ, క్వాడ్‌కాప్టర్స్, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, ఆల్ టెర్రైన్ వాహనాలు, నైట్ విజన్ పరికరాలను ప్రదర్శించింది. కొత్తగా అందుబాటులోకి తీసుకొచ్చిన ఉపకరణాలను పాకిస్థాన్‌పై మే 7 నుంచి 10 వరకు చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం విస్తతంగా పరీక్షించి, విజయవంతంగా వినియోగించింది. ఈ విషయాన్ని కూడా అధికారులు మీడియాకు వెల్లడించారు. ఇజ్రాయిల్ మాదిరిగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, మైన్మార్ సరిహద్దుల్లో భారత్ కంచెలు నిర్మిస్తోంది. ఈ మూడు దేశాల సరిహద్దుల్లో వేలకుపైగాకిలోమీటర్ల పొడవునా నిర్మాణం పూర్తయింది. ఆ కంచెలకు సీసీటీవీ కెమెరాలు, టెలిస్కోపులు, ఇన్‌ఫ్రారెడ్ సెన్సర్ల వంటి హైటెక్ సాధనాలు అమర్చారు. అయితే, భారత్‌పాక్ సరిహద్దులో ఉగ్రవాదులు, కంచె కింద సొరంగాలు తవ్వి భారత భూభాగంలోకి చొరబడుతున్నారు. డ్రోన్ల ద్వారాఆయుధాలు, మాదకద్రవ్యాలు పంపుతున్నారు. భారత సరిహద్దు భద్రతా దళం (బీఎస్‌ఎఫ్) జమ్మూలో పలు సొరంగాలు గుర్తించింది. వాటిని గుర్తించడానికి రాడార్లు అమర్చిన డ్రోన్లను బీఎస్‌ఎఫ్ ఉపయోగిస్తోంది.

## పహల్గామ్‌లో జరిగింది విస్మరించలేం

**జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణపై సుప్రీం**

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించడంపై కేంద్రప్రభుత్వ స్పందించాలని సర్వోన్నత న్యాయస్థానం గురువారం సూచించింది. రాష్ట్ర హోదా పునరుద్ధరించడం కోసం క్షేత్రస్థాయి వాస్తవాలు, పహల్గాంలో జరిగింది పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని, వాటిని విస్మరించలేమని పేర్కొంది. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా కోరుతూ దాఖలైన పిటిషన్లను సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్ర నేతృత్వ ధర్మాసనం గురువారం విచారించింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. ఈ పిటిషన్ రద్దు చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. గతంలో ఇలాంటి పిటిషన్లకు కోర్టు జరిమానా విధించిందని గుర్తుచేశారు. 'ఎన్నికలు జరిగాయి. దేశంలోని ఈ భూభాగం ప్రత్యేక పరిస్థితి న్యాయమూర్తులకు తెలుసు. విధానరూపకర్తలనకు అనేక అంశాలను పరిగణనించాల్సి ఉంటుంది' అని మెహతా అన్నారు. వాదనల అనంతరం విద్యావేత్త జహూర్ అహ్మద్ భట్, సామాజికరాజకీయ కార్యకర్త అహ్మద్ మాలిక్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఎనిమిది వారాల తర్వాత విచారిస్తామని ధర్మాసనం పేర్కొంది. భట్ తరపున శంకరనారాయణ్ వాదనలు వినిపించారు. రాజ్యాంగంలోని అధికరణ 370 రద్దు సహా సంబంధిత అంశాలపై రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువడి 21 నెలలు గడిచినట్లు గుర్తుచేశారు. రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామన్న పాలకుల మాటలను నమ్మారు కాబట్టి ఈ కేసులో పెద్దగా పురోగతి లేదని, రాష్ట్ర హోదా ఎప్పటిలోగా పునరుద్ధరిస్తారో కేంద్రం చెప్పాలన్నారు. మరొక న్యాయవాది జోక్యం చేసుకొని ఇచ్చిన హామీ వాస్తవికత, దాని అమలకు సమయం నిర్దేశించడం కూడా ముఖ్యమే అని చెప్పారు. సీజేఐ స్పందిస్తూ 'క్షేత్రస్థాయి వాస్తవాలను మీరు పరిగణనలోకి తీసుకోవాలి. పహల్గాం ఘటనను కాదనలేం' అని అన్నారు. పిటిషనర్ ఇర్ఫాన్ లోనె తరపున సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి వాదనలు వినిపిస్తూ ' ఈ వ్యవహారాన్ని 8 వారాల తర్వాత విచారణకు లిస్ట్ చేశారు' అని అనగా... సీజేఐ స్పందిస్తూ 'ఎనిమిది వారాలు గడిచిన వెంటనే వారి తరపున వివరణ ఇవ్వనివ్వండి' అని తెలిపారు.

## రాహుల్ కష్టాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి

**వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా**

**చండీగఢ్:** ఓట్ల చోరీ వివాదం వేళ తన బావమరిది, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా మద్దతు పలికారు. రాహుల్ శ్రమను ప్రజలు గ్రహించాలని సూచించారు. లేకపోతే తప్పుడు పద్ధతుల్లో బీజేపీ ఎన్నికల్లో గెలుస్తూనే ఉంటుందని హెచ్చరించారు. వాద్రా గురువారం హర్యానా, పంచకులలో గురుద్వారా నదా సాహిబ్‌ను సందర్శించి, ప్రార్థనలు చేశారు. లంగర్ హాల్‌లో 'సేవ' (స్వచ్ఛంధ సేవ) చేశారు. అక్కడే భోజనం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దేశంలో శాంతి,పరస్పర సోదరభావం ఉండాలన్నారు. దేశంలోని పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ ఉంటానని చెప్పారు. 'కేంద్రంలో అధికారంలో ఉన్నవారు అన్ని విధాలుగా తప్పు చేస్తున్నారు. ఇది ఆగిపోవాలి. రాహుల్, ప్రియాంక చాలా కష్టపడుతున్నారు. ఈ పరిస్థితులను మనం ఇంకా అర్థం చేసుకోకపోతే, ప్రజలను విభజించడం, ఇబ్బంది పెట్టడం కొనసాగిస్తుంది' అని వాద్రా అన్నారు. హర్యానా భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసుపై ప్రశ్నకు స్పందిస్తూ నేను ఏ తప్పు చేయలేదు అని చెప్పారు.'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎదుట 24 సార్లు హాజరయ్యాను. ఇప్పుడు వీళ్లు అడుగుతున్నది 20 ఏళ్ల నాటివ్యవహారం. మొదటి నుంచే వీళ్ల వద్ద సమాచారం మొత్తం ఉంది. నేను అన్ని సమాధానాలు ఇచ్చాను. నేను తప్పు చేశానంటే మాత్రం ఆధారాలను వాళ్లు చూపాలి. నేను దేశంలోనే ఉన్నా.ఈడీ ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళతా. వివరణలు ఇచ్చుకోవాల్సిన అవసరం లేదు. చెప్పాల్సినదంతాచెప్పాను. తదుపరి ఏం జరుగుతుందో చూద్దాం. నేనేమీ దాచడం లేదు కాబట్టి నాకు ఎలాంటి భయం లేదు' అని రాబర్ట్ వాద్రా వెల్లడించారు.

## కార్పొరేట్ లూటీకి తెర

**రైతులుకార్మికుల డిమాండ్ల పరిష్కారం**
**సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్**
**'క్విట్ ఇండియా' ఆందోళన విజయవంతం**

**న్యూఢిల్లీ:** భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాలకు వ్యతిరేకంగా 'ఎంఎన్‌సీ క్విట్ ఇండియా కార్పొరేట్ క్విట్ అగ్రికల్చర్' నినాదంతో దేశవ్యాప్తంగా నిరసన దినాన్ని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) విజయవంతం చేసింది. పది కేంద్ర కార్మిక సంఘాలు, ఇతర కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో అన్ని రాష్ట్రాల్లో ఆందోళనలు, ధర్నాలు జరిగాయి. వివిధ రూపాల్లో జరిగిన నిరసన కార్యక్రమాల్లో మోదీ ప్రభుత్వ కార్మికరైతుల వ్యతిరేక విధానాలను కార్మికులు, రైతులు వ్యతిరేకించారు. తక్షణమే కార్పొరేట్ లూటీకి తెర దించాలని డిమాండ్ చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తోపాటు ప్రధాని మోదీ దిష్టిబొమ్మలు, బ్రిటన్‌తో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం 'సీఈటీఏ' ప్రతులను దగ్ధం చేశారు. నిత్యం 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ రైతు వ్యతిరేక విధానాలతో ముందుకెళుతోందని తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. ఎంఎస్‌పీకి చట్టబద్ధత ఏదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గత మూడేళ్లుగా వ్యవసాయ బడ్జెట్ క్రమంగా తగ్గిపోతోందని,ఎన్‌ఆర్‌ఈజీఏ నిధులు, ఎరువుల సబ్సిడీలో రూ.85,000 కోత పడినట్లు ఆరోపించారు.2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామంటూ 2017లో ఇచ్చిన హామీ నేటికీ కార్యరూపం దాల్చలేదని మండిపడ్డారు. శ్రామికుల హక్కులను పరిరక్షించడం, ఆర్థిక వ్యవస్థనుబయట వ్యవస్థలతో పోటీ పడేలా బలోపేతం చేసుకోవడం మాని కార్పొరేట్లకు మోదీ ప్రభుత్వం ఊడిగం చేస్తోందని దుయ్యబట్టారు. దేశ ప్రయోజనాలు పణంగా పెట్టేస్తూ, సహజమానవ వనరులను కార్పొరేట్లకు దోచిపెడుతోందని రైతులు, కార్మికులు ఆగ్రహం వ్యక్తంచేశారు. అమెరికా, యూరప్, బ్రిటన్ ఒత్తిళ్లకు తలొగ్గి వాణిజ్య ఒప్పందాలుచేసుకుంటోందని ఆరోపించారు. దేశ సార్వభౌమత్వానికి విఘాతంకలిగించే మోదీ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని ఎస్‌కేఎం పిలుపునిచ్చింది. గిట్టుబాటు ధరలకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న రైతుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, కార్మికుల కనీసవేతనాలు పెంచాలని, అప్పుల నుంచి విముక్తి కల్పించాలని, నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, వ్యవసాయ భూముల కార్పొరేట్ దోపిడీని అరికట్టాలని, నిరుద్యోగాన్ని పరిష్కరించాలని డిమాండ్ చేసింది. కాదు కూడదంటూ కార్పొరేట్ అనుకూల విధానాలకు కట్టుబడుతూ బడాబాబులకు కొమ్ముకాస్తేగనుక దేశవ్యాప్తంగా కార్మికకర్షక ఐక్యతకు అద్దంపట్టే విధంగా భారీస్థాయితో ప్రతిఘటన పోరాటాలు తప్పవంటూ ప్రధాని మోదీని సంయుక్త కిసాన్ మోర్చా హెచ్చరించింది.

## వీధికుక్కల బెడదపై సుప్రీం కోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీ:** వీధి శునకాల వివాదంపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం... అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. జంతు సంతతి నియంత్రణ చర్యలు అమలు చేయకపోవడం ఈ సమస్యకు దారితీసిందని పేర్కొంది. వీధి కుక్కల సమస్యపైద్విసభ్య ధర్మాసనంఇచ్చిన తీర్పుపై తీర్పును రిజర్వు చేసింది. అంతకుముందు ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ... దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలనే సుప్రీం తీర్పును సమర్థించారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న వారి సంఖ్య తక్కువగా ఉందని, బాధితుల సంఖ్య భారీగా ఉందన్నారు. మాంసాహారం తినేవారు కూడా జంతుప్రేమికులమని ప్రకటించుకుంటున్నారని సుప్రీం ధర్మాసనం ముందు ప్రస్తావించారు. 'ఏటా 37 లక్షల కుక్కకాటు కేసులు నమోదవుతున్నట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. రోజుకు దాదాపు 10 వేల కేసులు ఉంటున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం వందల సంఖ్యలో రేబిస్ మరణాలు చోటుచేసుకుంటున్నాయి. జంతువులను ఎవరూ ద్వేషించరు. ఎంతో మంది చిన్నారులు వీటి దాడుల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. స్టెరిలైజేషన్ వల్ల రేబిస్‌ను అరికట్టలేము. ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది' అని తుషార్ మెహతా అన్నారు. సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ... ఢిల్లీలో వీధి కుక్కలు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని ఆగస్టు 11న ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై స్టే విధించాలని కోరారు. శునకాల షెల్టర్లు లేవు. వాటిని ఎక్కడికి తరలిస్తారు? మున్సిపల్ కార్పొరేషన్ వాటిని నిర్మిస్తుందా?అనే ప్రశ్నలులేవనెత్తారు. దీనిపై మరింత లోతుగా విచారణ జరగాలన్నారు. దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలన్న ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వీ గురువారం విచారణ చేపట్టింది. స్థానిక అధికారులు చర్యలు తీసుకోకపోవడాన్ని తప్పుపట్టింది. శునకాల బెడదకు వారే కారణమని పేర్కొంది. 'పార్లమెంటు నిబంధనలు,చట్టాలు రూపొందిస్తున్నప్పటికీ... క్షేత్రస్థాయిలో అవి అమలు కావడం లేదు. స్థానిక అధికారుల బాధ్యతారాహిత్యమేఈ సమస్యకు కారణం. జంతు సంతతి నియంత్రణ చర్యలు చేపట్టకపోవడం ఈ పరిస్థితికి దారితీసింది' అని ధర్మాసనం పేర్కొంది. ఇటీవలి తీర్పుపై స్టే విధించాలన్న వాదనపై తీర్పును రిజర్వు చేసింది.

## బెంగాల్ లేకుండా స్వాతంత్ర్యం వచ్చేదా : మమత



**కోల్‌కతా:** బెంగాల్ లేకుండా... రవీంద్రనాథ్ ఠాకూర్, సుభాశ్ చంద్రబోస్ వంటి వారు లేకుండా భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేదా అని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రశ్నించారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించన వీరు బెంగాల్‌లో జన్మించారని గురువారం 'కన్యశ్రీ' పథకం 12వ వార్షికోత్సవ సభలో మమత అన్నారు. 'రవీంద్రనాథ్ ఠాకూర్, నజ్రుల్ ఇస్లాం, సుభాశ్ చంద్రబోస్ వంటి వారిని దేశానికి బెంగాల్ అందించింది. జాతీయ గీతం, జై హింద్ నినాదం బెంగాల్‌వారి సృష్టి' అని తెలిపారు. పోర్టు బెయిర్‌లోని సెల్యూలర్ జైలులో నాడు నిర్బంధానికి గురైన వారిలో 70 శాతం మంది బెంగాలీలేనని, పంజాబ్‌కు చెందిన స్వాతంత్ర్య సమరయోధులది రెండవ స్థానమన్నారు. వైవిధ్యతకు, ఐక్యకతకు, శాంతి సౌభాగ్యాలకు బెంగాల్ ఎలప్పుడు కట్టుబడి ఉంటుందని, ఐక్యంగా, బలంగా ముందుకెళుతుందని మమత అన్నారు. దేశ విభజన తర్వాత వచ్చిన వారంతా భారతీయులేనని ఉద్ఘాటించారు. బెంగాలీ అస్మిత (గౌరవం) పేరిట టీఎంసీ ప్రచారం, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీ మాట్లాడే వలస కార్మికులపై దాడులపై ఉద్యమం నేపథ్యంలో మమత తాజా వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.

## ఆ 80 శవాలు నేనే పాతిపెట్టా...

**ధర్మస్థల కేసులో పారిశుధ్య కార్మికుడి సంచలన వ్యాఖ్యలు**

**బెంగళూరు:** ధర్మస్థల కేసులో మాజీ పారిశుధ్య కార్మికుడు సంచలన వ్యాఖ్యలు చేశాడు. సుమారు 80 శవాలను తానే పాతిపెట్టానని నర్మగర్భంగా చెప్పాడు. కర్నాటకలోని ప్రసిద్ధ యాత్రా క్షేత్రం 'ధర్మస్థల' ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గత రెండు దశాబ్దాల్లో అక్కడ అనేక మంది యువతులు, మహిళలు అదృశ్యమయ్యారని... వారందరి శవాలను తానే పూడ్చి పెట్టానని ఓ మాజీ పారిశుధ్య ఉద్యోగి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో ఆ పుణ్యక్షేత్రం నేడు సంచలనంగా మారింది. ఏఏ ప్రాంతాల్లో అతడు మతదేహాలను పూడ్చాడనే విషయాల ఆధారంగా తవ్వకాలు జరుగుతున్నాయి. అయితే, తాజాగా ఈ కేసులో ప్రధాన సాక్షిగా ఉన్న పారిశుధ్య కార్మికుడు ఒళ్లు గగుర్పొడిచే నిజాలు వెల్లడించాడు. తాను చెప్పిన 13 ప్రదేశాలలో... ఒక్కచోటే 70 నుంచి 80 మతదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేసినట్లు పేర్కొన్నాడు.


తెలంగాణ ప్రభుత్వము
ఫారం - VI
(ప్రాథమిక నోటిఫికేషన్)
భూ సేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013
(కేంద్ర చట్టం నం.(30/2013) యొక్క సెక్షన్ 11(1) రూల్ (19) సబ్ సెక్షన్ (1) అనుసరించి

జిల్లా కలెక్టరు, నిర్మల్ ఉత్తర్వు నెం: G1/319-1/2022 తేది: 06.08.2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ఎల్.ఏ) ఉత్తర్వు నెం: ఎల్.ఏ/సి/43/2025, తేది: .07.2025
గెజిట్ నెంబరు: 03/2025 తేది: 06.08.2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కుచట్టం, 2013 (చట్టం.30/2013) సెక్షన్11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారం నిర్మల్ జిల్లా నిర్మల్ (రూరల్) మండలం మంబాపూర్ గ్రామ పరిధిలో ఈ దిగువ షెడ్యూలు నందు చూపబడిన **విస్తీర్ణం (1.13) ఎకరముల గుంటల** భూమి ప్రజాప్రయోజనార్థమై అనగా ప్యాకేజీ నం 27. క్రింద 9.200 కి.మి. నుండి 10.675 కి. మీ. వరకు ప్రెజర్ మెయిన్ యూనిట్-III నిర్మాణము కొరకు అవసరమున్నదని తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నిర్మల్ గారు భావిస్తున్నారు. కావున ఇట్టి ప్రకటన జారీచేయనైనది. భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కుచట్టం, 2013 (చట్టం 30/2013) సెక్షన్ 6(2) మరియు 10(ఎ) ననుసరించి మినహాయింపు, చాప్టర్(2)లోని సామాజిక ప్రభావ అధ్యయన నివేదిక మరియు చాప్టర్(11)లోని ఆహారభద్రత మరియు పరిరక్షణ వంటి అంశములు వర్తించవు.

:: షెడ్యూలు ::
గ్రామము: మంబాపూర్ మండల్: నిర్మల్(రూరల్) జిల్లా: నిర్మల్

| క్ర.సం. | సర్వే నెం. | [illegible] | భూ ప్రతిపాదనకు ప్రతిపాదించిన విస్తీర్ణం (ఎ.గుం.) | పహాణి క్రమము పేర్లు | ఎంజాయ్‌మెంట్ క్రమము అనుభవదారులు | విస్తీర్ణం (ఎ.గుం.) | [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 50/ఆ | పట్టా | 0.03 | అష్టం లోకమన్య తండ్రి గంగా రెడ్డి | అష్టం లోకమన్య తండ్రి గంగా రెడ్డి | 0.03 | లేవు | |
| 2 | 51/ఆ/1 | పట్టా | 0.07 | గల్వే లక్ష్మి భర్త రమేష్ | గల్వే లక్ష్మి భర్త రమేష్ | 0.07 | లేవు | |
| 3 | 54/1/2/1/1 | పట్టా | 0.05 | నెమలి సత్య నారాయణ తండ్రి చిన్న భీమన్న | నెమలి సత్య నారాయణ తండ్రి చిన్న భీమన్న | 0.05 | లేవు | |
| 4 | 55/ఏ | లావుని పట్టా | 0.05 | గాండ్ల చిన్న మల్లయ్య తండ్రిమల్లయ్య | గాండ్ల చిన్న మల్లయ్య తండ్రి మల్లయ్య | 0.05 | లేవు | |
| 5 | 55/ఏ/2 | లావుని పట్టా | 0.05 | కోట మమత భర్త కోట రాజ లింగం | కోట మమత భర్త కోట రాజ లింగం | 0.05 | లేవు | |
| 6 | 55/ఊ | లావుని పట్టా | 0.08 | దండు సత్య నారాయణ తండ్రి నారాయణ | దండు సత్య నారాయణ తండ్రి నారాయణ | 0.08 | లేవు | |
| 7 | 56 | అడవి | 0.04 | మహాసుర | మహాసుర | 0.04 | లేవు | |
| 8 | 68/ఏ | లావుని పట్టా | 0.02 | మడిపెల్లి సురేఖ భర్త శ్రీనివాస్ | మడిపెల్లి సురేఖ భర్త శ్రీనివాస్ | 0.02 | లేవు | |
| 9 | 68/చ/1 | లావుని పట్టా | 0.02 | మడిపెల్లి నర్సయ్య తండ్రి పెద్ద కిష్టయ్య | మడిపెల్లి నర్సయ్య తండ్రి పెద్ద కిష్టయ్య | 0.02 | లేవు | |
| 10 | 68/క1 | లావుని పట్టా | 0.02 | బంటు రాములు తండ్రి బక్కన్న | బంటు రాములు తండ్రి బక్కన్న | 0.02 | లేవు | |
| 11 | 68/ట | లావుని పట్టా | 0.02 | సుంచు భీమన్న తండ్రి గట్టన్న | సుంచు భీమన్న తండ్రి గట్టన్న | 0.02 | లేవు | |
| 12 | 68/ఓ | లావుని పట్టా | 0.04 | దాసరి సత్యనారాయణ తండ్రి నారాయణ | దాసరి సత్యనారాయణ తండ్రి నారాయణ | 0.04 | లేవు | |
| 13 | 68/ఋ/1 | లావుని పట్టా | 0.04 | దాసరి చిన్న సత్యనారాయణ తండ్రి నారాయణ | దాసరి చిన్న సత్యనారాయణ తండ్రి నారాయణ | 0.04 | లేవు | |
| | మొత్తం | | 1.13 | | | 1.13 | | |

(మొత్తం ఒక్క ఎకరం పదమూడు గుంటలు మాత్రమే)

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహారహక్కు చట్టం 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టివిషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్, నిర్మల్ గారు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ ఏ) యూనిట్-1, నిర్మల్ మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వమైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించ వచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లాకలెక్టర్, నిర్మల్ గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైనఅభ్యంతరములుగాని, ఆక్షేపణలుగాని ఉన్న ఎడల సంబంధిత వ్యక్తులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్.ఏ) యూనిట్-1 నిర్మల్ గారి ఎదుట అభ్యర్థనలు (60) రోజుల లోపు దాఖలు చేసుకోవచ్చును.

సం/- భూసేకరణ అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ఎల్.ఏ) యూనిట్-1, నిర్మల్.
సం/- అదనపు పాలనాధికారి (రెవెన్యూ) నిర్మల్
సం/- జిల్లా పాలనాధికారి నిర్మల్
DIPR RO NO. 489/LA/PP/Advt/Pub/2025-26



పురపాలక సంఘ కార్యాలయం - వైరా, ఖమ్మం జిల్లా.
Roc No.TP/32/2025 తేది: 14.08.2025
వైరా బస్టాండ్‌కు ఎదురుగా గల కూరగాయల కాంప్లెక్స్ కూరగాయల మార్కెట్ ప్రధాన రహదారి ప్రక్కన షాపింగ్ కాంప్లెక్స్‌లోని పాత కూరగాయల మార్కెట్ వద్ద వున్న షాపు నెం.1 వేలం పాట ద్వారా కిరాయికి కేటాయించుట గురించి వైరా బస్టాండ్ కూరగాయల షాపింగ్ కాంప్లెక్స్‌లో ఖాళీగా వున్న షాపు నెం.1ను వేలంపాట ద్వారా కిరాయికి ఇవ్వుటకు నిర్ణయించనైనది. వేలం పాటలో పాల్గొన దలచినవారు **రూ: లక్ష రూపాయలు** ధరావత్ చెల్లించాలి (DD ద్వారా కమిషనర్, వైరా మున్సిపాలిటి పేరిట చెల్లించాలి).
**ధరావత్ చెల్లించుటకు చివరి తేది :** 19.08.20225
**వేలంపాట నిర్వహించు తేది :** 20.08.2025
**వేలం నిర్వహించు ప్రదేశం :** వైరా మున్సిపల్ కార్యాలయం ఉదయం 11.00 గంటలకు.
మిగిలిన వివరములకు వైరా మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించండి.
సం/- కమిషనర్,వైరా మున్సిపాలిటీ



SHRIRAM Finance వాహనముల బహిరంగ వేలం ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS03EV 2117 | Raju Shaga | JOHN DEERE 5105 D | 2018 |
| 2 | KBH 5501 | SRINIVAS THOTTEAP | KUBOTA DC68G TRACK COMBINE HARVESTER | 2021 |
| 3 | TS03UD 3349 | VIJAYA LAXMI PALLAPU | EICHER 380 | 2022 |
| 4 | AP16TS 0391 | RAGHU CHIRRA | AL 2523N FBT-T | 2018 |
| 5 | KBH 5545 | AGAIAH PESARU | KUBOTA DC68G TRACK COMBINE HARVESTER | 2021 |
| 6 | TS27T 0511 | Rajashekar Bontha | EICHER 380 | 2017 |
| 7 | TS07GR 4172 | THALLAPALLY HARISH | BALENO ALPHA 1.2L PETROL 5 SEATER | 2019 |
| 8 | TS03UB 8610 | KARNAKAR KANDULA | MAN CLA 25.300 FBT-T | 2016 |
| 9 | TS03UB 7784 | KARNAKAR KANDULA | MAN CLA 25.300 FBT-T | 2016 |
| 10 | TS02EZ 5817 | VENU DUMPALA | TERRANO XL D PLUS85 PS DIESEL 5 SEATER | 2015 |
| 11 | KBH 5500 | POTLA RAJI REDDY | KUBOTA DC68G TRACK COMBINE HARVESTER | 2021 |
| 12 | AP28X 1702 | HARISH YATA | EICHER 11.10 FBT | 2006 |
| 13 | TS03UC 9038 | RESHMA MOHAMMAD | APE XTRA LDX BS6 DIESEL | 2020 |
| 14 | TS03ES 6052 | NARESH MITTAPELLI | JOHN DEERE 5310 HARVESTER | 2018 |
| 15 | KBH 05514 | SAMMAIAH KAVATI | KUBOTA DC68G TRACK COMBINE HARVESTER | 2021 |
| 16 | KBH 05441 | Srikanth Thotte | KUBOTA DC68G TRACK COMBINE HARVESTER | 2021 |
| 17 | AP36TB 2005 | RAYAPURAM NAGARAJU | TATA SFC 407 PICKUP | 2012 |
| 18 | TS03FB 7962 | RAGHU CHIRRA | SWIFT DZIRE VDI DIESEL 5 SEATER | 2018 |
| 19 | TS07UC 2365 | MOHAN REDDY GOPU | TOYOTA ETIOS DIESEL-P | 2016 |
| 20 | TS27E 2039 | SWAPNA BONGONI | SONALIKA DI 42 RX | 2020 |

AUCTION DATE : 16-08-2025
VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL
గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును
SHRIRAM FINANCE LIMITED
D.No : 24-7-29,1st Floor, Fathima Complex, Fathimanagar, Kazipet
Cell : 9959090723, 9000444965

ప్రజాపక్షం
శుక్రవారం, 15 ఆగస్టు

## మరోసారి తెలంగాణను విస్మరించిన కేంద్రం

తెలంగాణ రాష్ట్రం పట్ల బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ కేంద్ర ప్రభుత్వం మరోసారి వివక్షతను ప్రదర్శించింది. ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్‌ఎం) కింద నాలుగు సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశం ఆమోద ముద్ర వేసింది. ఇప్పటికే ఉన్న ఆరు ప్రాజెక్టులకు ఇవి అదనం. ఒడిషాలో రెండు, పంజాబ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఒక్కోటి చొప్పున ఈ సెమీ కండక్టర్ తయారీ కేంద్రాలు లభించాయి. వీటి ఏర్పాటుకు రూ.4,600 కోట్ల నిధులు సంచిత పెట్టుబడులు రానున్నాయి. అయితే, ఫ్యాబ్ (సెమీ కండక్టర్ తయారీ కేంద్రం) ఏర్పాటుకు అన్ని రకాలుగా సంసిద్ధత కలిగిన తెలంగాణ రాష్ట్రాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం అన్యాయమే. మహేశ్వరంలో ప్రపంచస్థాయి అధునాతన సిస్టమ్, ప్యాకేజింగ్ ఫెసిలిటీ ఏర్పాటుకు పది ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఇక్కడ సెమీ కండక్టర్‌ల యూనిట్ ఏర్పాటుకు ఐఎస్‌ఎం తుది ఆమోదం కోసం ఎదురు చూస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకపోవడం సవతి తల్లి ప్రేమకు నిదర్శనం. ఈ విషయంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తన అసంతృప్తిని బహిరంగంగానే వ్యక్తపరుస్తూ, అన్ని అర్హతలు కలిగిన తెలంగాణను విస్మరించి, కనీస సంసిద్ధ లేని ఆంధ్రప్రదేశ్‌కు సెమీ కండక్టర్ యూనిట్‌ను మంజూరు చేయడంలోని ఔచిత్యాన్ని ప్రశ్నించారు. పొరుగున ఎపికి ఇవ్వడంలో అభ్యంతరం లేనప్పటికీ, సర్వసన్నద్ధంగా ఉన్న తెలంగాణకు ఇవ్వకపోవడంలో కేంద్ర ప్రభుత్వ సహేతుకత ఏమిటో?

తాజాగా మంజూరైన నాలుగు యూనిట్‌లలో రాజకీయ కోణం గోచరిస్తున్నది. వాటిలో మూడు రాష్ట్రాలలో ఒక చోట బిజెపికి కేంద్రంలో మద్దతిస్తున్న టిడిపి అధికారంలో ఉన్న రాష్ట్రం కాగా, రెండు యూనిట్లు ఇచ్చిన ఒడిషాలో బిజెపినే అధికార పీఠంపై ఉంది. ఇదే క్యాబినెట్ సమావేశంలోనే బిజెపి పాలిత ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర రాజధానిలో లక్నోలో మెట్రో రైలు ప్రాజెక్టుకు పచ్చ జెండా ఊపింది. ఫేజ్–1బిలో భాగంగా 11.165 కిలోమీటర్ల రైలు మార్గానికి మార్గం సుగమమైంది. కానీ, హైదరాబాద్ నగరం మెట్రో మార్గ విస్తరణను మాత్రం నోచుకోవడం లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్ళినప్పుడల్లా మెట్రో విస్తరణ గురించి ప్రధాని, కేంద్ర మంత్రులకు వినతిపత్రాలు ఇస్తూనే ఉన్నా స్పందన కరువైనట్లే కనపడుతోంది.

గతేడాది ఐటి ఎగుమతులలో బెంగళూరు తరువాత రూ.1.21 లక్షల కోట్లతో ద్వితీయ స్థానంలో నిలిచింది హైదరాబాద్. కొద్దిగా ఊతమిస్తే జిడిపికి, విదేశీమారక నిల్వలకు తన వంతు జోడిస్తుండే సత్తా కలిగిన మహానగరమిది. అయినప్పటికీ, ఆ దిశగా ఐటి, అనుబంధ రంగాలలో తెలంగాణకు కేంద్రం సహకరించడం లేదు. రాష్ట్రంపై శీతకన్ను ఇది కొత్తేమి కాదు. హైదరాబాద్ నలుమూలల 50 వేల ఎకరాలలో ఐటి, ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ మ్యానుఫాక్చరింగ్ రంగాల అభివృద్ధికి నాటి రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదించిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్(ఐటిఐఆర్)కు యుపిఎ ప్రభుత్వం 2013లోనే సూత్రప్రాయ ఆమోదం తెలియపరిచింది. మొదటి దశగా రూ.165 కోట్లు కేటాయించబడ్డాయి. ఐటిఐఆర్‌తో పాతికేళ్ళలో 15 లక్షల ఉద్యోగాల కల్పన, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.30వేల కోట్ల రెవెన్యూ, రూ.2.35 లక్షల కోట్లు ఐటి ఎగుమతులు లక్ష్యం. కానీ, 2014లో కేంద్రంలోకి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఐటిఐఆర్‌ను తొక్కిపట్టి, దాదాపు పదేళ్ళ తరువాత 2022లో దానిని బుట్టదాఖలు చేసింది. గత ప్రభుత్వం ఫార్మా సిటీ కోసం చేసిన వినతులను పక్కకు పెట్టేసింది.

ఇలా ఏ అంశంలోనైనా రాష్ట్రం పట్ల బిజెపిది సవతితల్లి ప్రేమే. ఇటీవల ఎరువుల కేటాయింపు విషయంలో కూడా రాజకీయం తెలిసిందే. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వానికి, ప్రతిపక్షాలు మధ్య తేడా 23 ఎంపి సీట్లే. అలాంటప్పుడు తెలంగాణ నుంచి బిజెపి గెలిచిన ఎనిమిది లోక్‌సభ స్థానాలూ వారి ప్రభుత్వానికి కీలకమనే విషయాన్ని విస్మరించరాదు. కేంద్ర మంత్రివర్గంలో ఇద్దరు మంత్రులకు చోటిచ్చినప్పటికీ, తెలంగాణ పురోగతికి బిజెపి మోకాలడ్డుతుండడాన్ని ప్రజలు గమనిస్తున్నారనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా...

# రాజ్యాంగ విలువల రక్షణకు ప్రతిన తీసుకుందాం!

పి.సుధీర్

ఈ రోజు మనం మన 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నాం. రాజ్యాంగ నిర్ణాయక సభ చర్చలను పునఃసందర్శించటం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఆ సభ పూర్తిగా ప్రధానంగా భారత స్వాతంత్ర్య సమరయోధులతో కూడి ఉంది. మన చరిత్ర, సామాజిక వాస్తవికతలు, సాంస్కృతిక సంప్రదాయాలు, మానవ చారిత్రక పురోగతిలో విశాలమైన ధోరణులు, సమకాలీన ప్రపంచ ధోరణులు వారికి బాగా తెలుసు.

వారి ముందున్న చారిత్రక సవాలు రెండు ముఖ్యమైన ప్రశ్నలు రూపొందించింది: అపారమైన వైవిధ్యంతో కూడిన మన దేశ విశాల ప్రజానీకానికి ముందుచూపుతో కూడిన, ప్రగతిశీల రాజ్యాన్ని నిర్మించటం ఎలా? వారు విశిష్టమైన పరిష్కారాన్ని చేరుకున్నారు–పౌరసత్వాన్ని మొత్తం ప్రక్రియకు గుండెకాయను చేయటం. స్వతంత్ర భారతదేశం దాని ప్రజలందరికీ, దాని బాహుళత్వం, బహు దొంతరల వైవిధ్యాలతో నిమిత్తం లేకుండా, సర్వసాధారణ, సమాన పౌరసత్వం ఇస్తుంది. ఈ భావం ఆధారంగా జవసత్వాలు సమకూర్చిన 'రాజ్యాంగ పీఠిక' తయారైంది.



*''భారత ప్రజలమైన మేము ఇండియాను* ***సర్వసత్తాక, సోషలిస్టు, సెక్యులర్, ప్రజాస్వామిక రిపబ్లిక్****గా ఏర్పాటు చేసేందుకు, దాని పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ* ***న్యాయం****; ఆలోచన, భావ వ్యక్తీకరణ, విశ్వాసం, నమ్మకం, ఆరాధనా స్వేచ్ఛ; ప్రతిపత్తి, అవకాశాల్లో* ***సమానత్వం****; వారందరి మధ్య వ్యక్తి మర్యాద, జాతి ఐక్యత, సమగ్రతను హామీయిస్తూ* ***సౌభ్రాతృత్వాన్ని*** *పెంపొందించటానికి; మా కాన్‌స్ట్యుయెంట్ అసెంబ్లీలో ఈ 1949 నవంబర్ 26వ తేదీన పవిత్రభావంతో ప్రతిజ్ఞ చేసి, దీనిని ఆమోదిస్తున్నాం, చట్టం చేస్తున్నాం; ఈ రాజ్యాంగాన్ని మేము సమర్పించుకుంటున్నాం.''*

పీఠిక దార్శనికతను వాస్తవంలోకి మార్చటానికి, ప్రజాస్వామిక వ్యవస్థను ఎంచుకోవటం సహజం. ఈ వ్యవస్థలో ప్రాతినిధ్య ప్రభుత్వం ఏర్పాటులో తానూ భాగస్వామినన్న భావన ప్రతి పౌరునిలో ఉంటుంది–ఆ ప్రభుత్వాన్ని వ్యక్తిగత ఓటు ద్వారా ప్రజలు ఎంచుకుంటారు. అధ్యక్షతరహా పాలనగాక, క్యాబినెట్ వ్యవస్థతో కూడిన పార్లమెంటరీ తరహా ప్రభుత్వం భారతదేశానికి తగిన ప్రభుత్వ రూపమని రాజ్యాంగ నిర్మాతలు నిర్ధారణకు వచ్చినట్లు అసెంబ్లీ చర్చలు స్పష్టం చేస్తున్నాయి.

ఆ విధంగా, రాజ్యాంగం ఫెడరల్ స్వరూపంతో కూడిన–కొన్ని యూనిటరీ లక్షణాలతో–పార్లమెంటరీ తరహా ప్రభుత్వాన్ని రాజ్యాంగం ఏర్పాటు చేసింది. యూనియన్ ఎగ్జిక్యూటివ్‌కు రాజ్యాంగ అధిపతి ప్రెసిడెంట్ (రాష్ట్రపతి). భారత రాజ్యాంగం ఆర్టికల్ 79 ప్రకారం యూనియన్ పార్లమెంటు అనగా రాష్ట్రపతి, రెండు సభలు: కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ (రాజ్యసభ), హౌస్ ఆఫ్ ది పీపుల్ (లోక్‌సభ).

పార్లమెంటరీ వ్యవస్థను ఆమోదించడం ద్వారా రాజ్యాంగం ఎన్నికల క్రమాన్ని రూపొందించింది– ఏ ఒక్కరినీ మినహాయించకుండా సార్వజనీన వయోజన ఓటు హక్కు కల్పించింది. ఈ సందర్భంగా ఆర్టికల్ 326ను చేర్చింది: ''లోక్‌సభ, ప్రతి రాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీలకు ఎన్నికలు వయోజన ఓటింగ్ ప్రాతిపదికపై జరపాలి. అనగా, భారత పౌరుడైన ప్రతి ఒక్క వ్యక్తి, నిర్ణయించిన తేదీకి 18 సంవత్సరాల కన్నా తక్కువ వయస్సు కానీ వారు ఆ ఎన్నికలకు ఓటరుగా నమోదుకు అర్హులు–ఏదైనా ప్రత్యేక కారణాలతో అనర్హులుగా ప్రకటించబడినవారు మినహాయించబడతారు.

ఆ తర్వాత, ఓటు హక్కును ప్రాథమిక హక్కు చేస్తూ సుప్రీంకోర్టు సార్వజనీనతను పటిష్టవంతం చేసింది.

అంతేగాక, బలమైన, స్వతంత్ర ఎన్నికల కమిషన్‌ను రాజ్యాంగం ఏర్పాటు చేసింది. దాన్ని రాజకీయ పార్టీలు, ఎగ్జిక్యూటివ్ ప్రభావం నుంచి బయటకు తెచ్చింది. అందరికీ సమాన స్థాయి అవకాశాలతో స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికల నిర్వహణకు ఇది అవసరం. తదనుగుణంగా ఆర్టికల్ 324 ఇలా చెప్పింది: ''ఓటరు జాబితాల తయారీపై పర్యవేక్షణ, దిశానిర్దేశన, నియంత్రణ; ఈ రాజ్యాంగం కింద పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీల ఎన్నికలు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల నిర్వహణ బాధ్యత ఎన్నికల కమిషన్‌ది. ఎన్నికల కమిషన్ ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్‌తో, రాష్ట్రపతి ఎప్పటికప్పుడు నిర్ణయించే సంఖ్య ప్రకారం ఇతర ఎలక్షన్ కమిషనర్లతో కూడి ఉంటుంది. పార్లమెంట్ ఆమోదించే చట్టం ప్రకారం రాష్ట్రపతి వారి నియామకాలు చేస్తారు''.

ఎన్నికల కమిషనర్లు, ప్రాంతీయ కమిషనర్ల సర్వీస్ నియమాలు, పదవీకాలం రాష్ట్రపతి పదవిలాగా ఉంటాయి. సుప్రీంకోర్ట్ జడ్జిని తొలగించే పద్ధతులు, కారణాలను పోలిన పద్ధతిలే ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్‌ను తొలగించడానికి అవసరం. అలాగే ఇతర ఎలక్షన్ కమిషనర్లు లేదా ప్రాంతీయ కమిషనర్లను ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్ సిఫారసుపై తప్ప తొలగించడానికి వీల్లేదు.

రాజ్యాంగ చట్రం సార్వజనీనతను వక్కాణిస్తున్నట్లు సంపూర్ణంగా తేటతెల్లమవుతున్నది. పౌరసత్వం కలిగి ఉండకపోవడం ఒక్కటే మినహాయింపు అయితే అర్హతను నిర్ధారించే బాధ్యత ఎన్నికల కమిషన్‌ది కాదు. ఎన్నికల కమిషన్ ఆరంభం నుంచీ, మొదట ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిన రెండు ప్రాథమిక సూత్రాల ప్రకారం పని చేస్తున్నది: (1) ఎన్నికలు సార్వజనీనతను హామీయివ్వాలి. (2) ఎన్నికల జాబితాలో చేర్చబడే బాధ్యత వ్యక్తిగత పౌరునిపై మాత్రమే ఉండదు.

అయితే ఇప్పుడు పెద్ద వివాదం తలెత్తింది. దాని వ్రేళ్ళు ప్రభుత్వ నూతన విధాన చొరవల్లో ఉంది–పౌరసత్వ సవరణ చట్టంతో (సిఎఎ) మొదలై, నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్ (ఎన్ఆర్‌సి) దాకా వచ్చింది. సిఎఎ పూర్తిగా విభజన పూర్వకమైందిగా రుజువైంది. మత గుర్తింపు ప్రాతిపదికపై వివక్షపూర్వకమైందిగా విస్తృతంగా విమర్శలకు గురైంది. చట్టం ఆమోదించబడినా, నోటిఫై చేయలేదు. ఎన్ఆర్‌సి క్రమం కూడా నిలిచిపోయింది. ఈ రెండు చర్యలను వ్యతిరేకించడంలో ఉన్న మూలాంశం అవి రాజ్యాంగంలో పొందుపరిచిన సర్వసామాన్య, సమాన పౌరసత్వమనే ప్రాథమిక భావనను అవి ఉల్లంఘిస్తున్నాయనే ఆందోళన.

ఆర్ఎస్ఎస్ చారిత్రక సందర్భాన్ని, పాత్రను చూడడం అవసరం. ఆర్ఎస్ఎస్ ప్రారంభం నుంచీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక, లౌకిక రిపబ్లిక్‌ను ఆమోదించడానికి తిరస్కరించింది. హిందూ దేశం అనే హిందూ జాతీయవాద భావజాలంలో వేళ్లునుకుని ఉన్న ఆర్ఎస్ఎస్ పాకిస్థాన్ ఇస్లామిక్ రాజ్యం ఏర్పాటుకు కారణమైన ఇస్లామిక్ జాతీయవాదానికి ప్రతిరూపం. మత గుర్తింపుపై ఆధారపడిన 'జాతీయత, రాజ్యం' అనే దార్శనికతలు రెండూ కూడా 'విభజించు–పాలించు అనే బ్రిటిష్ వలస పాలన విధానం నుంచి ప్రత్యక్షంగా ఉద్భవించాయి. భారతదేశ గత చరిత్రను పూర్తిగా హిందువులు–ముస్లింల మధ్య సంఘర్షణగా బ్రిటిష్ వలస చరిత్రకారులు కథనాలు సృష్టించారు. ఇది చరిత్రను వక్రీకరించింది. మత గుర్తింపులతో బయలుదేరిన జాతీయవాదాలు బలపడ్డాయి, అంతిమంగా దేశ విభజనకు దారితీసాయి. దాని ఫలితం–భారత స్వాతంత్ర్య ప్రాముఖ్యతను తక్కువ చేయటం, గాయాన్ని గెలుకుతూ ఉండటం.

ఈ విభజనవాద ఎజెండాను వెనక్కు మళ్లించాల్సిన బాధ్యత రాజ్యాంగ నిర్మాతలపై ఉంది. అయితే 78 సంవత్సరాల స్వాతంత్ర్యం తదుపరి కూడా, ఆర్ఎస్ఎస్, ప్రజాతంత్ర, లౌకిక రిపబ్లిక్‌కు బదులుగా హిందూ రాష్ట్ర అనే తన సంకుచిత పిడివాద, ఫాసిస్టు దృష్టిని అనుసరించటం కొనసాగిస్తున్నది. అటువంటి విషపు దృష్టి కారణంగానే ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన కేరళ గవర్నర్ ఆగస్టు 14న 'దేశ విభజన దినం' అధికారికంగా పాటించాలని ఆదేశాలిచ్చారు.


ఈ రోజున, ఆర్ఎస్ఎస్ ప్రస్తుత ప్రభుత్వాన్ని నడుపుతున్న కార్పొరేట్– మతోన్మాద బ్రహ్మముడి అగ్రభాగాన ఉంది. స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థలను– బాహాటంగా లేక లోపాయికారిగా– ధ్వంసం చేయాలని ప్రయత్నిస్తున్న నయా –ఫాసిస్టు ధోరణులను అది నీరు పోసి పెంచుతూంది. బిహార్‌లో ఓట్ల సమగ్ర రివిజన్‌లో ఓటు హక్కుతో పౌరసత్వం సమస్యను సంధానించేందుకు ఎన్నికల కమిషన్ చేస్తున్న లోపాయికారి ప్రయత్నం ఇక్కడ గమనించదగింది. దీన్ని దేశమంతటికీ విస్తరించాలని అది తలపెట్టింది.

అందువల్ల, ఈ స్వాతంత్ర్య దినోత్సవాన మనం పౌరసత్వం సమర్థనతో; 'సర్వసాధారణ, సమాన పౌరసత్వ' సూత్రం సమర్థనతో; ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం, మన 'భిన్నత్వంలో ఏకత్వం' సమర్థనతో వేడుక జరుపుకోవాలి. ఈ స్వాతంత్ర్య దినోత్సవాన ఇది మన రణన్నినాదం కావాలి.

(ఐపిఎ సర్వీస్)

# ధర్మస్థలమా! శ్మశానమా!

కర్ణాటకలోని ధర్మస్థల మంజునాథ స్వామి దర్శనం... భక్తులు అదృశ్యమై అస్థిపంజరాలుగా మారడం అంతుచిక్కని మిస్టరీ, ఇటీవలనే సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. సినిమా ఫక్కీలో జరుగుతున్న దేవాలయ ట్రస్టీ బోర్డు దారుణాల గుట్టు రట్టు చేసి మంత్రులైనా ఎంత పెద్ద హోదాలో ఉండిన వారైనా వారు చేసిన నేరాలకు తగిన కఠినశిక్ష పడాల్సిందే. ఇది ఒక మతానికే సంబందించిన అదిగాక మానవత్వానికి సంబంధించిన అంశంగా పరిగణించాలి. ఈ సంఘటన ప్రభుత్వానికి విసిరిన పెద్ద సవాల్. అసహజ మరణాల గురించి ఆరా తీస్తుంటే అన్ని శక్తులు కల్సి పని చేసి ఉండవచ్చు అన్న సందేహం బలంగా ఉంది. పుణ్యస్థలానికి వచ్చిన వందల మంది పురుషులు మహిళలు కనపడకుండా పోయి ధర్మ స్థల పరిసర ప్రాంతాలలో శవాలుగా మారడం మానవాళి మనుగడకే ముప్పు. ఇదంతా చూస్తుంటే డ్రగ్స్ మత్తుకన్న మతం మత్తుతో మనిషన్న వాడు మాయమై పోతున్నాడు అన్నది నగ్న సత్యం. ఇది హిందూ సంస్కృతి సంప్రదాయంపై చేసిన విమర్శగా భావించరాదు. మనిషి మనిషిలా బతకాలి అన్నదే మనిషన్న వాడు కోరుకున్నది. భక్తి తొక్కిసలాటలో మానవత్వం నలిగిపోతుంది. అగ్నికి ఆజ్యం పోసినట్లు కాషాయ వస్త్రధారులు కట్టుకథల ప్రవచనాలతో ప్రజలను మోసగించి వ్యాపారాలు చేస్తున్నారు. హిందూ సనాతన ధర్మం పేరిట అశాస్త్రీయ పద్ధతులతో జనాలను తప్పుడు దారి పట్టిస్తున్నారు. దానికి మన పాలకులు వంత పాడుతున్నారు. ఇదీ ఒక ప్రజాస్వామ్య పరిపాలనేనా? అన్పిస్తుంది ప్రార్థనా మందిరాలు దుఃఖానికి నిలయాలుగా మారినవి. ఇది ప్రతి రోజు సోషల్ మీడియాలో చక్కర్లు గొట్టే దృశ్యాలే మరి! పురాణాల లాగ కట్టు కథలు అనుకునేరు సుమీ! ధర్మస్థలిలో చాలా కాలం నుండి లెక్కలేనన్ని మృతదేహాలను పూడ్చి పెట్టినట్లు ఓ పారిశుధ్య కార్మికుడు దక్షిణ కన్నడ జిల్లా ఎస్పీ అరుణ్‌కు జూలై రెండోవారంలో రాసిన ఓ లేఖ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ''తనచేత ఆ పనులు చేయించిన కొందరు వ్యక్తులు తమ కుటుంబానికి చెందిన యువతి పైనే అఘాయిత్యానికి పాల్పడడంతో బెదిరిపోయి ఆ ప్రాంతం వదిలి పారిపోయినట్టు ఆ పారిశుధ్య కార్మికుడు చెప్పినట్లు వార్తలు వినబడుతున్నాయి. తనకు రక్షణ కల్పిస్తే అన్ని నిజాలు బయటపెడతా అంటూ అతడు తన లేఖలో స్పష్టంగా



రాయడంతో ప్రభుత్వం వెంటనే స్పందించి జులై 19న నలుగురు సీనియర్ ఐపిఎస్‌లతో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఆ కార్మికుడు ఇచ్చిన కొన్ని ఆధారాలతో 13పాయింట్‌లను గుర్తించి తవ్వడంతో జూలై 30న ఒక పాయింట్ వద్ద తవ్వుతుండగా ఒక అస్తి పంజరం అవశేషాలు పాక్షికంగా బయటపడినట్లు సమాచారం. మరోచోట మహిళ అవశేషాలు కనిపించాయని చెప్పడం ఆశ్చర్యానికి గురిచేసింది ఇంతకు ఆ అపరిచిత వ్యక్తి ఎవరు? రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు ఉన్నాయి? తెర వెనుక ఉండి మనుషులను మింగుతున్న ఆ అపరిచిత వ్యక్తి ఎవరు? ఆ మానవ మృగాలను రచ్చకీడువాలి. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ వీరేంద్ర హెగ్డే ఐదు దశాబ్దాలుగా ఆలయ ధర్మాధికారిగా ఉంటున్నారని వార్తలు వచ్చినాయి. రాజ్యసభ సభ్యుడు ఉండి కూడా ఎందుకు ఈ ఘోరాలకు కళ్ళెం వేయడం లేదు. గత పదేళ్లలో ధర్మస్థలం చుట్టు పక్కల 450 మందికి పైగా అదృశ్యమైనట్లు పోలీస్ లెక్కలు చెబుతున్నాయి. అక్కడి స్థానికులు కూడా దీన్ని బలపరిచారు. నేత్రావతి ఇసుక పాయల్లో కలిసిపోయిన శరీరాలు ఎన్నెన్నో. మంజునాథ ఆలయానికి సంబంధించిన వ్యక్తులే ఈ అదృశ్య మరణాల వెనుక ఉన్నారని అందుకే తాను అక్కడినుండి పారిపోయానని పారిశుధ్య కార్మికుడు చెప్పడంతో అక్కడ ఏమి జరుగుతుందో తెలుసు కోవాలనే ఆరాటం భక్తులలో స్థానికులలో మెండుగా ఉంది. ఈ అపరిచిత వ్యక్తుల బండారం బయటపడితే గ్రామం నుండి ఢిల్లీ దాకా ట్రస్టీ బోర్డు, వారికి అండగా నిలిచిన ప్రజా ప్రతినిధుల పునాదులు కదలనున్నాయి. పాతికేళ్లుగా ఎవరు తొక్కిపెడుతున్నారు? ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారు? అన్న విషయం తెలియాలి. అసహజ మరణాలకు సంబంధించిన ఆరోపణలు 2015లో వస్తే రాష్ట్ర ప్రభుత్వం 'ఉగ్రప్ప' కమిటీని ఏర్పాటు చేసింది. ఆ నివేదిక ప్రకారం 300 మంది పురుషులు మహిళలు మరి కొందరు బాలలు అసహజ మరణాలకు గురి అయినారని కమిటీ తెలియచేసినప్పటికి చర్యలు మృగ్యం దీని వెనుకాల పెద్దల హస్తం ఉందని తెలుస్తుంది. మరో విషయం ఏమంటే ఈ అసహజ మరణాల లో డాక్టర్లు జర్నలిస్టులు, కూడా ఉండడం విశేషం. సిట్ దర్యాప్తు బృందం కూడా నీరు గారి పోయే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.ఈ దారుణాల మిస్టరీ తేలక పోతే ధర్మ స్థల చరిత్ర అధర్మస్థలంగా మిగిలిపోయే ప్రమాదం ఉందని భక్తులు వాపోతున్నారు.

లేఖ

– పూసల సత్యనారాయణ

భూగోళాన్ని చుట్టేస్తున్న

# గాలి కాలుష్య మబ్బులు

ప్రపంచాన్ని కలుషిత గాలి చుట్టేసింది. విశ్వ మానవాళి ఊపిరితిత్తులు మసిబారుతున్నాయి. ప్రపంచమే ఊపిరి బిగబట్టి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతోంది. ముఖ్యంగా పట్టణాల్లో గాలి విషతుల్యం అవుతున్నది. ఏ దేశం చూసినా ఏ మున్నది గర్వకారణం, సమస్త దేశాలు గాలి కాలుష్య నరక కూపం. నగరవాసుల జీవితం గాల్లో దీపమైంది. బయట పని చేస్తేనే రెండు పూటల ముద్ద దొరుకుతుందని, బయటకు వెళితే మరణం దరిచేరే ప్రమాదపు అంచున బతుకుతున్నామని నగరవాసులు వాపోతున్నారు. గాలి కాలుష్య కూపంలో జీవిస్తున్న నగరవాసులకు అనారోగ్యాలు, అకాల మరణాలు సర్వసాధారణం అయ్యాయి. పిఎమ్2.5 కాలుష్యానికి గురైన పట్టణవాసులకు గుండె జబ్బులు, అస్తమా, క్యాన్సర్, స్ట్రోక్, ఊపిరితిత్తుల సమస్యలతో పాటు పిల్లల్లో మానసిక అనారోగ్యాలు కలుగుతున్నాయి.



ప్రపంచంలోనే అత్యంత కాలుష్య దేశంగా బంగ్లాదేశ్ (సగటు పిఎమ్2.5 గాఢత 79.9 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్) నిలుస్తున్నది. తరువాత స్థానాల్లో పాకిస్తాన్(సగటు పిఎం2.5 విలువ 73.7), ఇండియా(54.4), తజకిస్థాన్ (49.0), బుర్కినా ఫాసో(46.6), ఇరాక్(43.8), యూఏఈ (43.0), నేపాల్(42.4) లాంటి దేశాలు కాలుషిత ప్రాంతాలుగా పేరు తెచ్చుకుంటున్నాయి. అత్యంత కలుషిత ప్రాంతాలుగా పేరొందిన దేశాలు సత్వరమే కాలుష్య కట్టడి చర్యలు తీసుకోవాలని, లేని యెడల ప్రజల జీవితకాలం తగ్గుతుందని, ప్రజారోగ్యం మంటగలుస్తుణదవి నిపుణులు సూచిస్తున్నారు.

### ప్రపంచ అత్యంత కలుషిత నగరాలు

2024 నవంబర్ 29 వివాహ ప్రకారం అత్యంత కలుషిత నగరాల జాబితాలో లాహోర్(పాకిస్థాన్), ఢిల్లీ(భారత్), ఢాకా(బంగ్లాదేశ్), హనోయ్(వియత్నామ్), కోల్‌కతా(భారత్), కాట్మండూ(నేపాల్), దుబాయ్ (యూఏఈ), జకార్తా(ఇండోనేషియా), సరజెవో(బోస్నియా), కరాచీ (పాకిస్థాన్) పట్టణాలు చోటు దక్కించుకున్నాయి.

### ప్రపంచ అత్యల్ప కలుషిత పట్టణాలు

ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్ వివరాల ప్రకారం 2024 నవంబర్ 21న ప్రపంచంతో అత్యంత కాలుషిత నగరాల జాబితాలో బ్రసెల్(బ్రెజిల్), రోమ్(ఇటలీ), స్కోప్జే(నార్త్ మెసిడోనియా), వాంకోవర్(కెనడా), లైయాన్(ఫ్రాన్స్), కీవ్(ఉక్రెయిన్), మిన్నిపోలీస్(యూఎస్ఏ), సిడ్నీ(ఆస్ట్రేలియా), చికాగో(యూఎస్ఏ), టొరొంటో(కెనడా)లు చోటు దక్కించుకున్నాయి.

### అత్యంత కలుషిత భారత నగరాలు

సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం నవంబర్ తివరి వారంలో అత్యంత కాలుష్య నగరంగా దేశ రాజధాని న్యూఢిల్లీ కీర్తి గడిస్తున్నది. దాని తర్వాత స్థానాల్లో హాజీపూర్, చర్కీ ధద్రీ, హిస్సార్, సింగ్రౌలీ, భివానీ, రోహతక్ పట్టణాలులు నిలిచాయి. ఢిల్లీలో ప్రతి ఏట దాదాపు 12 శాతం మరణాలకు కారణం గాలి కాలుష్యాన్ని తేలింది.

### భారత్‌లో అత్యల్పంగా నమోదవుతున్న కలుషిత నగరాలు

సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం 2024 నవంబర్ 26న అత్యంత శుద్ధ గాలిని అందించే నగరాల జాబితాలో మదికెరీ(కర్నాటక), ఐజ్వాల్(మిజోరామ్), విజయపురి (కర్నాటక), కన్నూర్(కేరళ), షిల్లాంగ్(మేఘాలయా), చమరజనగర్(కర్నాటక), బాల్కోట్(కర్నాటక), కలబురగీ(కర్నాటక), నాగావ్(అస్సాం), కోలార్(కర్నాటక) నగరాలు తొలి 10 స్థానాలు దక్కించుకున్నాయి.

# ఆదివాసీ యోధుడు రాంజీ గోండు

మన దేశం కోసం ప్రాణాలను అర్పించిన అసంఖ్యాక వీరుల త్యాగాలను మనం గుర్తు చేసుకోవడం మనందరి బాధ్యత. అయితే, మన చరిత్ర పుటల్లో పేర్లు కనుమరుగై, అజ్ఞాతంగా మిగిలిపోయిన పోరాట యోధులు ఎందరో ఉన్నారు. వారిలో ఒకరు, బ్రిటిష్ మరియు నిజాం పాలకుల నిరంకుశత్వాన్ని ధైర్యంగా ఎదిరించి పోరాడిన ఆదివాసీ యోధుడు రాంజీ గోండు. ఆయన పోరాటం కేవలం ఒక రాజు చేసిన తిరుగుబాటు కాదు, అది తమ హక్కుల కోసం, తమ భూమి కోసం, తమ ఆత్మగౌరవం కోసం ఒక తెగ చేసిన వీరోచిత పోరాటం. రాంజీ గోండు సాహసం, ఆయన అనుచరుల త్యాగం మనకు స్ఫూర్తినిచ్చే ఒక మహోన్నత గాథ. ఇది మనకు స్వరాజ్యం ఎలా వచ్చిందో గుర్తు చేస్తుంది. చరిత్రలో నిక్షిప్తమై ఉన్న ఈ వీరుల గాథలను వెలికి తీసి, భావితరాలకు తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉంది. రాంజీ గోండు వంటి యోధుల త్యాగాలను స్మరించుకోవడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి.

### గోండుల పాలన.. ఒక సుదీర్ఘ చరిత్ర

గోండు తెగలు కేవలం ఆదివాసీ సమూహాలు మాత్రమే కాదు, వారు ఒకప్పుడు బలమైన రాజ్యాలను పాలించారు. మధ్య భారతదేశంలోని మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలలో నివసించిన గోండులు, గోండ్వానా అనే శక్తివంతమైన రాజ్యాన్ని స్థాపించారు. ఈ రాజ్యం క్రీ.శ. 1240 నుండి 1750 వరకు, సుమారు ఐదు వందల సంవత్సరాల పాటు కొనసాగింది. అయితే, భారతదేశంలో బ్రిటిష్ పాలన మొదలైన తర్వాత, ఈ గోండు రాజ్యాలు కూడా వారి ఆధిపత్యంలోకి వచ్చాయి. ఆ తరువాత, దేవో గాం సంధి ఫలితంగా, ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ వంటి ముఖ్యమైన ప్రాంతాలు నిజాం రాష్ట్రంలో విలీనమయ్యాయి. ఇది గోండుల పాలనా స్వయంప్రతిపత్తిని దెబ్బతీసి, ఆంగ్లేయులు మరియు నిజాంల నిరంకుశ పాలనకు దారి తీసింది.

### రాంజీ గోండు తిరుగుబాటు.. బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాటం

1860ల ప్రాంతంలో, జనగాం (నేటి ఆసిఫాబాద్) ప్రాంతానికి పాలకుడిగా ఉన్న రాంజీ గోండు, బ్రిటిష్, నిజాంల అన్యాయాలను చూసి మౌనంగా ఉండలేకపోయారు. తెల్లదొరలు ఆదివాసులను బలవంతంగా వెట్టిచాకిరి చేయించుకొని, వారికి ఎలాంటి ప్రతిఫలం ఇవ్వకుండా మోసం చేసేవారు. దీనిని గమనించిన రాంజీ, ఈ దురాగతాలను తీవ్రంగా వ్యతిరేకించారు. గోండు గిరిజనులు పడుతున్న కష్టాలను చూసి సహనం కోల్పోయిన రాంజీ, బ్రిటిష్ పాలకులను హెచ్చరించారు. ఈ హెచ్చరికతో ఆగ్రహించిన తెల్లదొరలు, నిజాం సహకారంతో రాంజీ రాజ్యంపై దాడి చేశారు. ఈ పోరాటంలో రాంజీకి మద్దతుగా గోండు, నాయక పోడు, కోలం, కోయ, మన్నెవార్, తోటి, ప్రధాన్, చెంచు, అంద్ వంటి వివిధ తెగలకు చెందిన వేలాది వీరులు ఒక్క తాటిపై నిలబడి పోరాడారు. చివరకు, రాంజీ గోండుతో సహా ఆయన అనుచరులను బంధించి నిర్మల్‌కు తరలించారు.



### వెయ్యి ఉరుల మర్రి త్యాగానికి ప్రతీక

నిర్మల్ పట్టణంలోని ఎల్లాపెల్లి రోడ్డులో ఉన్న ఒక పురాతన మర్రిచెట్టు, రాంజీ గోండు పోరాటానికి నిశ్శబ్ద సాక్షిగా నిలిచింది. 1860 ఏప్రిల్ 9న, బ్రిటిష్ సైన్యాలు రాంజీ గోండుతో సహా ఆయన వెయ్యి మంది వీరులను ఈ మర్రిచెట్టుకు ఉరితీశారు. ఆధునిక ఆయుధాలు లేని ఆదివాసీ వీరులు, బ్రిటిష్ వారి క్రూరత్వానికి, కుట్రలకు బలయ్యారు. మాతృభూమి కోసం చిరునవ్వుతో ప్రాణాలను అర్పించిన ఆ వీరుల త్యాగం తర్వాతి తరాల స్వాతంత్ర్య సమర యోధులకు గొప్ప స్ఫూర్తినిచ్చింది. అందుకే ఈ చెట్టుకు 'వెయ్యి ఉరుల మర్రి' లేదా 'గోండుల మర్రి' అని పేరు వచ్చింది. దురదృష్టవశాత్తు, రాంజీ గోండు వంటి అరుదైన యోధుల చరిత్ర ఇప్పటికీ చాలామందికి తెలియదు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, మనం ఆయన వంటి ఆదివాసీ పోరాట యోధులను పూజించాల్సిన అవసరం ఉంది. నిర్మల్ జిల్లా కేంద్రంలో సుమారు 5 ఎకరాల్లో ఒక మ్యూజియం ఏర్పాటు చేసి, ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలతో పాటు రాంజీ గోండు వీరోచిత చరిత్రకు పునర్జీవనం తీసుకురావాలి. వారి త్యాగాలను స్మరించుకోవడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి.

– వెంకగారి భూమయ్య
9848559863

## విద్యార్థులకు టై, బెల్ట్‌లు పంపిణీ



ప్రజాపక్షం/వీపనగండ్ల : మండల పరిధిలోని కల్వరాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ చేశారు. బత్తుల విజయ్ కుమార్, బత్తుల రమేష్ ఉపాధ్యాయుల తల్లిదండ్రులైన రామచంద్రమ్మ శివన్న జ్ఞాపకార్థం రూ. 7వేల విలువ చేసే టై, బెల్ట్ , బ్యాడ్జీలను ఖచ్చితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సింహ, కల్వరాల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వీపనగండ్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాశ్, కల్వరాల ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సుక్క శేఖర్, ఉపాధ్యాయినిలు శ్రీలత, పూర్ణిమ ఉన్నారు.

## గండ్లను నాణ్యతగా పూడ్చండి



ప్రజాపక్షం/వెల్దండ : వరద ఉధృతికి కేఎల్ఐడి82కాల్వకు గండ్లు పడటంతో నాణ్యతగా గండ్లను పూడ్చాలని ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశించారు. ఇటీవలే మండల పరిధిలోని లచ్చపురంవద్ద గండి పడింది దీంతో అధికారులు గత మూడురోజుల నుండి గండిని పూడుస్తున్నారు. గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి కేఎల్ఐని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గండిని ఎలా పూడుస్తున్నారని పరిశీలించి, నాణ్యతగా పూడ్చాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట తాలుకా కిసాన్‌జిల్లా అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, ఇరిగేషన్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల్లో సిపిఐకి వందేళ్ల చరిత్ర



ప్రజాపక్షం/వనపర్తి టౌన్ : ప్రజా పోరాటాల్లో సిపిఐకి వందేళ్ల చరిత్ర ఉందని మరే రాజకీయ పార్టీకి ఇంత ఘన చరిత్ర లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. శ్రీరాం అన్నారు. గురువారం వనపర్తి సిపిఐ జిల్లా కార్యాలయం వద్ద సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను విడుదల చేసి మాట్లాడారు. ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లో 1925 డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భవించి స్వాతంత్య్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. సంపూర్ణ స్వాతంత్య్రం కావాలని పిలుపు నిచ్చిన తొలి పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. రాష్ట్రంలో సిపిఐ నిర్వహించిన తెలంగాణ సాహిద రైతాంగ పోరాటం ప్రపంచ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖిత తగ్గిందన్నారు. అంతటి చరిత్ర గల సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభలు మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలో ఈ నెల 19 నుంచి 22 వరకు జరుగుతుందని జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సీనియర్ నేత కళావతమ్మ , సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ , సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, చిన్న కురుమన్న, జయమ్మ, శిరీష, రాంబాబు, మహేష్, వంశీ, విష్ణు, జ్యోతి, మైబుసు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉపకేంద్రంలో డెంగీకేసు



ప్రజాపక్షం/బిజినేపల్లి : మండలపరిధిలోని పాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంపరిధిలోని గుడ్లనర్వ ఉపకేంద్రంనందు ఎన్ఎస్‌వన్ డెంగ్యూ పాజిటివ్ కేసు గుర్తించబడినందున గ్రామంలోని పాలెం స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు. పంచాయతీ కార్యదర్శి గెంటేలా సుబ్రహ్మణ్యం గ్రామ పంచాయతీ సిబ్బందిచే శానిటేషన్ కార్యక్రమం (బ్లీచింగ్‌ఫౌడర్ చల్లడం డ్రైనేజిలను పూర్తిగా శుభ్రపర్చడం చేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ వానాకాలంలో దోమలు విజృంభించి డెంగ్యూ ,మలేరియా, చికెన్‌గున్యావంటివ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఇంటిలోని పాడుపడిన రోళ్లు, ప్లాస్టిక్‌డబ్బాలు, డిస్పోజబుల్‌గ్లాసెస్ , పాతకుండలు, డ్రమ్ములు తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ గోవిందు, సుజాత, ఎఎన్‌ఎం విజయ, కృష్ణవేణి, ఆశవర్కర్లు, జ్యోతి, నాగేశ్వరి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ హైవే 44పై వరద నీరు చేరి ట్రాఫిక్ అంతరాయం



ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ : రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం శేర్‌పల్లి గ్రామ పరిధిలోని కోమటికుంట చెరువు అలుగు పారడంతో వరద నీరు శ్రీకృష్ణ ఉడిపి హోటల్ సమీపంలో నేషనల్ హైవే 44 మీదుగా ప్రవహించింది. ఈ కారణంగా కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి జోన్ VII జోగులాంబ డిఐజి ఎల్.ఎస్.చౌహాన్, ఐపిఎస్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ హుటాహుటిన చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, చెరువులు, కుంటలు నిండిపోతున్నాయి. అలుగు వల్ల ట్రాఫిక్ అంతరాయం జరగకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా నేషనల్ హైవే వంటి రద్దీ మార్గాలపై నిరంతర నిఘా ఉంచి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ డి.జానకి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్, మహబూబ్‌నగర్ రూరల్ సిఐ గాంధీ నాయక్, భూత్పూర్ ఎస్ఐ చంద్రశేఖర్, నేషనల్ హైవే అథారిటీ అధికారులు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వరద ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి

### సహాయక చర్యలపై సమీక్ష



ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ : జిల్లాలో బుధవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా ప్రభావితమైన వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ డి.జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ గురువారం పరిశీలించారు. భారీ వర్షం కారణంగా మినీ ట్యాంకు బండ్ అలుగుపారి జడ్చర్ల ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్డుపైకి వరద నీరు వచ్చిన ప్రాంతాన్ని భూత్పూర్ మండలం శేరిపల్లి వద్ద నేషనల్ హైవే పై కోమటికుంట చెరువు వర్షం నీటికి అలుగు పారి రోడ్డుపైకి ప్రవహించిన ప్రాంతాలను సందర్శించారు. అక్కడ అధికారులతో పరిస్థితిని సమీక్షించి వరద నీరు తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాలతో ఆయా శాఖల అధికారులు వరద నీరు తొలగించారు. తర్వాత జిల్లా కలెక్టర్ అమర్ రాజా కంపెనీకి వెళ్లే తెగిన రోడ్డును పరిశీలించారు. రోడ్డుకు తక్షణం మరమ్మత్తు చేపట్టి దారి క్లియర్ చేయాలని టిజిఐఐసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో టీజీ ఐఐసి అధికారులు తక్షణ మరమ్మతు చర్యలు చేపట్టారు.



## పొంగిపొర్లుతున్న వాగులు వంకలు...

ప్రజాపక్షం/కొత్తపల్లి/మద్దూర్ : బుధవారం రాత్రి కురిసిన వర్షానికి కోత్తపల్లి మద్దూర్ మండలంలో గురువారం రోజు వాగులు పొంగిపొర్లుతున్నాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి మద్దూర్ మండలంలో వాగు పరిసరాల్లో వరద పరిస్థితులను మద్దూర్ యస్సై విజయ్‌కుమార్‌తో కలిసి డిఎస్పి లింగయ్య పరిశీలించారు. మండల పరిధిలోని మద్దూర్ నుండి నిడ్జింత ప్రదాన రోడ్డులో వాగు ప్రవహిస్తు ఉండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే భూనిడ్ కొత్తపల్లి మధ్యలో తాత్కాలికంగా నిర్మించిన మట్టి వంతెన తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. భూనిడ్ మద్దూర్ మధ్య వాగు కూడా ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే లింగల్‌చెడ్ దగ్గర పెద్దవాగు బ్రిడ్జిని ఆనుకొని ప్రవహించడంతో ప్రజలు చూసి వేళ్తున్నారు.

# గురుకులంలో ఘనంగా వనమహోత్సవం

### విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం పర్ణిక రెడ్డి



ప్రజాపక్షం/ధన్వాడ : నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కొండాపూర్ గిరిజన బాలుర గురుకులంలో గురువారం వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ ఎం. రాజారాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం పర్ణిక రెడ్డి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పేరుతో వనమహోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. అందుల భాగంగా తన నియోజకర్గ అందులో భాగంగా తన నియోజకవర్గ పరిధిలో ఎనిమిది లక్షల మొక్కలను నాటుతున్నట్టు చెప్పారు. విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా గురుకులం ప్రిన్సిపల్ రాజారాం మాట్లాడుతూ తమ గురుకులంలో 650 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. మొక్కలు నాటిన విద్యార్థులు దత్తత తీసుకొని ప్రతిరోజు వాటిని సంరక్షిస్తారని చెప్పారు గురుకులంలో నెలకొన్న కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో ఫోటో దిగి వారిని ఉత్సాపరిచారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ, డిఎఫ్ఓ, డీఈఓ ఇతర అధికారులు గురుకులం అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధితులకు సరుకులు పంపిణీ



ప్రజాపక్షం/జడ్చర్ల: జడ్చర్ల మున్సిపాలిటీ 17వ వార్డులో భారీ వర్షానికి ముగ్గురి ఇండ్లు కూలిపోయిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే జానంపల్లి అనిరుధ్‌రెడ్డికి, మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, నర్సింలు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ స్పందించి పైఅధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత నర్సింలు బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి అత్యవసరంగా కావలసిన బియ్యం, కిరాణం సరుకులు అందించి ధైర్యం చెప్పారు. కూలిపోయిన ఇళ్లను పరిశీలించిన పుష్పలత నర్సింలు, ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలంటూ ఎమ్మార్వోతో మాట్లాడారు. అలాగే వర్షం వల్ల కొట్టుకుపోయిన 15 ట్రాక్టర్ల ఇసుకను ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే వారికి ఉచితంగా అందించాలనే సూచించారు. బాధితులు కోనేటి కుటుంబం పట్ల ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని, పుష్పలత ని అప్యాయంగా పలకరించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జానంపల్లి అనిరుధ్‌రెడ్డి మరియు మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నర్సింలు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కుంగిపోయిన రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ : రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపిందని, అందువలన ప్రజలు ఈరెండు మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు సూచించారు. నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాలకు దివిటిపల్లి రైల్వే స్టేషన్ వద్ద గల చెరువులోని నీరు రోడ్డు పైన పొంగిపొర్లడంతో రోడ్డు కుంగిపోవడం వలన రెండు డివిజన్ల మధ్య రాకపోకలు ఆగిపోయాయి. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యేకి సమాచారం ఇవ్వడంతో ఆయన వెంటనే దివిటిపల్లి చేరుకుని దివిటిపల్లి, ఎదిర, డివిజన్‌ల మధ్య కుంగిపోయిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఆర్‌అండ్‌బి అధికారులతో మాట్లాడి రాకపోకలు సాగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అనంతరం అమరరాజా బ్యాటరీ కంపెనీ వద్ద బస్సు బోల్తాపడి ఎస్వీఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఆయన పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ రామిరెడ్డితో మాట్లాడి బాధితులు త్వరగా కోలుకునేలా వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖద్రి, నాయకులు మాజీ కౌన్సిలర్ రామాంజనేయులు, అంజద్, అనుప ఆంజనేయులు, సిరిగిరి మురళీధర్, కోస్గి శివప్రసాద్ రెడ్డి, జేసిఆర్, రామకృష్ణ, మెట్టుకాడి ప్రభాకర్, చర్ల శ్రీనివాసులు, తుప్పలి ఆంజనేయులు, చిన్న పాల్గొన్నారు.

## నెలాఖరునుంచే జడ్చర్లలో వరద కాల్వల నిర్మాణం



### ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్పష్టీకరణ

ప్రజాపక్షం/జడ్చర్ల: భారీ వర్షాలు కురుస్తున్న ఈ తరుణంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జడ్చర్ల ఎమ్మెల్యే జానంపల్లి అనిరుధ్‌రెడ్డి కోరారు. జడ్చర్ల పట్టణంలో వరద నీటి కాల్వల నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వచ్చే ఏడాది లోపుగా ఈ కాల్వల నిర్మాణం కూడా పూర్తి చేసి రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా చూస్తామని చెప్పారు. నియోజకవర్గంలో వర్షాకాలంలో వాగులు ప్రమాదకరంగా ప్రవహించే తొమ్మిది ప్రాంతాల్లో వంతెనలనిర్మాణాన్ని కూడా వచ్చే ఏడాదిలో పూర్తి చేయిస్తామని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తూ జనజీవనం అస్తవ్యస్తమౌతున్న నేపథ్యంలో గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుద్‌రెడ్డి ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటుగా వాన నీటి కష్టాల నుంచి ప్రజలను రక్షించడానికి తీసుకుంటున్న చర్యలను గురించి వివరించారు. కాగా భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులకు అవసరమైన తాత్కాలిక, శాశ్విత మరమ్మత్తులు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు కూడా సిద్దం చేయాలని అనిరుధ్‌రెడ్డి సంబంధిత అధికారులను కోరారు.

# స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### కలెక్టర్ సిక్తా పట్నాయక్



ప్రజాపక్షం/నారాయణపేట్ : ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో స్వతంత్ర వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి గురువారం పరిశీలించారు. రానున్న 24 గంటలలో భారీ వర్షాలు ఉన్నందున స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లను చేయాలని, పరేడ్ మైదానంలో సాయుధ పోలీసుల కవాతును బాగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. వేడుకలను తిలకించడానికి వచ్చే అతిథులకు, విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేయాలని, స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.శ్రీను, అదనపు ఎస్పీ యండి, రియాజ్ హుల్ హక్, ఆర్.డి.ఓ. రాంచందర్, డిఎస్పి, సిఐ శివ శంకర్, ఆర్ఐ నరసింహ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ధన్వాడ మండలం కంసానిపల్లి నుండి యమునానిపల్లె పాత పల్లి వాగు లను ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రజలు ఎలాంటి భయాలకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆగస్టు 17 వరకు ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా వర్షాల వల్ల భారీగా ఉప్పొంగుతున్న వాగును అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. రాంచందర్ ఎంపీడీవో, తహసిల్దార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా అడిగితే రాహుల్‌గాంధీపై పోలీసు కేసులు

### దేశంలో బిజెపి నియంత పాలన, ప్రజాస్వామ్యంపై దాడి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం : ఈ దేశ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఓటరు జాబితాలో జరిగిన అవకతవకలు, ప్రజలకు ఓటరు జాబితా సాఫ్ట్‌కాపీ అందుబాటులో ఉంచాలని అడిగినందుకు ఆయనపై పోలీసు కేసులు నమోదు చేస్తున్నారని అందుకు నిరసనగా ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏఐసిసి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బతికి ఉన్నవారిని చనిపోయినట్లుగా, ఉన్న ఓటర్లను లేనట్లుగా చూపిన ఓటరు లిస్ట్ పై సమగ్ర దర్యాప్తు జరపాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని తెలిపారు. ఎన్నికల కమిషన్ వ్యవహారం, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై వాస్తవాలు వివరించేందుకు దేశ వ్యాప్తంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడడం అంటే ఓటు హక్కును కాపాడుకోవడమే, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే అని డిప్యూటీ సీఎం వివరించారు. ఇవాళ దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి కూటమి ఏదో రకంగా రాజ్యాంగానికి తూట్లు పొడిచి నియంత పాలన ఈ దేశంలో తీసుకురావాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు. బిజెపి పాలన తీరు ప్రజాస్వామ్యంపై దాడి, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన, రాజ్యాంగ స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల కమిషన్ కేంద్రంలోని బిజెపికి లొంగిపోయి వాస్తవాలు బయటపెట్టడం లేదని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఈ దేశంలోని ప్రతి పౌరుడు ముందుకు రావాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి పార్టీ నేతలు కార్యకర్తలతో జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

# బిసి రిజర్వేషన్ల పెంపునకు 25న సత్యాగ్రహ దీక్ష



### రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

ప్రజాపక్షం/ఖైరతాబాద్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్టు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య తెలిపారు. గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన 14 బిసి సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశపరిచి, బిసి రిజర్వేషన్ల అమలుకు ప్రత్యామ్నాయ నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించి, రాజ్యాంగంలోని 246డి6టి6 ప్రకారం స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను పెంపునకు జీవో జారీ చేయాలని డిమాండ్‌చేశారు. రాజకీయ పార్టీలు సిద్ధాంతపరమైన విభేదాలతో వాస్తవాలు మాట్లాడకుండా రాజకీయ ఘర్షణ వైఖరితో కేంద్రాన్ని విమర్శిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఇది సరికాదన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బిసి బిల్లులు గవర్నర్ ఆమోదించడం కానీ, తిరస్కరించడం కానీ చేయలేదన్నారు. కోర్టులు కూడా బిసి రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ఉన్నాయనే వాదన కూడా వినపడుతుందని, అలా అయితే, దీనిపై న్యాయ పోరాటం చేయాల్సిందేనన్నారు. 42శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనిపక్షంలో యుద్ధం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశ్, బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి, నేతలు అనంతయ్య, పగిళ్ల సతీశ్, రాజేందర్, అనురాధ, పద్మ, శివ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరిట రూ.కోటి 40లక్షల టోకరా!

### నిందితులపై చర్యలకు బాధితుల డిమాండ్



ప్రజాపక్షం/ఖైరతాబాద్ : ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ఆధారిత ఉద్యోగాలిప్పిస్తామని నమ్మించి మోసం చేసి, రూ.కోటి 40లక్షలు కాజేసిన వారిపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, తమకు న్యాయం చేయాలని మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన బాధితులు కె.నాగరాజు, ఎన్.విజయ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగంలో జాయిన్ అయిన ఆరు నెలలకే పర్మినెంట్ చేస్తారని నమ్మబలికి, తప్పుడు ఆర్డర్ కాపీలిచ్చి తమను నిలువునా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ కరీంనగర్‌కు చెందిన బిజ్జిగిరి శ్రీనివాస్, అతని స్నేహితుడు అబ్బోజ్ శ్రీనివాస్, చెల్లెలు బిజ్జిగిరి శ్యామల ఆరోగ్యశాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నదని తెలిపారు. ఉద్యోగాలిస్తామని హైదరాబాద్‌లోని రాంగోపాల్‌పేటలోని సింధికాలనీలో అభ్యుదయ పబ్లికేషన్స్ పేరిట 2019 సెప్టెంబర్ నుంచి 2020 జనవరి వరకు 16 మందికి ఉద్యోగ శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఇది నమ్మిన తమ కుటుంబసభ్యులతో పాటు మరి కొంతమంది కలిసి ఇచ్చిన రూ.కోటి 40లక్షల నగదు వారి బ్యాంక్‌ల అకౌంట్‌లకు, కొంత శ్యామలకు ఇవ్వడమైందన్నారు. అప్పటిదాక ఉద్యోగాల కోసం ఆశగా ఎదురుచూస్తున్న తరుణంలో తమకిచ్చిన ఉద్యోగ ఆర్డర్ కాపీలు నకిలీవని తేలిందన్నారు. దీంతో మోసపోయామని గ్రహించిన తాము 2024 జూలై 5న రాంగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో వారిపై ఫిర్యాదు చేశామని, కానీ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తమను మోసం చేసిన వారిపై వివిధ పోలీస్‌స్టేషన్లలో కేసులున్నట్టు తెలిసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని నిందితులను పట్టుకొని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని తమకు న్యాయంచేయాలని వారు వేడుకొన్నారు.

## స్వల్పంగా తగ్గిన ఇన్ ఫ్లో



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్‌కు శ్రీశైలం నుంచి వస్తున్న ఇన్ ఫ్లో స్వల్పంగా తగ్గింది. దీంతో 26 గేట్లను 5 అడుగుల మేర పైకి లేపి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.నాగార్జునసాగర్ కు శ్రీశైలం నుంచి వస్తున్న ఇన్ ఫ్లో 172774 క్యూసెక్కులు అవుట్ ఫ్లో 237056 క్యూసెక్కులు. నాగార్జునసాగర్ రిజర్వాయర్ నీటిమట్టం 590 అడుగులకు 587.50 అడుగులు. నీటి నిల్వ312.0450టీఎంసీలకు 305.8030 టీఎంసీలుగా ఉన్నది. కుడి, ఎడమ కాలువల నుంచి నీటి విడుదలను కొనసాగిస్తూ ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేపడుతున్నారు.

## ప్రతీ ఇంటికీ వెళ్లి ఫీవర్ సర్వే , డ్రైడే

**ప్రజాపక్షం/మానవపాడు :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది తమ పై అధికారులైన జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ సిద్దప్ప ఆదేశాల మేరకు ప్రోగ్రాం ఆఫీసర్ డా.జి.రాజు డాక్టర్ హేమమానస మానవపాడు మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల యందు అధిక వర్షాలు పడుతున్న కారణంగా పీహెచ్‌సి సిబ్బందికి వివిధ సెంటర్లో ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు సూపర్ వైజర్లు ఎమ్ఎల్‌హెచ్‌పి సిబ్బంది అందరు కలిసి గ్రామంలో ఉన్న వీధి వాడలు తిరుగుతూ ప్రతి ఇంటింటికి వెళ్లి డ్రైడేను నిర్వహించారు. అనంతరం క్యాంపు ఏర్పాటు చేసి జబులు, దగ్గు ఉన్న వారికి మందులు ఇచ్చి అలాగే బిపి షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఎవరి ఇంటి ముందు వారు శుభ్రంగా ఉంచుకోవాలని సూచన సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే సిబ్బంది కూడా ప్రతిరోజు ప్రజలు నివసిస్తున్న ప్రదేశాలను ఉండేటట్లు ప్రజలకు మంచి ఆరోగ్యం కలిగేటట్లు చేస్తామని సిబ్బంది తెలిపారు. అవసరమైతే వెంటనే మాకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.జి.రాజు, మండల మెడికల్ ఆఫీసర్ డా.హేమమానస, చంద్రన్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోగులకు నాణ్యమైన వైద్యం

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**ప్రజాపక్షం/యాదాద్రి :** వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చే పేషెంట్లకు వైద్యులు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలంలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి లో అటెండెన్స్, ఓపి రిజిస్టర్లను పరిశీలించారు. గురువారం ఎంత మంది పేషెంట్లు ఓపి వచ్చారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు ఆసుపత్రిలో ఉన్న డాక్టర్, సిబ్బంది సరిగా కుంటున్నారా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల నెలలో ఈ ఆసుపత్రిలో ఎన్ని నార్మల్ డెలివరీలు జరిగాయో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరి అయిన గర్భిణీ కుటుంబ సభ్యులతో ఫోన్‌లో కలెక్టర్ మాట్లాడారు. డాక్టర్లు,సిబ్బంది ఎలా స్పందించారని, ఏమైనా మిమ్మల్ని ఇబ్బంది పెట్టారా అని అడిగారు. పుట్టిన బేబీ, తల్లి, ఆరోగ్యంగా ఉన్నారా అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో సాధారణ ప్రసవాలు జరిగేలాచూడాలన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలతో వైద్యాధికారులు వారితో మాట్లాడుతూ వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తే జైలుకే: డిఎస్‌పి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గంజాయి సేవించిన, అమ్మిన ఉపేక్షించేది లేదని జైలుకు తరలించడం జరుగుతుందని నల్లగొండ డిఎస్‌పి కే. శివరాం రెడ్డి హెచ్చరించారు.నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిది లో మెరుపు దాడులలో గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న పట్టుబడిన 10 మంది యువకులను గురువారం అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వన్ టౌన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను డిఎస్‌పి వెల్లడించారు. రెండు వేరు వేరు కేసులలో 10మంది యువకులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని వారి వద్ద నుండి 30వేలు విలువ చేసే 1.65 కిలోల గంజాయిని స్వాదీనం చేసుకొని గంజాయి సేవిస్తున్న, అమ్ముచున్న నలుగురిని జైలుకు తరలించి గంజాయి సేవించిన 6 గురికి రిహాబిటేషన్ సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.ఎ1 మహమ్మద్ ఇమ్రాన్,ఎ2 పోలిశెట్టి వెంకటేష్,ఎ3 నల్పరాజు శివ,ఎ4 చిత్రం రాకేష్ ఈ నలుగురు నిందితులను పట్టుబడి చేయడం జరిగిందని తెలిపారు. మరో ఆరుగురు గంజాయి సేవిస్తూ ఉన్నవారిని కౌన్సెలింగ్‌కు పంపించడం జరిగిందని తెలిపారు.యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు. ఈ సమావేశంలో వన్‌టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి,ఎస్ఐ లు జె. గోపాల్ రావు, కె. సతీష్ , సిబ్బంది వెంకటయ్య, . వెంకటేశ్వర్లు, రబ్బాని, శకీల్, శ్రీకాంత్, శంకర్,ఆంజనేయులు,రమాదేవి,మహేశ్వరి,సైదులు, శ్రీనివాస్ తదరులున్నారు.

## బిసి రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదు

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బిసిల రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని ఏ పార్టీకి చిత్తశుద్ధి లేదని బిసి సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. గురువారం నల్లగొండ పట్టణంలోని బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు విద్యా ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని గత 18 నెలలుగా పోరాటం చేయడం జరుగుతుందని తెలిపారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం గల్లి నుంచి ఢిల్లీ వరకు పోరాటాలు నిర్వహిస్తున్న రాజకీయ పార్టీలు ఒకరి పైన ఒకరు నెపం పెట్టుకొని కాలయాపన చేస్తున్నారని దీంతో బిసి రిజర్వేషన్ ల అంశం కేంద్రం చేతికి వెళ్లిపోయిందని కేంద్రం ఆ అంశం గురించి మాట్లాడడం లేదని అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బీసీ రిజర్వేషన్ అమలుపై తలా ఒక మాట మాట్లాడుతున్నారని బిజెపి నాయకులు మొదటి నుంచి బిసి రిజర్వేషన్ లను వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు నేలపట్ల సత్యనారాయణ, జాజుల లింగం గౌడ్, నకరకంటి కాశయ్య గౌడ్, కేశబోయిన శంకర్ ముదిరాజ్, మధు యాదవ్, ఎడవెల్లి సాయి, జెర్రిపోతుల శంకర్ గౌడ్, సైదులు గౌడ్, పవన్ సాయిధర్ పాల్గొన్నారు.

## కట్ట ఊషయ్య మృతి సిపిఐకి తీరనిలోటు



**ప్రజాపక్షం/చండూరు :** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ సభ్యుడు కస్తాల గ్రామానికి చెందిన కట్ట ఊషయ్య అకాల మరణం చాలా బాధాకరమైన విషయం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య అన్నారు. గురువారం కస్తాల గ్రామంలో మృతుడు కట్ట ఊషయ్య మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పార్టీ కండువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామలింగయ్య మాట్లాడుతూ కస్తాల గ్రామశాఖ మాజీ కార్యదర్శి కట్ట వెంకన్న తండ్రి కట్ట ఊషయ్య కస్తాల గ్రామంలో పార్టీ సీనియర్ సభ్యుడుగా కొనసాగుతూ గ్రామంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య , మండల పార్టీ కార్యవర్గ సభ్యుడు దోటి వెంకన్న, గంట రమేష్ , సిహెచ్ ఊషయ్య , ప్రజాపక్షం రిపోర్టర్ కర్నాటి వెంకటేశం పాల్గొన్నారు.

# నందికొండలో... మినీ నయాగరా

పరవళ్ళు తొక్కుతున్న జలపాతం

బారులు తీరిన పర్యాటకులు...





**ప్రజాపక్షం/నందికొండ:** భారీ వర్షాలకు పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతల జలపాతం వరద నీటితో జలకళను సంతరించుకుంది. ఎగువ ప్రాంతంలో భారీగా వర్షం పడటంతో ఎత్తిపోతలకు వాగులు, అటవీ మార్గాల ద్వారా వరద వచ్చి చేరుతోంది. దీంతో 70 అడుగుల ఎత్తు నుంచి నీరు కిందకు ప్రవహిస్తూ ఉండటంతో జలపాతం నయాగరా అందాలను తలపిస్తోంది. నాగార్జునసాగర్ నుంచి మాచర్ల మార్గంలో 15 కి.మీ. దూరంలో ఉన్న ఈ ఎత్తిపోతల జలపాతం 70 అడుగుల ఎత్తైన జలపాతం. కృష్ణానది ఉపనదికి అయిన నక్కవాగు, చంద్రవంక వాగు, తుమ్మల వాగు కలయికే ఈ సుందర జలపాతం. చుట్టూ ఎత్తైన కొండలు, దట్టమైన అడవుల పాల నురగల జల పాతాలతో పర్యాటకులను ఎంతో అబ్బురపరుస్తుంది. సాగర్ ప్రాజెక్ట్, నాగార్జునకొండ, మ్యూజియంను తిలకించేందుకు వచ్చే పర్యాటకులు మినీ నయాగరా ఎత్తిపోతల చూసేందుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పర్యావరణ ప్రేమికులతోపాటు ఇతర రాష్ట్రాల పర్యావరణ ప్రేమికులు కూడా జలపాతాన్ని చూసేందుకు ఆసక్తిని చూపుతున్నారు.ఈ జల పాతం సుమారు 3 కి.మీ మేర ప్రవహించి చివరకు కృష్ణా నదిలో కలుస్తుంది.



## సిపిఐ సీనియర్ నాయకురాలు మారమ్మ మృతి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని శివన్నగూడ గ్రామపంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ సిపిఐ సీనియర్ నాయకురాలు మేకల మారమ్మ గత కాలంగా అనారోగ్యానికి గురై గురువారం మృతి చెందారు. మారమ్మ మృతి పట్ల సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి ,జిల్లా కార్యదర్శి ఎంఎల్‌సి సత్యం ప్రగాఢ సంతాపంకుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె అంత్యక్రియలు శివన్నగూడ గ్రా మంలో శుక్రవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యుడు బంధువులు సిపిఐ నాయకులు తెలిపారు.

# తురుక, కాశ కార్మికుల సమస్యలు సిఎం దృష్టికి తీసుకెళ్తా

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** రాయి కొట్టి జీవనం సాగిస్తున్న తురుక కాశ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూతెలంగాణ తురుక కాశ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి,ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంకు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్, జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో తురుక కాశ కార్మికుల సమస్యలను నెరవేర్చే విధంగా ప్రజా పాలనలో భాగంగా నాలుగు సంక్షేమ పథకాలు కార్మిక బంధు 10 లక్షల రూపాయలు 45 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికునికి కార్మిక పెన్షన్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రాయి కొట్టే కార్మికునికి ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినచో అట్టి మెడికల్ ఖర్చులు ప్రభుత్వమే భరించాలని వారి కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములలో ఉన్న గుట్టలను మా సంఘ సొసైటీకి ప్రభుత్వం ఇవ్వాలని అలాగే తురక కాశ గూడాలను రాష్ట్ర ప్రభుత్వం దత్తత తీసుకొని అభివృద్ధి చెయ్యాలని తురక కాశ యువకులకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా విద్యా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రానున్న అసెంబ్లీ సమావేశాలు ప్రభుత్వంతో మాట్లాడి తమ సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని వేడుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ తురక కాశ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తగిన పరిష్కారం చూపుతానని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల గురించి మాట్లాడి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు షేక్ లతీఫ్,షేక్ అలీ,షేక్ లతీఫ్,భాష తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉండాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాదిన భారినపడే అవకాశం ఉన్నందున వైద్యులు అవసరమైన మందులను ఆసుపత్రిలో అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె దామరచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ప్రజలు పాము, తేలుకాటు కారణంగా ఆసుపత్రికి వచ్చినట్లయితే ఆంటివీనం, మందులు అందుబాటులో ఉన్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గురువారం వైద్యాధికారి తప్పనిసరిగా పీహెచ్‌సీ పరిధిలోని పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలన్నారు. అనంతరం వాడపల్లి చెక్‌పోస్టును పరిశీలించి అంతరాష్ట్ర సరిహద్దు అయిన వాడపల్లి వద్ద నిఘాను కట్టుదిట్టం చేయాలని, అక్రమ పీడీఎస్, ఇసుక, మట్టి, యూరియా రవాణాపై దృష్టి పెట్టాలన్నారు. ఒకవేళా అనుమతి ఉన్న బియ్యం ఇతర ప్రాంతాలకు చెక్‌పోస్టు మీదుగా వెళ్తున్నప్పుడు అందుకు సంబందించి పూర్తి వివరాలను పరిశీలించాలన్నారు. అనంతరం మండలంలోని ఇర్కిగూడెం వద్ద కృష్ణా నది ప్రవాహాన్ని పరిశీలించి మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని, ఘాట్ లోపలికి ఎవరూ వెళ్లకుండా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ భాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ జవహర్‌లాల్, పీహెచ్‌సీ వైద్యుడు నాగేశ్వర్‌రావు ఉన్నారు.

# వేర్వేరు ఘటనల్లో ఇద్దరు రైతులు మృతి

పురుగుల మందు ఒకరు, విద్యుదాఘాతంతో మరొకరు

**ప్రజాపక్షం/మునగాల:** పురుగుల మందు తాగి ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మునగాల మండల కేంద్రానికి చెందిన సిరికొండ రాజేష్ (40) ఇటీవల కాలంలో దేవరం వెంకటరెడ్డి అనే రైతు పొలంలో రాజేష్ ఎలక్ట్రిక్ స్టార్టర్లు, మోటార్లు దొంగతనం చేశాడని ఆరోపిస్తూ రాజేష్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కుంగిపోయిన రాజేష్ నాకు ఇంత వ్యవసాయం ఉండి నేను ఎందుకు తప్పు చేస్తాను అంటూ బాధపడ్డాడు. బుధవారం ఉదయం బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన బొంతు విజయ్ కూడా మృతుడిపై మునగాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఈ విషయం తెలుసుకున్న రాజేష్ అవమానకరంగా భావించి తాను బ్రతకటం దండగ అని నా చావుకు కారణం దేవరం వెంకటరెడ్డి కారణం అని సేల్ఫీ వీడియో తీసుకుని అనంతరం గడ్డిమందు తాగడంతో రాజేష్ అపస్మారక స్థితిలోకి పోవడంతో భార్య సునీత, బావమరిది లు కలిసి రాజేష్‌ను హుటాహుటిన సంఘటన స్థలం వద్దకు చేరుకుని కోదాడ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని శ్రీరక్ష ఆసుపత్రిలో చేరారు. గురువారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ రాజేష్ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రాజేష్ కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున దేవరం వెంకటరెడ్డి ఇంటి వద్ద ధర్నా చేయడంతో సమాచారం తెలుసుకున్న మునగాల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి శాంతిపజేశారు. తన భర్త చావుకు కారణమైన దేవరం వెంకటరెడ్డిపై కేసు నమోదు చేయాలని, రాజేష్‌ను బెదిరించిన మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆందోళన చేపట్టారు. భార్య సునిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మునగాల సిఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహన్ని బంధువులకు అప్పగించారు.



**ప్రజాపక్షం/నందికొండ:** విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది గురువారం అతని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రైతు కూరాకుల లక్ష(48) ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తన వ్యవసాయ బావివద్ద ఉన్న పొలానికి పంపింగ్ చేసే మోటారు వర్షానికి చెడిపోతుందన్న ఉద్దేశంతో మోటారుకు సంబంధించిన స్టార్టర్, విద్యుత్ కనెక్షన్లను డిస్కనెక్ట్ చేద్దామని ఉదయాన్నే కురుస్తున్న వర్షంలో తాము వద్దని వారించినా వినకుండా పొలం వద్దకు వెళ్ళా డని అక్కడ మోటార్లకు సంబంధించిన స్టార్టర్, విద్యుత్ కనెక్షన్లను డిస్కనెక్ట్ చేస్తూ ఉండగా అప్పటికే రాత్రి కురిసిన భారీ వర్షానికి తెగిపడిన విద్యుత్ వైరు తగిలి విద్యుదాఘాతంతో పొలంలో అపస్మానిక స్థితిలో పడిపోయాడని వెంటనే సమీపంలో ఉన్న సహచర రైతులు గమనించి తమ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వెంటనే వారు స్థానిక ఏరియా కమలా నెహ్రూ ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని అన్నారు. మృతి చెందిన రైతుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

## ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినా వెంటనే చర్యలు


**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని ఎంఎల్‌ఏ నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డు లో విద్యుత్ శాఖ డైరెక్టర్ శివాజీతో పాటు సంబంధిత అధికారులతో గురువారం ఎంఎల్‌ఏ బాలునాయక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ వానాకాలం ప్రారంభం కావడంతో గాలి వానలు, వర్షాలు, పిడుగులు, చెట్లు విరిగిపడడం వంటి పరిస్థితుల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించే అవకాశముందని, ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో చెట్లకు తగిలే తీగలు, వంగిన స్థంబాలను, ట్రాన్స్‌ఫార్మర్లు, ఫ్యూజ్ లు, కనెక్షన్ లైన్లను ముందుగానే మరమ్మతు చేయాలన్నారు. ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదు వచ్చిన తక్షణమే స్పందించాలని అన్నారు. అనంతరం అంబటోనిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని మద్యతండాలో వర్షపునీటితో నిల్వ ఉన్న ప్రాంతాలను సందర్శించి, నీరు కాల్వల ద్వారా చెరువులోకి పోయేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మైనంపల్లి బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహాన్ని సందర్శించారు. ఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ శివాజీ, సిజిఎం బిక్షపతి, ఆర్డీవో రమణారెడ్డి, ఎంపిడివో డానియల్ పాల్గొన్నారు.

# కోదాడపై కుండపోత

ఆగకుండా 9 గంటల పాటు భారీ వర్షం

వర్షానికి అతలాకుతలమవుతున్న పట్టణ ప్రజానీకం



**ప్రజాపక్షం/కోదాడ:** బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. పలు వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ఇప్పటికే సూర్యాపేట, నల్లగొండ జిల్లాలను రెడ్‌హలర్ట్ ప్రకటించడంతో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి అర్ధరాత్రి వరకు కురిసిన వర్షానికి కాలువలు పొంగిపోర్లుతున్నాయి. రహదారుల పైకి వరదనీరు రావడంతో వాహనదారులు, పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టణంలోని శ్రీరిడిసాయి నగర్ కాలనీ వాసులను అధికారులు తమ ఇళ్లను ఖాళీ చేయాలని అదేశించారు. కాని కొంత మంది ఇండ్లలో ఉన్న నేపథ్యంలో కాలనిలోని ఇండ్లలోకి వరద నీరు చేరడంతో అర్ధరాత్రి వరకు మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. దీంతో మున్సిపల్ సిబ్బంది జోక్యం చేసుకుని జెసిబి సా యంతో పునరావాస కేంద్రాలకు తరలించారు. అదే విధంగా మైనార్టీ గురుకుల విద్యార్థులను సైతం ఇండ్లకు పంపించారు.

**కోదాడ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్**

కోదాడలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి షిర్డిసాయి నగర్‌లో కాలనీలోకి వరదరావడంతో ఇండ్లలోకి వరదనీరు చేరడంతో ప్రజలు ఎటుపోలేక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో కొంతమంది ప్రజలు మున్సిపల్ కమిషనర్‌కు వందలసార్లు ఫోన్ చేసిన స్పందించలేదని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి విపత్తు సమయంలో అధికారులు ఫోన్ ఎత్తకపోవడం చాల బాధాకరమన్నారు. కోదాడ మున్సిపల్ అధికారిని సస్పెండ్ చేయాలని కోరారు.

## అతి భారీ వర్షాలు కురిసినా ప్రజలకు ఇబ్బందులు కలగొద్దు



కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశం

**ప్రజాపక్షం/సూర్యాపేట :** భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసినా జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయములోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్‌పి కె నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబులతో కలిసి జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని బుధవారం 17 మంది ఫోన్‌చేసి సమస్య తెలియజేయగా అన్ని పరిష్కరించామన్నారు. ఇలాగే అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ మరో 48 గంటలు ప్రజలకి అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న పాత ఇండ్లను గుర్తించి అందులో ఉంటున్న ప్రజలను రెవెన్యూ, పంచాయితీరాజ్ అధికారులు సమన్వయం చేసుకుంటూ వారికి రిలీఫ్ క్యాంపులోకి తరలించాలని సూచించారు. గోడలు తడిసి ఉండటం వల్ల విద్యుత్ షాక్ తగలకుండా ఎలక్ట్రిసిటి సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎలాంటి డ్యామేజీలు కాకుండా చూసుకోవాలని తెలిపారు. కల్వర్ట్‌లు, బ్రిడ్జిల పైనుండి నీరు ప్రవహిస్తే అక్కడ సిబ్బందిని నియమించాలని, ఎక్కడైనా రోడ్లు తెగితే వెంటనే సమాచారాన్ని కంట్రోల్ రూమ్‌కి తెలియజేయాలని, జాతీయ రహదారులపై నీరు నిలవకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి అప్పారావు, ఆర్‌డిఓ వేణుమాధవ్, డిపిఓ యాదగిరి, ఆర్ అండ్ బి ఎస్ఈ సీతారామయ్య,పిఆర్ ఈఈ మాధవి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డిల తోపాటు పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడ



## పొలార్డ్ వారసుడిగా పూరన్..

### సారథిగా మెప్పిస్తాడా..?

ఫ్రాంచైజీ క్రికెట్‌లో సిక్సర్ల మోత మోగించే నికోలస్ పూరన్ ఈసారి కెప్టెన్‌గా బరిలోకి దిగనున్నాడు. రేపటి నుంచి సొంతగడ్డపై ప్రారంభం కానున్న కరీబియన్ లీగ్‌లో ఈ చిచ్చరపిడుగు ట్రిన్‌బగో నైట్ రైడర్స్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. వెస్టిండీస్ దిగ్గజం కీరన్ పొలార్డ్ వారసుడిగా పూరన్‌ను ప్రకటిస్తూ ఫ్రాంచైజీ గురువారం వెల్లడించింది. ఈ సీజన్‌లో ట్రిన్‌బగోకు హెడ్‌కోచ్‌గా మాజీ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో సేవలందించనున్నాడు. తనకు ట్రిన్‌బగో నైట్ రైడర్స్ కెప్టెన్సీ ఇవ్వడంపై పూరన్ సంతోషం వ్యక్తం చేశాడు. నాయకుడిగా ఉండడం ట్రిన్‌బగో నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిధ్య వహించడం అనేది చాలా గొప్ప విషయం. ఈ ఫ్రాంచైజీ సారథిగా ఎంపికవ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నాను. ఆటగాడిగా, కెప్టెన్‌గా నా అత్యుత్తమ ప్రదర్శన చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. బ్రావో, పొలార్డ్ వారసత్వాన్ని కొనసాగించడం నిజంగా పెద్ద బాధ్యత. జట్టులో పొలార్డ్ నరైన్, రస్సెల్ వంటి స్టార్లు ఉండడంతో నా పని తేలికవనుంది అని ఈ లెఫ్ట్ హ్యాండర్ వెల్లడించాడు. ఆగస్టు 15 నుంచి కరీబియన్ ప్రీమియర్ లీగ్ షురూ కానుంది. టిన్‌బగో జట్టు ఆగస్టు 17న సెయింట్ కిట్స్ నెవిస్ పేట్రియాట్స్‌తో తలపడనుంది. టీ20లు అంటేనే పూనకం వచ్చినట్టు చెలరేగే పూరన్ సీపీఎల్‌లో ఇప్పటివరకూ 152.27 స్ట్రయిక్ రేటుతో 2,447 రన్స్ బాదాడు. పీఎల్ 18వ సీజన్లో మెరుపు బ్యాటింగ్‌తో అలరించిన ఈ విధ్వంసక హిట్టర్ ఈసారి ట్రిన్‌బగోకు టైటిల్ అందిస్తాడా? లేదా? అనేది చూడాలి.

## అధికారులూ జాలి చూపండి

### వీధి కుక్కలకు మంచి జీవితం ఇవ్వండి : కపిల్ దేవ్



వీధి కుక్కలను పూర్తిగా తొలగించండి’ అంటూ ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. బాలీవుడ్ సెలబ్రిటీల నుంచి క్రికెట్ లెజెండ్స్ వరకూ అందరూ వీధి శునకాలకు బాసటగా నిలుస్తున్నారు. నోరులేని ఆ జీవుల పట్ల కాసింత కనికరం చూపాలని ఢిల్లీ, నేషనల్ క్యాపిటల్ రీజియన్ మున్సిపల్ అధికారులను ప్రాధేయపడుతున్నారు. ఈ క్రమంలోనే జంతు ప్రేమికుడైన భారత వెటరన్ కపిల్ దేవ్ స్ట్రీట్ డాగ్స్ పట్ల కర్కశంగా వ్యవహరించవద్దని భావోద్వేగంగా అన్నాడు. మూగ జీవాల పట్ల ప్రేమ, జాలి చూపండి అంటూ గురువారం కపిల్ దేవ్ జంతు సంరక్షణ సంఘం ‘పెట్ ఫమిలియా’ తరఫున ఒక వీడియో మెసేజ్ విడుదల చేశాడు. సుప్రీం ఆదేశాల అనంతరం అందరూ శునకాల గురించి పలు రకాలుగా మాట్లాడుతున్నారు. ఒక పౌరుడిగా నేను వీధి కుక్కల పక్షాన నిలుస్తాను. శునకాలు చాలా అందమైన జంతువులు. వాటి పట్ల కర్కశంగా వ్యవహరించడం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు. అందుకే.. నేను మున్సిపల్ అధికారులకు ఒక విన్నపం చేస్తున్నా. దయచేసి మీరు వీధి కుక్కలను ఎక్కడికో తరమేయకండి. వాటి పట్ల జాలి చూపించి.. మంచి వసతులు ఏర్పాటు చేయండి. అంటే.. అవి తలదాచుకోవడానికి షెల్టర్ హోమ్స్ పెట్టడంతో పాటు వెటర్నరీ వైద్యులను అందుబాటులో ఉంచండి అని భావోద్వేగానికి లోనయ్యాడీ 1983 వరల్డ్ కప్ విజేత. వీధి కుక్కల సంరక్షణ గురించి కపిల్ మాట్లాడడం ఇదేమీ మొదటిసారి కాదు. 2022 నవంబర్‌లో గర్భం దాల్చిన వీధి కుక్కలను అధికారులు చంపేశారు. ఈ సంఘటనతో చలించిపోయిన కపిల్ జంతువులను హింసించడాన్ని తప్పుబడుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఆయన వాదనలు విన్న కోర్టు.. సుప్రీంకు వెళ్లాల్సిందిగా తెలిపింది. తాజాగా ఢిల్లీ వీధుల్లో కుక్కలు కనిపించకూడదు అని అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన అదేశాలను కపిల్‌తో పాటు పలువురు బాలీవుడ్ ప్రముఖులు వ్యతిరేకిస్తున్నారు.


## హద్దు మీరితే అంతేగా..

### సఫారీ ఆల్‌రౌండర్‌కు ఐసిసి ‘షాక్’!



మైదానంలో హద్దు మీరి.. అప్పై అంతర్జాతీయ క్రికెట్ మండలి ఆగ్రహానికి గురయ్యే క్రికెటర్ల సంఖ్య ఈమధ్య ఎక్కువవుతోంది. ప్రత్యర్థి ఆటగాళ్ల పట్ల దురుసుగా ప్రవర్తించడం లేదంటే వికెట్ తీశాక కవ్వించేలా సంబురాలు చేసుకోవడం ద్వారా చిక్కుల్లో పడుతున్నారు ఆటగాళ్లు. తాజాగా దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ కార్బిన్ బాస్చ్ కూడా రిఫరీ, ఐసిసి కోపానికి బలయ్యాడు. ఆస్ట్రేలియా బ్యాటర్‌ను ఔట్ చేశాక దురుసుగా సెండాఫ్ ఇవ్వడంతో అతడికి ఒక డీమెరిట్ పాయింట్ విధించింది ఐసిసి. కంగారూ గడ్డపై జరుగుతున్న మూడు టీ20ల సిరీస్‌లో దక్షిణాఫ్రికా సిరీస్ సమం చేసింది. మంగళవారం జరిగిన రెండో టీ20లో డెవాల్డ్ బ్రెవిస్ సూపర్ సెంచరీతో భారీ స్కోర్ చేసిన సఫారీ టీమ్.. తదుపరి ప్రత్యర్థిపై 53 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. ఈ మ్యాచ్ 17వ ఓవర్లో ఆసీస్ లోయర్ ఆర్డర్ బ్యాటర్ ద్వారుషీని ఔట్ చేసిన తర్వాత చేత్తో పెవిలియన్ దారి చూపిస్తూ అవేశంగా సంబురాలు చేసుకున్నాడు బాస్చ్. అంతేకాదు అతడు అసభ్యకరంగా కొన్ని మాటలు కూడా అనడం వీడియోలో రికార్డు అయింది. సఫారీ పేసర్ తీరును తప్పుబట్టిన రిఫరీ ఐసీసీ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశాడు. మ్యాచ్ అనంతరం విచారణ సందర్భంగా బాస్చ్ తన నేరాన్ని అంగీకరించాడు. దాంతో, ఐసీసీ నియమావళిలోని ఆర్టికల్ 2.5 ప్రకారం అతడిక ఒక డీమెరిట్ పాయింట్‌తో సరిపుచ్చింది. మొదట బ్రెవిస్ శతకంతో జట్టుకు కొండంత స్కోర్ అందించగా.. 20 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసిన బాస్చ్ సఫారీ విజయంలో కీలకమయ్యాడు. యువ పేసర్ క్వెనా మఫాకా సైతం మూడేసీ వికెట్లతో ఆసీస్ పతనంలో భాగమయ్యాడు.

## స్పోర్ట్స్ షాక్స్




## స్టాన్లీ ట్రోఫీకి పగుళ్లు!

ప్రతిష్టాత్మక నేషనల్ హాకీ లీగ్ (ఐస్ హాకీ) చాంపియన్‌షిప్‌ను ఫ్లోరిడా పాంథర్స్ జట్టు వరుసగా రెండోసారి గెల్చుకొని చరిత్ర సృష్టించింది. ఈనెల 17న జరిగిన ఆరు గేమ్‌ల ఫైనల్‌లో



ఎడ్మాంటన్ ఆయిలర్స్‌ను 5–1 తేడాతో చిత్తుచేసి, స్టాన్లీ కప్‌ను సగర్వంగా అందుకుంది. 2020–2021 తర్వాత ఈ విధంగా వరసగా రెండుసార్లు టైటిల్ సాధించిన జట్టుగా రికార్డు పుస్తకాల్లో చేరింది. అంత వరకూ బాగానే ఉందిగానీ, ఆ ట్రోఫీని అందుకున్న ఆటగాళ్లు, దానిని స్టేడియంలోని వేలాది మంది ప్రేక్షకులకు చూపిస్తున్న సమయంలో, అడుగు భాగంలో ఉన్న పగుళ్లు కనిపించాయి. ఈ విషయాన్ని వెంటనే టోర్నమెంట్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లారు. వాస్తవానికి 131 సంవత్సరాల చరిత్రగల స్టాన్లీ కప్ ఈ విధంగా బీటలు తీయడం ఇదే మొదటిసారి కాదు. అనేకపర్యాయాలు ఇది నీటి మడుగుల్లో పడిపోయింది. ఒకసారి అట్లాంటిక్ మహాసముద్రంలో పడిపోయింది. ఆటగాళ్లు, కోచ్‌ల సక్రమంగా పట్టుకోకపోవడంతో కిందపడింది. తాజాగా కప్ అడుగు భాగంలో పగుళ్లు కనిపించడంతో, వెంటనే మరమ్మతులు పూర్తి చేస్తామని అధికారులు ప్రకటించారు. ఈనెల 22న జరిగే విజయోత్సవంలోగా, ఈ ప్రక్రియ పూర్తవుతుందని హామీ ఇచ్చారు. కాగా, ఇలాంటి ట్రోఫీలను పరిరక్షించాలని, వాటి స్థానంలో నమూనా ట్రోఫీలను ప్రదానం చేయాలని పలువురు సూచిస్తున్నారు.

## అంపైర్ల మీద కోపంతో...






క్రికెట్ మైదానంలో ఆటగాళ్లతో సమానంగా ప్రాధాన్యం ఉండేది అంపైర్లకు మాత్రమే. కొన్ని సందర్భాల్లో ఆటగాళ్ల కంటే వీరే మ్యాచ్ ఫలితాలను తారుమారు చేయగలుగుతారు. అలిమ్ దార్ వంటి వివాదాస్పద అంపైర్ల గురించి ప్రపంచం మొత్తానికి తెలుసు. అంపైర్లు పొరపాటుగానో లేక ఉద్దేశపూర్వకంగానో తీసుకున్న కొన్ని తప్పుడు నిర్ణయాలు క్రికెట్‌లోనూ ప్రవేశం ఉన్న ప్రముఖ బ్రిటిష్ సైంటిస్టు పాల్ హాకిన్స్‌కు ఆగ్రహం తెప్పించాయి. మిగతా విషయాల్లో ఎలా ఉన్నా, లెగ్ బిఫోర్ వికెట్ (ఎల్‌బి డబ్ల్యు) విషయంలో అంపైర్ల నిర్ణయాలు తరచు వివాదాస్పదం అవుతుండడాన్ని గమనించిన అతను స్వయంగా ‘హాక్‌ఐ’ టెక్నాలజీని అభివృద్ధి చేశాడు. అదే టెక్నాలజీని, ఇప్పుడు క్రికెట్‌తోపాటు ఇతర క్రీడల్లో నిర్ణయాల్లోనూ స్పష్టత కోసం విస్తృతంగా వాడుతున్నారు. క్రికెట్‌లో ఎల్‌బిడబ్ల్యులపై నిర్ణయాలకు అంపైర్లు ఎక్కువగా ఈ టెక్నాలజీపై ఆధారపడుతున్నారు. ఇది త్రిభుజీకరణ విధానాన్ని ఉపయోగించి క్రికెట్ మైదానంలో వివిధ కోణాలలో ఉన్న హైస్పీడ్ కెమెరాలతో బంతి దిశను 3డిలో ఈ టెక్నాలజీ ద్వారా గుర్తించవచ్చు. టివిల్లో క్రికెట్ మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారమవుతున్నప్పుడు, బంతి దిశను వివిధ కోణాల్లో చూపించడాన్ని గమనించే ఉంటారు. దీనినే ‘హాక్‌ఐ’ అంటారు. బంతి ఎక్కడ పిచ్ అయింది? అక్కడి నుంచి ఏ దిశగా వెళుతున్నది? ఒకవేళ బ్యాట్ లేదా ప్యాడ్‌కు తగలకపోతే, ఆ బంతి నేరుగా స్టంప్స్‌ను తగిలే అవకాశం ఉండేదా? వంటి ప్రశ్నలకు ఈ విధానం దాదాపు 99 శాతం ఖచ్చితమైన సమాచారం ఇస్తుంది. సిస్టమ్ విశ్లేషణను గ్రాఫిక్స్ రూపంలో తక్షణమే, ఆన్‌ఫీల్డ్ అంపైర్‌లకు అందిస్తుంది. దీనిని టివి వీక్షకులు కూడా చూడవచ్చు. ‘హాక్‌ఐ’ టెక్నాలజీని మొట్టమొదటిసారి 2001లో చానల్ 4 ద్వారా, ‘క్రికెట్ మక్కా’గా పిలిచే లార్డ్స్ మైదానంలో, ఇంగ్లాండ్, పాకిస్తాన్ జట్ల మధ్య జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఉపయోగించారు. 2008/2009 నుంచి ఈ విధానాన్ని క్రికెట్‌లో డిసిషన్ రివ్యూ సిస్టమ్ (డిఆర్‌ఎస్) కోసం విరివిగా ఉపయోగిస్తున్నారు. మొత్తం మీద అంపైర్ల మీద కోపంతో పాల్ హాకిన్స్ చేసిన ప్రయోగం, కనిపెట్టిన టెక్నాలజీ క్రికెట్ మ్యాచ్‌లో అత్యంత కీలకమైన అంతర్భాగంగా మారింది.

## పురాతన క్రీడ లాక్రోస్

దక్షిణ కొరియాలోని జెజూ ద్వీపం, సియాగ్విపో–సి నగరంలో ఈనెల 15 నుంచి 20వ తేదీ వరకు జరిగే లాక్రోస్ ప్రపంచ పురుషుల అండర్–20 చాంపియన్‌షిప్ పోటీలకు క్రికెట్, హాకీ, టెన్నిస్, ఫుట్‌బాల్, బాడ్మింటన్ వంటి క్రీడల స్థాయిలో ఆదరణ ఉండకపోవచ్చుగానీ, వైవిధ్యాన్ని కోరుకునే అభిమానులు, పురాతన క్రీడల పట్ల ఆసక్తిని ప్రదర్శించేవారు తప్పక ఈ టోర్నీని చూస్తారు. హాకీ, ఐస్ హాకీలో బంతిని గోల్ పోస్టులోకి కొడితే, ఈ ఆటలో విసిరేస్తారు. హాకీ స్టిక్‌ను పోలిన స్టిక్‌కు చివరన త్రిభుజాకారంలో ఒక జాలీ (మెష్) ఉంటుంది. దానితో బంతిని పట్టుకొని, గోల్ పోస్టులోకి విసిరేయాలి. ఈ విధంగా ఎక్కువ గోల్స్ చేసిన జట్టు గెలుస్తుంది. సాధారణంగా ఫుట్‌బాల్, రగ్బీ, హాకీ, ఐస్ హాకీ వంటి మ్యాచ్‌ల్లో ఒక విరామం మాత్రమే ఉంటుంది. కానీ, లాక్రోస్‌లో మొత్తం నాలుగు విరామాలు ఉంటాయి. అంటే ఈ క్రీడను నాలుకు క్వార్టర్స్‌లో ఆడతారు. కాగా, ఈ క్రీడ ఉత్తర అమెరికాలోని స్థానిక జాతుల్లో ఎక్కువగా ప్రచారంలో ఉంది. ఆరంభంలో ఇది ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వ సమ్మిళితమైన ‘స్టిక్ గేమ్’గా ఉండేది. అత్యధిక శారీరక శక్తితోపాటు, సమయస్ఫూర్తి, వేగం వంటి లక్షణాలు ఉన్నవారు మాత్రమే ఈ క్రీడలో రాణించగలుగుతారు. ఐస్ హాకీ మాదిరి చిన్న మైదానంలో జరిగే ఈ ఆట క్రమంగా ప్రాచుర్యం పొందుతున్నది. 2028 ఒలింపిక్స్‌లో ఈ ఆటను చేర్చడం విశేషం.




## హమాలీ చార్జీలు పెంచాలి

### ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి విలాస్ డిమాండ్



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ :** హమాలీ, చాటావాల, దాడువాయి చార్జీలు పెంచాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాష్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆదిలాబాద్, నిర్మల్ అడిషనల్ ఇంచార్జీ, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో డైరెక్టర్ గజానన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సిర్ర దేవేందర్, ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శి జి.రాజు పాల్గొన్నారు.


## ఎఐటియుసిలో కార్మికులు చేరిక



**ప్రజాపక్షం/శంకరపట్నం :** మండల పరిధిలోని కన్నాపూర్ గ్రామంలో గురువారం భవన నిర్మాణ కార్మిక పాలేరుల సంఘం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు, సంక్షేమ బోర్డు సమస్యలపై ఎల్లవేళలా ముందుండి పోరాడుతామన్నారు. ప్రభుత్వం బీమా పథకం వర్తింపజేయాలని, హాస్పటల్, లేబర్ ఆఫీసులో సంఘానికి గుర్తింపు ఉండాలన్నారు. అనంతరం సిఐటియు నుంచి ఎఐటియుసిలో 63 మంది కార్మికులు చేరారు. వీరికి సమ్మయ్య కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు కాటం వెంకటరమణారెడ్డి, సదానందం, ఆడితం కుమార్, మోతె ఎల్లారెడ్డి, రేగుల కుమార్, గోదారి లక్ష్మణ్, రెడ్డి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకే సంక్షేమ పథకాలు అందాలి

### సిపిఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్



**ప్రజాపక్షం/కోట్‌పల్లి :** వికారాబాద్ నియోజకవర్గంలోని కోట్‌పల్లి మండల సిపిఐ మహాసభ మల్లేశం అధ్యక్షతన ఓబులాపూర్‌లో నిర్వహించారు. సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. తాండూర్‌లో ఈనెల 16న నిర్వహించే వికారాబాద్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమపథకాలకు అధికారులు పక్షపాతం లేకుండా నిజమైన ఆర్హులను ఎంపిక చేయాలని కోరారు. వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కోట్‌పల్లి మండల సిపిఐ కార్యదర్శిగా మల్లేశం, రైతుసంఘం కార్యదర్శిగా అనంద్, యేసయ్య ఎన్నికయ్యారు. సభలో పార్టీ నాయకులు హనుమంతు, రాములు, శేఖర్, అంజయ్య, రాములు, కృష్ణ, లక్ష్మమ్మ, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోటా తగ్గించడం సరికాదు

### రైతులకు సరిపడా అందజేయాలి

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్



**ప్రజాపక్షం/నల్లగొండ :** రాష్ట్రానికి రావాలసిన యూరియా కోటాను కేంద్రం తగ్గించడం సరికాదని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విమర్శించారు. రాష్ట్రానికి చెందిన బిజెపి మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎనిమిది మంది బిజెపి ఎంపిలు రాష్ట్రానికి యూరియా తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. నల్లగొండ జిల్లా సిపిఐ కార్యవర్గ సమావేశం జిల్లాకేంద్రంలోని మగ్దుమ్ భవన్‌లో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.అంజాచారి అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యవసాయ సాగు పెరుగుతుందన్నారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో లేకుండా వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్‌లో అధిక రేట్లకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారస్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తున్న నేపథ్యంలో రైతులకు వ్యవసాయానికి సరిపడు యూరియాను ప్రభుత్వాలు అందజేయాలని డిమాండ్ చేశారు. మల్కాజిగిరి జిల్లాలో ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. దేశంలో సిపిఐ వందేళ్ళ ప్రస్థానంతో కార్మికులు, కర్షకులు, అణగారిన వర్గాల ప్రజల కోసం అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిన ఘనమైన చరిత్ర ఉందన్నారు. దేశంలో పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా, పాలకులు అవలంబించిన ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తుందన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు పల్లా దేవేందర్‌రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరాస్వామి, గురిజ రామచంద్రం, బొల్లుగి నర్సింహా, టి.వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య టి.బుచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలి

### ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ఎఐటియుసి ధర్నా

**ప్రజాపక్షం/ఖమ్మం :** అంగన్‌వాడీ కేంద్రాలకు ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహారావు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం డిప్యూటీ కార్యదర్శి సిహెచ్ సీతామహాలక్ష్మి, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మినారాయణ, తోట రామాంజనేయులు, ఎస్‌కె హస్నాబి, శ్రీదేవి, ఆదిలక్ష్మి, మాలోత్ లక్ష్మి, విజయ, దుర్గాభవాని, కె.లక్ష్మి, సుజాత పాల్గొన్నారు. ధర్నా అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.




## జిల్లా సమగ్రాభివృద్ధికి ఉద్యమాలు



### సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా

**ప్రజాపక్షం/పాల్వంచ :** జిల్లా సమగ్ర అభివృద్ధికి, జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారమే ఎజెండాగా ఉద్యమాలు నిర్మిద్దామని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా అన్నారు. స్థానిక చండ్రా రాజేశ్వరరావు భవన్‌లో సిపిఐ జిల్లా కార్యవర్గ సబ్యులు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు అధ్యక్షతన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం జరిగింది. ఈ సంధర్భంగా సాబీర్‌పాషా మాట్లాడుతూ పేదలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని సుధీర్ఘ పోరాటాలతో, త్యాగాలతో నిర్మితమైన పార్టీ సిపిఐకి ఎదురులేదన్నారు. పేదలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తుది శ్వాస విడిచే వరకు పరితపించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య ఆశయాల సాధనకు పునరంకితమవుదామన్నారు. పార్టీ, ప్రజాసంఘాలను గ్రామశాఖల నుండి బలోపేతం చేసి పార్టీ ఇచ్చిన పిలుపులను, కర్తవ్యాలను పూర్తిస్థాయిలో అమలు చేయడమే అమరులకు మనమిచ్చే ఘనమైన నివాళులని తెలిపారు. సిపిఐ తెలంగాణ నాలుగవ మహాసభలు ఈనెల 20నుండి 22వరకు మేడ్చల్ జిల్లాలో జరుగుతాయన్నారు. ఈ మహాసభల్లో పార్టీ పురోగతికి, ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడే విధంగా చర్చలు, తీర్మానాలు చేయబోతున్నట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల, రాజకీయ పరిస్థితులపై అవగాహన పెంచుకొంటూ సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకం అవుతూ.. పార్టీని బలోపేతం చేయటానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా సమగ్ర అభివృద్ధి, జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారమే ఎజెండాగా ఉద్యమాలు నిర్మిద్దామన్నారు. పేదలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని సుధీర్ఘ పోరాటాలతో, త్యాగాలతో నిర్మితమైన పార్టీ సిపిఐ అన్నారు. ప్రజలకు ఏకష్టమొచ్చినా ముందుగా గుర్తుకొచ్చేది కమ్యూనిస్టులే అన్నారు. సమ సమాజ స్థాపన సోషలిస్టు రాజ్య సాధనే కమ్యూనిస్టు లక్ష్యమన్నారు. దీని కోసం ఎటువంటి త్యాగాలకైనా సిద్ధం కావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలో ప్రతీ పంచాయితీలో సిపిఐకి ప్రాతినిధ్యం కల్పించేందుకు నాయకులు, కార్యకర్తలు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సబ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, నరాటి ప్రసాద్, సర్రెడ్డి పుల్లారెడ్డి, నున్న లక్ష్మి కుమారి, ఎస్‌డి.సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, సలిగంటి శ్రీనివాసరావు, చండ్రా నరేంద్ర కుమార్, కమటం వెంకటేశ్వర్లు, దేవరకొండ శంకర్, అడుసుమిల్లి సాయిబాబ, కంచర్ల జమలయ్య, భూక్యా దస్రు, జి. వీరస్వామి, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్‌కె.ఫహీమ్, బంధం నాగయ్య, అడ్డగర్ల తాతాజీ, మువ్వా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

### సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** రాష్ట్రప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులకే దక్కాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బృంగి బాలకిషన్ డిమాండ్ చేశారు. గురువారం సురవరం వెంకట్‌రామ్‌రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పథకంలో ఇష్టానురీతిగా వ్యవహరించడంతో అర్హులకు ఇళ్లు దక్కాలేదన్నారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి విన్నవించమన్నారు. స్పందించని అధికారులు అర్హులు అనర్హులు జాబితాను తయారు చేసిన అనర్హుల విషయంలో చర్యలు తీసుకోకపోవడానికి ఎందుకు జంకుతున్నారని ఆయన ప్రశ్నించారు. పేదవాడికి దక్కాల్సిన ఇళ్లలో ధనవంతులు ఉంటున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపించి ఎలాంటి రాజకీయ ఒత్తిడి ఉన్న పేదలకు అందే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అందరికీ ఒకే దగ్గర నివాసం ఉండే విధంగా స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండు చేశారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐకి బలం ఉన్న దగ్గర తమ పార్టీ అభ్యర్థులను రంగంలో దించుతామని బాలకిషన్ అన్నారు. ఇందుకుగాను మహబూబ్‌నగర్ జిల్లాలోని 15 మండలాలకు గాను 10 మండలాలకు సిపిఐ మండల కమిటీ ఎన్నికలు పూర్తి చేశామని, మిగతా 7 మండలాల కమిటీలను త్వరలో పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలవడానికి ప్రయత్నిస్తామన్నారు. ప్రజాసేవే పరమావధిగా భావించి ప్రతిఫలపేక్ష లేకుండా ప్రజల పక్షాన ఎంతటి త్యాగానికైన ముందుండేది కమ్యూనిస్టులేనన్నారు. ఈనెల 19 నుండి 22 వరకు మేడ్చల్ మల్కజిగిరి జిల్లాలో సిపిఐ రాష్ట్ర నాలగవ మహాసభలు జరుగుతాయని, ఈ మహాసభల్లో పార్టీ భవిష్యత్తు ప్రణాళికను రూపొందిస్తుందని ఆయన తెలిపారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలతో ప్రజలను జాగృతం చేస్తామన్నారు. జిల్లాలో ఉధ్యమాలతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు రాము, పట్టణ కార్యదర్శి కోటకదిర నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.





# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## ఎమ్మెస్ బేకరీని ప్రారంభించిన తోటకూర వజ్రేష్ యాదవ్



**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** నూతన ఎమ్మెస్ బేకరీని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్య యాదవ్,మున్సిపల్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలు యాదవ్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, బిఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, సహకార బ్యాంక్ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మైనార్టీ అధ్యక్షులు ఫరూక్, బ్యాంక్ మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, బేకరీ నిర్వాహకులు, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## బహుజన కులాల అమరవీరుల విగ్రహాలు ఏర్పాటు

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** మల్కాజిగిరిలోని సఫల్‌గూడ మిని ట్యాంక్‌బండ్‌పై బహుజన కులాల అమర వీరుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని బహుజన కులాల చైతన్యవేదిక ప్రతినిధులు కోరారు. ఈ మేరకు జిహెచ్‌ఎంసి మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటి కమిషనర్ జకియా సుల్తానాను గురువారం కల్సి వినతిపత్రం సమర్పించారు. జ్యోతిరావు పూలే,సావిత్రి బాయి పూలే, అంబేద్కర్, జగ్జీవన్‌రాం, సర్వాయి పాపన్న గౌడ్, చాకలి ఐలమ్మ, బెల్లి లలితత, కొండా లక్ష్మ ణ్, కానిస్టేబుల్ కిష్టయ్య తదితరుల విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. కమిషనర్‌ను కల్సిన వారిలో చంద్రశేఖర్ కురుమ, సుందర్ యాదవ్,రాజు, రమేష్ గౌడ్, గోపి, శ్రీనివాసపటేల్, కిరణ్‌కుమార్, సాంబ రాజు తదితరులు ఉన్నారు.

## నీట మునిగిన కుమ్మరివాడ

**ప్రజాపక్షం / కొడంగల్ :** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని బాలాజీనగర్ కుమ్మరివాడ నీట మునిగడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. బుధవారం సాయంత్రం నుంచి ఎడతేరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కుమ్మరివాడలోని ఇండ్లలోకి అర్ధరాత్రి 2 గంటలకు వర్షపు నీరు రావడంతో కాలనీ వాసులంత భయాభ్రాంతులకు గురి అయ్యారు. ఇంట్లో ఉన్న సామాన్లు నీటమునిగిపోవడంతో లబోదిబోమంటు కన్నీరుమున్నీరై పోయారు. వెంటనే విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషినర్ బలరాంనాయక్, తహాశీల్దార్ విజయ్‌కుమార్‌లు అర్ధరాత్రి అక్కడికి చేరుకుని తమ సిబ్బందితో జేసిబిల సహాయంతో కాలనీలోకి వచ్చే నీటిని ధారి మల్లింపు చర్యలు చేపట్టడంతో వరద ఉధృత్తి తగ్గడంతో కాల నీ వాసులు అధికారులకు కృతజ్ఞాతలు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా చిన్న పాటి వర్షాలకు ఈ కాలనీ నీట మునిగిపోతున్న ఇరిగేషన్ అధికారులు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని మండిపడుతున్నారు. కొడంగల్ ఇరిగేషన్ డిఈ అధికారి ఉన్న ఏ ఒక్క నాడు అందుబాటులో లేకపోగ, అర్ధరాత్రి కొంత మంది అధికారులు ఫోన్ చేసి సమస్యలను వివరిద్దామంటే ఫోన్ స్విచ్ ఆఫ్‌లో పెట్టుకున్నాడని మండిపడ్డారు. ఇలాంటి అధికారుల వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఎంతో అర్థం చేసుకోవాల్సి ఉందని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. గత నాలుగైదు రోజులుగా ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువస్తున్న ఏ ఒక్క అధికారి పట్టించుకున్న దాఖాలాలు లేవని మున్సిపల్ కమిషినర్, తహాశీల్దార్ అర్ధరాత్రి రాకపోతే మా పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.



## నీటి గుంతలో పడి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/పెద్దముల్ :** తాగిన మైకంలో నీటి గుంతలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దముల్ మండల పరిధిలోని మంబాపూర్ లో చోటుచేసుకుంది. స్థానికలు పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నాగర్ జిల్లా గండీడ్ మండలం కొండపూర్ గ్రామానికి చెందిన అంజయ్యగా గుర్తించారు. తన భార్య పిల్లలతో అత్తవారింటికి రఖి కట్టడానికి వచ్చారు. మంబపూర్‌లో అంజయ్య దిగారు .మద్యం సేవిడచడం అలవటు ఉండటంతో భార్యపిల్లలు మందుగానే చైతన్యనగర్ పంపించారు. మద్యం సేవించి అంజయ్య సాయంత్రం కాలినడకన చైతన్యనగర్ కు బయలుదేరారు, అదే సమయంలో రోడ్డు పక్కను న్ననీటి గుంతలోపడి మృతి చెందినట్లు పోలీస్‌లు తెలిపారు. భార్య పిర్యాదు మేరకు పెద్దముల్ పోలీస్‌లు కేసునమోదు చేసు

## నిధులు మంజూరు అభినందనీయం

**ప్రజాపక్షం/దుండిగల్ :** గత పాలకుల నిర్లక్ష్యం వలన దుండిగల్ మున్సిపాలిటీలో ఉన్నటువంటి చెరువులు పూర్తిగా డ్రైనేజీ నీరు కలవడం వలన దుర్వాసన చెంది భూగర్భ జలాలు, కలుషితమైనటువంటి విషయాన్ని, బహదూర్‌పల్లి,గండిమైసమ్మ చౌరస్తాలలో రోడ్డు విస్తీర్ణం చిన్నదిగా అవ్వడం వలన ఈ చౌరస్తాలో నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే చౌరస్తాలలో ప్రజలు రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు. కాబట్టి జంక్షన్ ఏర్పాటు చెయ్యాలని, ప్రమాదాలు తగ్గి ప్రజల సురక్షితంగా ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగులూరు కిషోర్ రెడ్డి తెలపడంతో వెంటనే ఏర్పాటు చేయాలని నిధులు మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన సింగర్ రాహుల్ సిప్లిగంజ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం ఇటీవల రాహుల్ సిప్లిగంజ్‌కు రూ. కోటి నగదు ప్రోత్సాహకం అందజేసిన నేపథ్యంలో ఆయన గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు రోహిత్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.




ఎఐసిసి పిలుపు మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు హైదరాబాద్‌లోని పివి మార్గ్ (నెక్లెస్ రోడ్)లో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఓటు చోరీ.. గద్దె చోడో నినాదంతో నిరసన

## వ్యవస్థలన్నింటినీ గుప్పెట్లో పెట్టుకొని
# పాలన సాగిస్తున్న మోదీ సర్కారు




### కార్మిక కర్షకుల హక్కులకై ఉద్యమాలుచేసే ఏకైక పార్టీ
### డిజి సాయిలుగౌడ్



**శామీర్‌పేట:** కార్మికుల, కర్షకుల హక్కుల సాధనకై అనేక పోరాట ఉద్యమాలు చేసే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) అని సిపిఐ రాష్ట్ర మహాసభల అధ్యక్షుడు డిజి సాయిలుగౌడ్ అన్నారు. గాజుల రామారంలోని మహారాజ ఫంక్షన్ హాల్‌లో ఆగష్టు 19 నుంచి 22 వరకు నిర్వహించనున్న భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) 4వ రాష్ట్ర మహాసభల సందర్భంగా గురువారం శామీర్‌పేట మండల కేంద్రంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ కార్మికుల పక్షాన, రైతాంగ సమస్యల పట్ల అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ఆదివాసుల హక్కులకు భంగం కలిగించే విధివిధానాల తొలగింపు పట్ల ఎప్పటికప్పుడు సుదీర్ఘంగా ఉద్యమాలను కొనసాగిస్తున్న పార్టీ అని చెప్పారు. ఈ మహాసభలకు మేధావులు, అభ్యుదయ వాదులు, వ్యాపార వేత్తలు, పార్టీ అభిమానులు విరాళాలు అందించి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల సిపిఐ కార్యదర్శి డిజి నరేంద్రప్రసాద్, మూడుచింతలపల్లి మండల కార్యదర్శి తప్పెట్ల రాములుగౌడ్, అల్వాల్ మండల కార్యదర్శి బాబు, మేడ్చల్ జిల్లా రైతుసంఘం అధ్యక్షులు జంగయ్య, అల్వాల్ శాఖ కార్యదర్శి వై.వెంకటేష్, పార్టీ నాయకులు నరేంద్రచారి, రమేష్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

**అనునిత్యం ప్రజలకోసమే పని చేస్తున్న పార్టీ : కామ్రేడ్ ఏసురత్నం**

**దుండిగల్ :** ఈనెల 19 నుండి 22 రెండు వరకు జరిగే మహాసభలను విజయవంతం చేయాలని ఆహ్వాన కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ ఏసురత్నం అన్నారు. జగద్గిరిగుట్ట శాఖలో కామ్రేడ్ ఎమ్మెస్ రెడ్డి ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట పైప్‌లైన్ రోడ్‌లో మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు. కామ్రేడ్ ఏసురత్నం మాట్లాడుతూ ప్రజలందరూ విరివిగా విరాళాలు ఇచ్చి జయప్రదం చేయాలని కోరారు. భారతగడ్డ పై ఎర్రజెండాకు వందేళ్లు నిండిన సిపిఐకి ప్రజల మద్దతు కూడగట్టుకొని అనునిత్యం ప్రజల కోసమే పనిచేస్తున్నటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూపోరాటం చేసి వేలాది ఎకరాలు భూమి పంచి పెట్టిందని అన్నా రు. నేటికి గ్రేటర్ హైదరా బాద్‌లో అనేక బస్తీలను ఏర్పాటుచేసి పేద ప్రజలకు పంచినటువంటి ఘనత ఎర్రజెండా పార్టీకి ఉంది అన్నారు. అప్పటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జహర్‌నగర్ గిరి ప్రసాద్ నగర్ మేడిపల్లి రావి నారాయణరెడ్డి నగర్, జగద్గిరిగుట్ట గిరి నగర్ ప్రాంతాల్లో లక్షలాది పేద ప్రజలకు ఇండ్లు పంచినటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ప్రజా పోరాటాల ద్వారానే న్యాయం జరుగుతుందనీ, యువతీ యువకు లు పెద్ద ఎత్తున అన్యాయాలపై తిరుగుబాటు చేయాలని అన్నారు. మనపై లక్షలాది కోట్ల అప్పులు చేసి కడుపులో బిడ్డతో పాటు ప్రతి ఒక్కరిపై లక్షల రూపాయల అప్పులు చేసిన ఈ ప్రభుత్వాలను గద్దె దించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నిత్యావసర వస్తువులు కొనలేని పరిస్థితిలో ఉన్నాము. ఉద్యోగాలు చేద్దామంటే దొరికే పరిస్థితి కూడా లేక అనేకమంది నిరుద్యోగులు యువతీ యువకులు చెడు అలవాట్లకు బానిసలవుతున్నారన్నారు. ఏదైనా చదువుతోనే సాధ్యమవుతుందని యువతీ యువకులు రాజకీయాల్లోకి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల సీనియర్ నాయకులు చిగురు వెంకటేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు బుజ్జిని హరినాధరావు, చల్లపల్లి రాములు, శాఖ సహాయకార్యదర్శి రాజు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రచారరథం ప్రారంభం :** సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఆగస్టు 19 నుండి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా పరిధిలోని కుత్బుల్లా పూర్, షాపూర్‌నగర్ మహారాజా ఫంక్షన్‌లో జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్, ఎఐటియుసి జిల్లా నాయకులు కల్లూరి జయచంద్రలు తెలిపారు. గురువారం సిపిఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల ప్రచార రథాన్ని ఘట్ కేసర్ మున్సిపాలిటీ, పోచారం మున్సిపాలిటీలో లొట్టి ఈశ్వర్, కల్లూరి జయచంద్రలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా లొట్టి ఈశ్వర్, మాట్లాడుతూ వ్యవస్థలన్నిం టిని గుప్పెట్లో పెట్టుకొని మోదీ సర్కారు పాలన సాగిస్తుందని వారు విమర్శించారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా దొంగ ఓట్లు, దొంగ నోట్లతో అధికారాన్ని కైవసం చేసుకుంటుందని మండిపడ్డారు. 140 కోట్ల జనాభా గల భారతదేశంలో వేలాది కులాలు, మతాలు, భాషలు ఉన్నాయని, కానీ మతోన్మాదులు మాత్రం హిందుత్వాన్ని పాటించాలని ప్రజలను బెదిరిస్తున్నారని అన్నారు. మొదటిరోజు ఘట్‌కేసర్, పోచారం, అన్నొజిగూడ, నారపల్లి ప్రతాపసింగారం, కాచవానిసింగారం, జోడిమెట్ల, చౌదరిగూడ, రాజీవ్ గృహకల్ప, ఎదులాబాద్, ప్రాంతాల్లోని కాలనీలలో ప్రచారం సాగుతుందన్నారు. కల్లూరి జయచంద్ర మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ పాలన సాగుతుం దని ఎన్నికల కమిషన్లు తమ చెప్పుచేతుల్లో పెట్టుకుని ప్రతిపక్ష పార్టీల ఓట్లను తొలగిస్తున్నారని బిజెపికి తొత్తుగా వ్యవహరించడం ఇసికి అలవాటుగా మారిందని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు పక్షపాత



ఎన్నికల నిర్వహణపై ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పడానికి ఇసి బెదిరింపులకు దిగుతుందని విమర్శించారు. కమ్యూనిస్టులుగా రాబోవు రోజుల్లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు సంపంగి సదాశివ, లత, రేణుక యాదవ్, సాంబశివ, రమేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు సజావుగా నిర్వహించాలి

### అధికారుల సమావేశంలో పోలీసు కమిషనర్ సివి ఆనంద్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను సజావుగా నిర్వహించాలని హైదరాబాద్ పోలీసు కమిషనర్ సివి ఆనంద్ అధికారులను ఆదేశించారు. బంజారాహిల్స్‌లోని టిజిఐసిసిసి భవనంలో ఆయన జిహెచ్‌ఎంసి, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ, ఆర్‌టిసి, సైబరాబాద్, రాచకొండ పోలీసు అధికారులు, హైడ్రా, అగ్నిమాపక సేవలు (ఫైర్ సర్వీసు), పర్యాటక శాఖ (టూరిజం శాఖ), సమాచార శాఖ, రవాణా (ట్రాన్స్ పోర్టు), వైద్య శాఖలతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, ఖైరతాబాద్ బడా గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధుతో సమావేశమయ్యారు. సమావేశంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, ఖైరతాబాద్ బడా గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు పలు సమస్యలపై మాట్లాడారు. ముఖ్యంగా రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం, రాత్రి వేళల్లో నిరంతరాయంగా విద్యుత్ దీపాలు ఉండేలా చూడటం, నిమజ్జనం రోజున భక్తులకు సరిపడా తాగునీటి సౌకర్యాలు కల్పించడం, విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన వాహనాలను మండపాల నిర్వాహకులకు అందుబాటులో ఉంచడం వంటి వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా, గణేష్ నిమజ్జనం సందర్భంగా మార్గమధ్యంలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

ఈ సమస్యలపై స్పందించిన సంబంధిత శాఖల అధికారులు, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ, విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేకంగా బేబీ పాండ్స్, క్రేన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 160 స్పెషల్ యాక్షన్ టీమ్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా పెండింగ్‌లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదనంగా అంబులెన్స్‌లు, అగ్నిమాపక బృందాలు, మొబైల్ టాయిలెట్లు, అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, తాగునీటి సరఫరా వంటి సౌకర్యాలను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. నిమజ్జనం రోజు కోసం బారికేడ్‌లను సమకూరుస్తామని తెలిపారు. టిజిఐసిసిసి డైరెక్టర్ వి.బి. కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ, మూడు కమిషనరేట్ల పరిధిలోని సిసిటివి కెమెరాలను అనుసంధానం చేశామని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఇక్కడి నుంచే నిఘా కొనసాగుతుందని తెలిపారు. సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి కోర్టు ఆదేశాలను తప్పకుండా పాటించాలని మండప నిర్వాహకులను కోరారు. అలాగే, మండప నిర్వాహకులు తమ విగ్రహాల వివరాలను సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమాచారం ఇవ్వడం ద్వారా తగిన ఏర్పాట్లు చేయడానికి, పోలీసు శాఖ తరపున సరైన భద్రత, సిసిటివిల ద్వారా నిఘా ఉంచడానికి వీలుంటుందని వివరించారు.



## స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శుక్రవారం జరుగనున్న స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మను చౌదరి, విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియలతో కల్సి పరిశీలించారు. వర్షం కారణంగా అతిథులకు, కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని, ప్రొటోకాల్ నిర్వహణలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.వేడుకలు సజావుగా పూర్తయ్యేందుకు విద్యుత్, మైకుల్లో అంతరాయం కలుగకుండా చూడాలని, గ్యాలరీలో తగినన్ని కుర్చీలు సమకూర్చాలని, స్టేజిని పూలతో సుందరంగా తీర్చి దిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాంమోహన్,జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు**

జిల్లా కలెక్టరేట్‌లో జరిగే 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా.కె.కేశవరావు, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి పాల్గొనే కార్యక్రమంలో స్వాతంత్ర సమర యోధులకు సత్కారం, సాంస్కృతిక కార్యక్రమాలు జరపుగుతాయని కలెక్టర్ మనుచౌదరి తెలిపారు.



## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/నవాబుపేట్ :** మండల వ్యాప్తంగా ఐదు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలు నీట మునిగిపోయి పంటకు నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని నవాబుపేట్ బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి అన్నారు. గురువారం పుల్ మామిడి గ్రామంలోని పంట పొలాలను పరిశీలించారు. గ్రామంలోని మూసి ప్రవాహక ప్రాంతం రైతులు జంగారెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, 256,300 సర్వే నంబర్ భూములను పరిశీలించి రైతులతో మాట్లాడినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూసి పరివాహక ప్రాంత రైతులకు భారీ పంట నష్టం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే స్పందించి మూసినది వాగు పుటిక తీయించడం వలన రైతులకు కొంతవరకు మేలు జరుగుతుంది రైతులపై దయతలిచి ముసి నది పుటిక తీయించి పంట నష్టపోయిన అక్నాపూర్, అత్తాపూర్,పుల్ మామిడి, గుల్లగూడ గుబ్బడి ఫత్తెపూర్ గ్రామాల ప్రజలకు పత్తి, వరి, మొక్క జొన్న పంట నష్ట పరిహారం అందే విధంగా కృషి చేయాలనీ అన్నారు.అదే విదంగా మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరినారు. సంబంధిత వ్యవసాయ అధికారులు పంట నష్టం జరిగిన రైతుల పంట పొలాలను పరిశీలించి వారికి పరిహారం అందే విధంగా అధికారులు కృషి చేయాలని కోరినారు. మార్చి నెలలో భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను నామమాత్రంగా పంట పొలాలు పరిశీలించి రైతులకు ఎలాంటి పరిహారం ఇవ్వలేదని గుర్తు చేశారు. అదేవిధంగా కౌలు రైతులను సైతం ప్రభుత్వం గుర్తించి పంట నష్టం అందెల చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చౌరస్తాలో పనులు చేపట్టిన కార్మికులు



ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/ కొడంగల్ :** కొడంగల్ నియోజకవర్గ నడిబోడ్డున ఉన్న అంబేద్కర్ చౌరస్తాలో ఎచ్‌ఎండిఏ అధికారుల, రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్య కారణంగా మురుగుకాల్వలలోని మురుగునీరు రోడ్లపైకి వచ్చి దుర్వాసన వెదజల్లుతుండటంతో గురువారం ప్రజాపక్షం దినపత్రికలో వచ్చిన " కంపు కొడుతున్న అంబేద్కర్ చౌరస్తా " అనే వార్తా శీర్షికకు మున్సిపల్ కమిషినర్ స్పందించి వెంటనే మరమత్తు పనులను తన సిబ్బందితో చేయించారు. తాండూర్ రోడ్‌లో గల సబ్‌స్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఉన్న మురుగు కాల్వపై పలువురు వ్యాపారస్థులు మురుగుకాల్వపై అక్రమంగా కట్టడాలు చేపట్టి మురుగు నీరు వెళ్లేందుకు వీలు లేకుండా కావడం అదేవిధంగా సరైన పద్ధతిలో మురుగు కాల్వలను నిర్మిచకపోవడం దీంతో పాటు ఎచ్‌ఎండిఏ అధికారులు మరియు కాంట్రాక్టర్ నిర్లక్ష్య దోరణితో పట్టణ ప్రజలకు శాపంగా మారిందని చెప్పవచ్చు. ఎంతో ఆర్భాటంగా పనులు చేస్తామని ముందు కు వచ్చి నెలలు గడుస్తున్న అంబేద్కర్ చౌరస్తా పనులు ముందుకు సాగకపోవడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎందుకు పనులు ముందుకు సాగడం లేదో అర్థం కావడంలేదని వాపోతున్నా రు. ఇప్పటికైన సంబందిత శాఖ అధికారుల స్పందించి శాశ్వత పరిష్కారం చూపే విధంగా పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. తాత్కాలికంగా మున్సిపల్ శాఖకార్మికులచే మురుగుకాల్వలను పరిశుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషినర్ బలరాం నాయక్ తెలిపారు.

# భారీవర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తప్పనిసరి

### కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశం



**ప్రజాపక్షం/వికారాబాద్/పరిగి:** వికారాబాద్ జిల్లా లో భారీగా వర్షాలు కురుస్తున్నందున నీటి ప్రాజెక్టులు , వాగులు వత్తెనలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి అధికారులను అదేశించారు. జిల్లాలోభారీగా కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్‌పి నారాయణరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ జిల్లాలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నాగసమందర్ వద్ద కోట్ పల్లి ప్రాజెక్టును ,పరిగి మండలం బసిరెడ్డి పల్లి గ్రామంలో తెల్లవారు జామున భు ప్రకంపణలో ఇండ్ల పగుళ్ల జరిగితే గుర్తించిలని అదికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి భయాలకు గురి కాకుండా దైర్యాంగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 17వతేదీ వరకు భారీ వర్షలు కురేసే అవకాశ ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలని ప్రజలకు సూచించారు. జిల్లాలో కురుస్తున్నవర్షాల కారణంగా పర్యాటకవరు రాకుడదని కలెక్టర్ తెలిపారు. ఉప్పొంగుతున్న పరిగి వాగును అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కొడంగల్ నుండి మంత్రి శ్రీనివాస్‌రెడ్డి నిర్వహించిన విడియోకన్ఫిరేన్స్‌లో పాల్గోన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున అనంతగిరి ప్రాంతాన్ని ముసివేస్తున్నట్లు ,బోటింగ్ ,ట్రెక్కింగ్ ఉండదని ,పర్యాటకులు ఎవ్వరు కూడా అనంతగిరికి రాకుడదని సూచించారు. వికారాబాద్ జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని అయినప్పటికి రానున్న 48గంటల పటు భారీ వర్షాసూచన దృష్ట్యా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశామని ,ఎలంటి పరిస్థితి తలెత్తిన సమర్థవంతంగా ఎదుర్కొనందుకు క్షేత్రస్థాయిలో సిబ్బది సన్నద్ధమై ఉన్నారని తెలిపారు. అధికారులకు సెలవులు రద్దు చేశామని అందరూ కార్యస్థానాలలో ఉండి పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యకక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్ , సుధీర్ ,అర్‌డిఓ వాసుచంద్ర తదితరులు పాల్గోన్నారు.



# మహానగరి

గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD


## అత్యవసర వైద్యసేవలకు ఎల్‌ఒసి అందజేత



ప్రజాపక్షం/కొందుర్గు: అత్యవసర వైద్య సేవలు అందించేందుకు గాను ఎల్‌ఒసిని బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అందజేశారు. గురువారం షాద్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లేడు చౌదరిగూడ మండలం పెద్ద ఎల్కిచర్ల గ్రామానికి చెందిన ఆజాహార్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని గ్రహించి అత్యవసర వైద్యఖర్చుల కోసం రూ.2లక్షల ఎల్‌ఓసి అంధించారు. కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, ఎంపిపి రాజేష్ పటేల్, రామకృష్ణ, సింగిల్‌విండో వైస్‌చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రెడ్డినర్సింలు, గోపాల్‌నాయక్, గౌస్, మాణెయ్య, దర్గా రాంచంద్రయ్య, నర్సింలు గౌడ్, కృష్ణయ్య, సత్యం, ప్రవీణ్, కబీర్ పాల్గొన్నారు.

## పర్యావరణ హితం కోరేవారు మట్టి గణపతులు పూజించాలి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



ప్రజాపక్షం/సరూర్‌నగర్ : పర్యావరణ హితం కోరే ప్రతిఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోని భక్తి శ్రద్దలతో పూజించాలని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. గురువారం రాబోయే వినాయక చవితి సందర్భంగా గడ్డిఅన్నారం డివిజన్ పిఅండ్‌టికాలనీలో గణేష్ యువ భక్త మండలి ఆధ్వర్యంలో దాదాపు 40 అడుగల ఎత్తు గల మట్టి వినాయకుని నిర్మాణ పనులను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి హానికరం అని తెలిపారు. రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరగవు అన్నారు. అదే మట్టి వినాయక విగ్రహాలు అయితే రెండు గంటల్లో నీటిలో కరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో భవాని ప్రవీణ్‌కుమార్, విక్కీ, ప్రదీప్‌గౌడ్, సింగిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, నారాయణరావు, రాంకుమార్, రాజు, నాగేశ్వర్‌రావు, శ్రీనివాసరావు, జ్ఞానేంద్రరావు, స్వామి యాదవ్, రాజేష్‌యాదవ్, నవీన్, శేఖర్‌యాదవ్ , శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటు అభినందనీయం

షాద్‌నగర్ ఎసిపి లక్ష్మీనారాయణ



ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్ : గ్రామ భద్రతకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని షాద్‌నగర్ ఎసిపి లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని రాయికల్ గ్రామంలో కాంగ్రెస్ యువనేత రాయికల్ శ్రీనివాస్ రూ.రెండు లక్షలతో ఏర్పాటు చేసి సిసి కెమెరాలను ఎసిపి లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాయికల్ గ్రామంలో ఇటీవల కాలంలో వరుసగా దొంగతనాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం అంటే నేరాలను నియంత్రించడం, నేరస్తులను పట్టుకోవడం, గుర్తించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఆశన్నగౌడ్, దిద్దుల కృష్ణయ్య, పాండునాయక్, యశోదమ్మ, ఎర్రోళ్ల యాదయ్య, మహ్మద్ సమద్, మెకానిక్ శంకరయ్య, శేఖర్‌రెడ్డి, కుమ్మరి జంగయ్య, దారమోని వెంకటయ్య, భ్యాగరి యాదగిరి, చిన్నయ్య, శ్రీనివాస్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## పిఎన్‌టి కాలనీ సందర్శించిన ఆర్‌డిఒ



ప్రజాపక్షం/గండిపేట: భారీ వర్షాలకు హిమయత్ సాగర్ జలాశయం 10 గేట్లు తెరవడంతో ఈసీ , మూసి నదిలో నీటి ప్రవాహం పెరగడంతో పరివాహక ప్రాంతాలను గురువారం ఆర్‌డిఒ వెంకటరెడ్డి, రాజేంద్రనగర్ మండల తహసీల్దార్ బొమ్మ రాములు, బిజెఎంసి కమిషనర్ బి.శరత్ చంద్రతో కలిసి సందర్శించారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పిఎన్‌టి కాలనీ లోతట్టు ప్రాంతాలు నీటిలో మునిగిపోవడంతో అధికారులు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయుటలో భాగంగా ముంపు ప్రాంతాల బాధితులను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 2 పునరావాస కేంద్రాలకు బాధితులను తరలించి వారికి అన్ని వసతులు కల్పిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ కె.క్యాస్ట్రో, టిపిఓ రాకేష్ మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరకీ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ

మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బాబర్‌ఖాన్



ప్రజాపక్షం/షాద్‌నగర్ : అర్హులైన పేదలందరికీ డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళు ఇచ్చేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్ వివరించారు. గురువారం మున్సిపల్ పరిధిలోని సోలీపూర్ వద్ద ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళను కమిషనర్ సునీతతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బాబర్‌ఖాన్ మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పూర్తిగా చెత్తా చెదారంతో నిండిపోయాయని, వాటికి మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సోలీపూర్, షాద్‌నగర్ సమీపంలో ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు కొంతమేరకు దెబ్బతిన్నాయన్నారు. మున్సిపల్ చెత్త డంపింగ్ యార్డు పక్కనే డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు ఉండటంతో ఇబ్బందులు వస్తున్నాయని, వాటిని దూరం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. లబ్దిదారులు కోరుకునే విధంగా డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను తయారు చేసి పంపిణీ చేసేందుకు ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో రఘునాయక్, అగ్గనూరి బస్వం, చెంది తిరుపతిరెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, సర్వర్‌పాషా, గోపాల్‌నాయక్, అనిల్, ఇస్తాక్ పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్‌లో..

# వరద నీటి కాలువలకు జియో మ్యాపింగ్



ప్రజాపక్షం/హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్‌ను వరదల నుంచి కాపాడటానికి ప్రభుత్వం ఇప్పటికే వరద నీటి కాలువలను గుర్తించి, వాటిని పునరుద్ధరించడానికి ఒక మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో, జిహెచ్ఎంసి కూడా వరద నీటి కాలువలు సక్రమంగా ప్రవహించేలా చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో, వరద నీటి కాలువలను గుర్తించి, వాటి వివరాలను సేకరించడానికి జిహెచ్ఎంసి ఐటీ విభాగం ఒక ప్రత్యేకమైన యాప్‌ను రూపొందిస్తోంది. ఈ యాప్ సహాయంతో నగరంలోని 30 సర్కిళ్ళలో ఉన్న వేలాది కిలోమీటర్ల వరద నీటి కాలువలను గుర్తించి, ప్రతి 30 మీటర్లకు ఒక పాయింట్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీనివల్ల వరద నీటి ప్రవాహానికి ఎక్కడైనా అడ్డంకులు ఏర్పడితే తక్షణమే వాటిని గుర్తించడం సులభమవుతుంది.

### డేటా సేకరణ

ప్రస్తుతం జిహెచ్ఎంసి ఆస్తుల గురించి జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సర్వే (జిఐఎస్) నిర్వహిస్తున్నప్పటికీ, ఈ సర్వేలో కేవలం భవనాలు, ఖాళీ స్థలాల గురించే సమాచారం లభిస్తుంది. వరద నీటి కాలువలకు సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులో లేకపోవడంతో జిహెచ్ఎంసి ఈ జియో మ్యాపింగ్‌ను చేపట్టింది. ఇందుకోసం జిహెచ్ఎంసి తమ వద్ద ఉన్న సమాచారంతో పాటు, జలమండలి, హైడ్రా సంస్థల నుంచి కూడా డేటాను సేకరించాలని యోచిస్తోంది. మురుగునీటి పారుదల వ్యవస్థకు సంబంధించి జలమండలి వద్ద ఉన్న డేటాను తీసుకోవాలనే యోచనలో ఉన్నారు.

### నాలాల పరిస్థితి..

ప్రస్తుతం జిహెచ్ఎంసి పరిధిలో మొత్తం 174 చిన్న, మధ్య, భారీ నాలాలు ఉన్నాయి. వీటిలో ఐదు ప్రధాన నాలాలు 390 కిలోమీటర్ల పొడవున ప్రవహిస్తుండగా, చిన్న, మధ్య తరహా నాలాలు 600 కిలోమీటర్ల పొడవున ఉన్నాయి. అయితే ఈ వరద నీటి కాలువల్లో దాదాపు 35 శాతం వరకు అక్రమంగా ఆక్రమణలకు గురైనట్లు నివేదికలు చెబుతున్నాయి.

### శిక్షణ, యాప్ వినియోగం..

ఈ జియో మ్యాపింగ్‌కు సంబంధించిన శిక్షణ జిహెచ్ఎంసి ఐటీ విభాగం టెక్నికల్ సిబ్బందికి ఇప్పటికే పూర్తయింది. ఐటీ విభాగం జాయింట్ కమిషనర్, నిపుణులతో అదనపు కమిషనర్ అనురాగ్ జయంతి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. యాప్ రూపకల్పన పూర్తయిన తర్వాత, దాని నిర్వహణ బాధ్యతలను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ (నిర్వహణ) విభాగానికి అప్పగించనున్నారు. ఈ నెల 18న మెయింటెనెన్స్ సిబ్బందికి శిక్షణ ఇచ్చిన తర్వాత యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు యోచిస్తున్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు



ప్రజాపక్షం/సరూర్‌నగర్ : తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు అని టిపిసిసి సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి అన్నా రు. గురువారం సరూర్‌నగర్ డివిజన్‌లోని కొత్తపేట రైతు బజార్‌లోని మైసమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ నాయకులు పేరిక అశోక్ ఆహ్వానం మేరకు దేప భాస్కర్‌రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయతో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రైతు బజార్‌లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్‌నేత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మదుసూదన్ రావు, నల్లెంకి ధన్‌రాజ్‌గౌడ్, జంగారెడ్డి, అంజి, దినేష్ పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



ప్రజాపక్షం/రంగారెడ్డి: భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. వర్షాల నేపథ్యంలో గురువారం రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డితో కలిసి అన్ని శాఖల అధికారులతో రివ్యూ చేసి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీవర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు తప్పకుండా పాటించాలని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ శాఖ అధికారులు వారి పరిధిలో గల విధులు బాధ్యతలను సజావుగా నిర్వర్తించాలన్నారు. విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవన్నారు. కాజ్‌వేలపై ఎవ్వరు ప్రయాణం చేయకుండా చూడాలని, చెరువులు తెగే పరిస్థితి ఉంటే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అధికారులు హెడ్‌క్వార్టర్ మెయింటైన్ చేయాలనీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కరెంట్ స్తంభాలు వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధాన రహదారి వద్ద నీరు ఆగిపోతే వెంటనే స్పందించాలన్నారు. శిథిలావస్థ భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ఇండ్ల నుండి బయటకు వచ్చి ఇబ్బందులు పడకుండా, టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారు. పొంగి పొర్లే వాగుల వద్ద ఎవరు వెళ్లకుండా చూడాలని, వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాలతో వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 7993103347, 04023237416 సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. సమావేశంలో డిఆర్‌ఓ సంగీత, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, మిషన్ భగీరథ ఇఇ ఎస్.రాజేశ్వర్, వివిధ డివిజన్‌ల ఆర్‌డిఒలు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి ఆందోళనలు

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



ప్రజాపక్షం/షాబాద్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ఆందోళన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ఉద్యమాలు నిర్వహించేందుకు భవిష్యత్ కార్యచరణ ఉంటుందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్‌ను గురువారం షాబాద్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుంటే ఎప్పటికప్పుడు ఎండగడుతూ పేద ప్రజల పక్షాన బడుగు జీవుల పక్షాన పోరాటాలు నడిపి వారికి ఎన్నుదన్నుగా నిలుస్తున్న ఏకైన పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు. వందేళ్ల చరిత్రలో ఎన్నో ఒడిదోడుకులను ఎదర్కొంటూ ముందుకు సాగినట్లు వివరించారు. స్వాతంత్ర్య పోరాటం నుండి తెలంగాణ సాయుధ పోరాటం వరకు ఎన్నో పోరాటాలను పడిపి విజయాలు సాధించినట్లు తెలిపారు. అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ఈనెల 20వ తేది నుండి 22వరకు తెలంగాణ రాష్ట్ర సిపిఐ మహాసభలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం మహారాజ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. షాద్‌నగర్ డివిజన్ నుండి సిపిఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.ప్రవీలింగం, చేవెళ్ల మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, షాబాద్ మండల కార్యదర్శి పి.శ్రీశైలం, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెండ్ మంజుల, నక్కలి జంగయ్య, రఘురాం, మధు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ ఆలయ వార్షికోత్సవం

ప్రజాపక్షం/ఎల్‌బినగర్ : బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీలోబంగారు మైసమ్మ ఆలయ 11వ వార్షికోత్సవ ఉత్సవాలు గురువారం ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ భక్తి శ్రద్దలతో భక్తులు అమ్మవారిని పూజించాలన్నారు. అనంతరం కాలనీ వాసులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి కిషన్, రాజు, సుభాష్, కిరణ్, రామ్మోహన్, రామయ్య, పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మిత్రుడి కుమార్తె వివాహానికి కెటిఆర్



ప్రజాపక్షం/శంకర్‌పల్లి: శంకర్‌పల్లి పట్టణంలోని కెసిఎం ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన మిత్రుడి కుమార్తె వివాహానికి కెటిఆర్ హాజరయ్యారు. నిజాం కాలేజ్‌లో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు వెంగల్‌దాస్ మాణిక్ ప్రభు కూతురు వివాహానికి బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మిత్రులతో కాసేపు సరదాగా మాట్లాడారు. కెటిఆర్ తో పాటు కార్తీక్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శశిధర్ రెడ్డి, పాపారావు, బిసొల్ల శ్రీధర్ వధూవరులను ఆశీర్వదించారు.

## గోదల లక్ష్మారెడ్డి మృతి తీరనిలోటు



ప్రజాపక్షం//ఇబ్రహీంపట్నం : బిఆర్‌ఎస్ నాయకులు రాయపోల్ గ్రామ మాజీ సర్పంచ్ గోదల లక్ష్మారెడ్డి మరణం పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామ మాజీ సర్పంచ్ గోదల లక్ష్మారెడ్డి అనారోగ్యంతో మృతిచెందటంతో ఆయన స్వగృహానికి హాజరై ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించారు. లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. సత్తు వెంకటరమణా రెడ్డి, కృపేష్, బల్వంత్ రెడ్డి, సిఎచ్ బుగ్గ రాములు, భాస్కర్ రెడ్డి సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు..వంకలు

గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు

వాగుల పరివాహక ప్రాంతాల్లో పోలీసుల హెచ్చరికలు





ప్రజాపక్షం/షాద్‌నగర్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొన్ని గ్రామాల ఉధ్యలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాగుల పరివాహక ప్రాంతాల్లో పోలీసులు, రెవిన్యూ అధికారులు, ఎంపిడివోలు పర్యటించి హెచ్చరికలు జారీ చేశారు. గురువారం షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు, నందిగామ, ఫరూఖ్‌నగర్, కేశంపేట, కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ మండలాల్లో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గ్రామాల్లో ఉన్న చెరువులు వర్షపు నీటితో కళకళలాడుతున్నాయి. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామ సమీపంలో ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఎంపిడివో బన్సీలాల్, రెవిన్యూ అధికారులు అక్కడికి చేరుకొని గ్రామస్తులకు హెచ్చరికలు చేశారు. చించోడు, ఉప్పరిగడ్డ, అయ్యవారిపల్లి గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. షాద్‌నగర్, నాగులపల్లి గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో స్థానిక ఎస్ఐ రాంచంద్రయ్య ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు. కేశంపేట మండలం పాటిగడ్డ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో స్థానిక తహశీల్దార్ అజం అలీ పరిశీలించారు. వాగు పరిసరాల్లో ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానిక సిబ్బందికి సూచించారు. కొందుర్గు మండల కేంద్రంలోని కుమ్మరి కాలనీ, ఎన్టీఆర్ కాలనీలు వర్షపు నీటితో నిండిపోయింది. దాంతో జనజీవనం ఎక్కడికక్కడే స్థంభించిపోయింది. కాలనీలో ఉన్న నీటిని తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. శిథిలావస్థకు చేరుకున్న ఇళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



# రీల్

# రాహుల్ సిప్లిగంజ్‌కు సీఎం సన్మానం



తెలుగు సినిమా గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్మానించారు. ఆస్కార్ వేదికపై పాట పాడి తెలంగాణకు గొప్ప పేరు తెచ్చిపెట్టిన రాహుల్ సిప్లిగంజ్ మర్యాదపూర్వకంగా గురువారం జూబిలీహిల్స్ లోని నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఇటీవల రాహుల్‌కు తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాహుల్ ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డుల ప్రదానోత్సవం రోజు రాహుల్ సిప్లిగంజ్ కు సహాయం చేయాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను సిఎం ఆదేశించారు. ఈ సందర్భంగా కలసిన రాహుల్ ను సీఎం సన్మానించారు.

# మిరాయ్ పోస్టర్ విడుదల




హనుమాన్ సినిమా హీరో తేజ సజ్జ నటించిన తాజా చిత్రం మిరాయ్. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా పోస్టర్ ను విడుదల చేశారు. తేజ సరసన రితిక నాయక్ హీరోయిన్‌గా నటించింది. షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ సినిమాను సెప్టెంబర్ 5వ తేదీన విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. పీపుల్స్ మీడియా బ్యానర్ పై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాకు భారీగానే బడ్జెట్ ఖర్చు చేసినట్టు నిర్మాతలు చెప్తున్నారు. తమ బ్యానర్ లో వస్తున్న పలు సినిమాల్లో ఇదొక వైవిధ్యమైన సినిమా అవుతుందని విశ్వ ప్రసాద్ తెలిపారు. త్వరలోనే పాటలను కూడా విడుదల చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. ప్రమోషన్ కూడా వైరైటీగా ప్లాన్ చేశామన్నారు. మంచు మనోజ్ కుమార్ ఇందులో విలన్ గా నటిస్తున్నారు. ఇతర పాత్రల్లో జగపతి బాబు, శ్రీయ శరన్, జైరాం, కౌశిక్ మహతా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి గౌర హరి సంగీతం అందిస్తున్నారు. ప్రదీప్ దేష్పాండే ఎడిటర్‌గా పని చేస్తున్నారు.

# 'త్రిబాణధారి బార్బరిక్' అంచనాలు ఫుల్



స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. ఈ మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. పాన్ ఇండియన్ యాక్టర్ సత్య రాజ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రంలో వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, ఉదయభాను, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు ప్రధాన పాత్రల్ని పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు, టీజర్ ఇలా అన్నీ అందరినీ ఆకట్టుకున్నాయి. ఆగస్ట్ 22న విడుదల కాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ రిలీజ్ చేశారు. 'చూడు బార్బరికా.. ఈ యుద్ధం నీది.. ధర్మ ధ్వజం రెపరెపలాడాలంటే అధర్మం చేసే వారికి దండన లభించాలి'.. 'అనగనగా అందమైన తోట.. ఆ తోటలో తోటమాలి అందంగా పెంచుకుంటున్న ఓ గులాబి మొక్క.. నేను చెప్పిన ఆ కథలో తోటమాలి సామాన్యుడు అనుకుంటే పొరపాటే'.. అంటూ ట్రైలర్‌ను కట్ చేసిన తీరు, లవ్ స్టోరీ, తాత మనవరాలి ట్రాక్ ఇలా అన్నీ పర్‌ఫెక్ట్‌గా చూపించారు.'పాలల్లో నీళ్లే కలుపుత.. విషం కలుప' అంటూ ఉదయభాను మీద పవర్ ఫుల్ సీన్లను చిత్రీకరించినట్టుగా కనిపిస్తోంది. మిస్సింగ్ కేసు, మర్డర్ కేసు చుట్టూ ఈ 'బార్బరిక్' కథ తిరుగుతున్నట్టుగా అనిపిస్తోంది.

# ఎవరి కుంపటి వారిదే

## అల్లు అరవింద్ సంచలన వ్యాఖ్యలు



తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఎవరి కుంపటి వారిదేనని, అందుకే ముందుకు వెళ్లలేకపోతున్నామని ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం జరిగిన సైమా అవార్డుల ప్రెస్ మీట్‌లో అల్లు అరవింద్ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలుగు సినిమాలకు 7 జాతీయ అవార్డులు వచ్చాయి. ఇండస్ట్రీ స్పందించి సత్కరించకముందే సైమా గుర్తించింది అని అన్నారు. ఇండస్ట్రీలో ఎవరి కుంపటి వారిదే. అందుకే ఎలాంటి మంచి పనులు చేయలేకపోతున్నాం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో దర్శకులు సాయి రాజేష్, అనిల్ రావిపూడి, ప్రశాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# 'ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు' షూటింగ్ పూర్తి




పార్వతి దేవదాసుల ప్రేమ కథకు ఎంతటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈసారి ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు టైటిల్‌తో ఓ విభిన్నమైన చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మాహిష్మతి ప్రొడక్షన్స్ బ్యానర్ పై తోట రామకృష్ణ దర్శక నిర్మాతగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సిద్దార్థ్ మీనన్, దిలీప్ హీరోలుగా రాశి సింగ్ హీరోయిన్‌గా నటించారు. రఘు బాబు, కశి రెడ్డి రాజ్ కుమార్, వీర శంకర్, గౌతం రాజు, రాకెట్ రాఘవ, గుండు సుదర్శన్, రవితేజ, రజిత ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాకు సంబంధించిన చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదొక కాలేజ్ బ్యాక్ డ్రాప్ లో జరిగే ట్రయాంగిల్ లవ్ స్టోరీ. యువతను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు దర్శకనిర్మాత తోట రామకృష్ణ తెలియజేశారు.

# 'కపుల్ ఫ్రెండ్లీ' రొమాంటిక్ లవ్ స్టోరీ



సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా 'కపుల్ ఫ్రెండ్లీ'. ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తోంది. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీగా 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా తెరకెక్కుతోంది. త్వరలో ఈ సినిమా తెలుగుతో పాటు తమిళంలో గ్రాండ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. 'నెల్లూరుకు చెందిన యువకుడు శివ(సంతోష్ శోభన్) ఇంటీరియర్ డిజైనింగ్ చేసి సరైన ఉద్యోగం లేక చెన్నై నగరంలో ఇబ్బందులు పడుతుంటాడు. ఖర్చుల కోసం బైక్ పూలింగ్ చేస్తుంటాడు. ప్రీతి (మానస వారణాసి) శివ బైక్ పై జర్నీ చేస్తుంది. అపరిచితులుగా కలిసిన శివ, ప్రీతి ప్రేమికులుగా మారడం జరుగుతుంది. చివరికి ఈ ప్రేమికులు ఏం చేశారు? కలిసి ఉన్నారా? విడిపోయారా? అనేదే ఈ సినిమాలోని కథ. మ్యూజిక్ డైరెక్టర్ ఆదిత్య రవీంద్రన్ కంపోజ్ చేసిన' స్పార్క్స్ ఇన్ యువర్ ఐస్, దే షైన్..' అంటూ సాగే బిట్ సాంగ్ ఆకట్టుకుంటోంది. త్వరలోనే ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# 'మోతెవరి లవ్ స్టోరీ' సక్సెస్ మీట్




తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో సాగే 'మోతెవరి లవ్ స్టోరీ' సిరీస్ జీ5లో ప్రేక్షకులను అలరిస్తోంది. ఈ సందర్భంగా సక్సెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ మీట్‌లో హీరో అనిల్ మాట్లాడుతూ 'మోతెవరి లవ్ స్టోరీ'ని సపోర్ట్ చేస్తున్న ఆడియెన్స్ అందరికీ థాంక్స్. ఈ సిరీస్ చూస్తే మన ఇంట్లో జరిగే కథలానే అనిపిస్తుంది. మాకు ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన జీ5 టీంకు థాంక్స్. వీలైనంతగా మా సిరీస్‌ను అందరూ సపోర్ట్ చేయండి. మేం ఎంతో కష్టపడి ఇక్కడి వరకు వచ్చాం. ఎన్నో నిద్ర లేని రాత్రులు కూడా గడిపాం. మేం పడిన కష్టానికి తగిన ప్రతిఫలం వచ్చింది. మేం ఇలానే కష్టపడుతూనే ఉంటాం. ఇలానే ఆడియెన్స్ మా అందరినీ సపోర్ట్ చేయండి. మా సిరీస్ గురించి స్టాలిన్ చిత్రంలో చెప్పినట్టుగా ఓ ముగ్గురుకి చెబుతూ వెళ్లండి. ఇండియాలోనే జీ5లో టాప్‌లో ట్రెండ్ అవుతోంది అని అన్నారు. హీరోయిన్ వర్షిణి మాట్లాడుతూ''మోతెవరి లవ్ స్టోరీ'లో నాకు అవకాశం ఇచ్చిన శివకి, మధుర శ్రీధర్‌కు, జీ5 టీంకు థాంక్స్. అనిల్‌తో కలిసి నటించడం ఆనందంగా ఉంది. మా అందరినీ శ్రీకాంత్ అద్భుతంగా చూపించారు' అని అన్నారు. నటి మాన్సీ మాట్లాడుతూ 'మోతెవరి లవ్ స్టోరీ' విషయంలో మాకు ప్రకృతి ఎంతో సహకరించింది. నన్ను నమ్మి ఇంత మంచి పాత్రను ఇచ్చిన శివన్నకి థాంక్స్. ఈ సిరీస్‌కు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అందరి కష్టం వల్లే ఈ సిరీస్ ఇంత అద్భుతంగా వచ్చింది. వర్షిణి, అనిల్ అందరూ బాగా నటించారు' అని అన్నారు. ఈ కార్యక్రమంలో గేయ రచయిత గంగాధర్ నటులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# ఓటు హక్కు (మొదటి పేజీ తరువాయి)

నాడు రాష్ట్రపతి జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. తొలుత దేశప్రజలకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నో సవాళ్లను అధిగమించి, భారత ప్రజలు ప్రజాస్వామ్య ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేశారని ప్రశంసించారు. ఉగ్రవాద దాడికి మనం ఇచ్చిన సమాధానంలో ప్రధానంగా గుర్తించవలసింది మన సమైక్యత అని, మనని విభజించాలని కుట్రపన్నిన వారికి జవాబు అత్యంత దీటుగా ఇవ్వడంలో ఉన్న సమైక్యత అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పార్లమెంట్ సభ్యులు వివిధ దేశాలకు ప్రయాణించి ఉగ్రవాదం పట్ల మన దేశ వైఖరిని వివరించినప్పుడు కూడా ఇదే సమైక్యత గోచరించిందన్నారు. మన వైఖరిని ప్రపంచం అంతా గుర్తించిందని, మనం ఏనాటికి దురాక్రమణ దాడులకు పాల్పడబోమని, కానీ మన పౌరుల రక్షణ కోసం దీటుగా జవాబు ఇచ్చేందుకు వెనుకాడబోమని ప్రపంచం ఈనాడు గుర్తించిందని చెప్పారు. ఈ ఏడాది మనం ఉగ్రవాద పెను సమస్యను ఎదుర్కోవలసి వచ్చిందని, కశ్మీర్‌లో విహారయాత్రలో ఉన్న అమాయకులైన పౌరులను హతమార్చడం పిరికితనంతో కూడుకున్న, అమానుషమైన చర్య అని రాష్ట్రపతి అన్నారు. మన దేశం దీనికి నిర్ణయాత్మకమైన పద్ధతిలో స్పందించి ఉక్కు సంకల్పంతో బదులిచ్చిందని పేర్కొన్నారు. దేశ రక్షణ విషయంలో ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు మన సాయిధ దళాలు సన్నద్ధంగా ఉన్నాయన్న విషయాన్ని ఆపరేషన్ సిందూర్ స్పష్టం చేసిందని ఉద్ఘాటించారు. వ్యూహాత్మక స్పష్టతతో, సాంకేతిక సామర్థ్యంతో మన సాయుధ దళాలు సరిహద్దు ఆవల ఉగ్రవాద కేంద్రాలను ధ్వంసం చేశాయని, ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదంపై మానవాళి జరుపుతున్న పోరాటానికి ఒక అత్యుత్తమ ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని తాను విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ రక్షణ రంగంలో ఆత్మ నిర్భరత మిషన్ కు ఒక ప్రయోగంగా కూడా నిలిచిందని ద్రౌపది ముర్ము అన్నారు. ఈ ప్రయోగ ఫలితం మనం సరైన మార్గంలో ముందుకు సాగుతున్నాం అన్న విషయం రుజువు కావడం జరిగిందన్నారు. మన దేశీయ తయారీ రంగం మన భద్రతా అవసరాలను తీర్చుకోవడంలో స్వావలంబన సాధించామని, స్పందనకు అవసరం అయిన క్లిష్టస్థాయికి మన తయారీ చేరుకుందని కూడా చూపించిందని ప్రకటించారు.. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి భారత రక్షణ చరిత్రలో ఇవి చెప్పుకోదగ్గ కీలక విజయాలు అని అన్నారు.

# ఉరి శిక్ష (మొదటి పేజీ తరువాయి)

చేసి, చున్నీతో ఉరి వేసి చంపి మురికి కాలవలో పడేసాడు. నిందితుడు మహమ్మద్ ముక్రం పైన మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు అప్పట్లో నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం, అత్యానేరం కింద కేసు నమోదు చేశారు. పూర్తి ధర్యాప్తు చేసి అనంతరం కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా, గురువారం ఏడిజెటు కమ్ ఎస్‌సి, ఎస్‌టి కోర్టు అత్యాచారం ఫోక్స్ కేసుల కోర్ట్ నిందితున్ని దోషిగా నిర్ధారించి, తీర్పులో భాగంగా మర్డర్ కేస్‌లో మరణశిక్ష తోపాటు 1,10,000 జరిమానా విధించగా, బాధిత కుటుంబానికి రూ.10లక్షల పరిహారం ప్రకటించారనీ జిల్లా ఎస్‌పి తెలిపారు. తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు అని ఎలాంటి కేసులో అయిన సాక్షులను భయపెట్టడం గాని, తప్పుదోవ పట్టించడం గాని, రాజీ పడాలని ఎవరైనా ఒత్తిడి చేస్తే పోలీస్ వారి దృష్టికి తీసుకురావాలని, అట్టి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి పోక్సో కేసులలో ప్రభుత్వమే పరిహారం చెల్లిస్తుందని తెలిపారు. ఈ కేసులో సరి అయిన సాక్ష్యదారలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్,డిఎస్‌పి విజయ కుమార్, అలాగే ప్రాసెక్యూషన్‌కు సహకరించిన శివరాం రెడ్డి, సిఐ రాజశేఖర్ రెడ్డి, వన్ టౌన్ ఎస్ఐ గుత్తా వెంకట్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కందుగుల శ్రీవాణి, దామోదరం శ్రీవాణి, వేముల రంజిత్ కుమార్,సీడిఓఎస్ వెంకటేశ్వర్లు, రాంబాబు లైజన్ అధికారులు, పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్‌లను జిల్లా ఎస్‌పి అభినందించి సన్మానించడం జరిగింది. నిందితునికి మరణ శిక్ష పడే విధంగా కృషి చేసిన పోలీసు అధికారులకు పబ్లిక్ ప్రాసెక్యూటర్లకు, మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థపై పూర్తి నమ్మకం,విశ్వాసం ఈ తీర్పుతో కలిగిందని హర్షం వ్యక్తపరిచారు.






# మాంసం దుకాణాల బంద్ ఉత్తర్వులపై స్టేకు నిరాకరణ

ప్రజాపక్షం/హైదరాబాద్: ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం, ఆగస్టు 16న శ్రీకృష్ణష్టమి రోజుల్లో మాంసం దుకాణాలను బంద్ చేయాలంటూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసి) ఈ నెల 4న ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలన్న పిటిషనర్ వినతిని హైకోర్టు తోసిపుచ్చింది. జీహెచ్ఎంసీ కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. జీహెచ్ఎంసీ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ లా స్టూడెంట్ వి.శ్రీకాంత్ వేసిన పిటిషన్‌ను జస్టిస్ విజయసేన్ రెడ్డి గురువారం విచారించారు. జీహెచ్ఎంసీలోని 533(బి) నిబంధన ద్వారా కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులు చట్ట వ్యతిరేకమని పిటిషనర్ వాదన. దీనిపై జిహెచ్ఎంసి లాయర్ వాదిస్తూ, ఏనాటి నుంచో ఆగస్టు 15న మాంసం విక్రమాల అమ్మకాలు చేయరాదన్న ఉత్తర్వులు అమల్లో ఉన్నాయన్నారు. వాదనల తర్వాత న్యాయమూర్తి, జీహెచ్ఎంసీ ఉత్తర్వుల అమలు నిలిపివేతకు మధ్యంతర ఆదేశాలు జారీ చేయబోమన్నారు. స్టే ఇచ్చేందుకు నిరాకరించారు. విచారణను ఈనెల 28కి వాయిదా వేశారు.










# ఎంపి లక్ష్మణ్‌పై కేసుల్లో వాంగ్మూలాలు ఇవ్వండి

## పోలీసులకు హైకోర్టు నోటీసులు

ప్రజాపక్షం/హైదరాబాద్: ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ బిజెపి ఎంపి లక్ష్మణ్‌పై పెట్టిన మూడు కేసుల్లోని అభియోగాలు ఒకే తరహాలో ఉండటంపై వివరణ ఇవ్వాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. తనపై నమోదైన కేసును కొట్టేయాలని ఎంపీ లక్ష్మణ వేసిన 3 పిటిషన్లను జస్టిస్ మౌసమీ భట్టాచార్య విచారించారు. పోలీసులు కేసులను దర్యాప్తు చేసి ప్రజాప్రతినిధుల కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అందులోని సాక్షుల వాంగ్మూలాలన్నీ ఒకే తరహాలో ఎందుకు ఉన్నాయో చెప్పాలని పోలీసులను హైకోర్టు ఆదేశించి విచారణను 22కు వాయిదా వేసింది.









Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com